02-01Pg1exHMNWJQE:Layout 1 1/2/23 12:32 AM Page 1

సాహితీ గత వారంలో పత్రికల్లో వచ్చిన సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 333, పేజీలు : 10+6 వెల : 6.50

## 8.30 శాతానికి పెరిగిన నిరుద్యోగం

## నడ్డాకు అధ్యక్ష పదవీ గండం!



## ప్రపంచ జనాభా 794.26 కోట్లు

### జనవరి ఫస్ట్‌కి లెక్క..

**ఐక్యరాజ్యసమితి, జనవరి 1:** కొత్త సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న తరుణంలోప్రపంచ జనాభా కూడా కొత్త గణాంకాలు నమోదుచేస్తోంది. ప్రతి తొమ్మిది సెకన్లకు ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ఒకరు జన్మిస్తుంటే ప్రతి పది సెకన్లకు ఒక్కరుచొప్పున చనిపోతున్నారు. అమెరికా జనాభాలోప్రతి 32 సెకన్లకు ఒకరు చొప్పున వలసపోతున్నట్లు తేలింది. సగటున ప్రతి 27 సెకన్లకు అమెరికాపరంగా చూస్తే ఒక్కొక్కరుచొప్పున వలసలుపోతున్నారు. ప్రపంచ జనాభా 2023 జనవరి ఒకటవ తేదీనాటికి 794.26,45,086 మందిగా ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి అంచనావేసింది. గత ఏడాది అంటే 2022 కొత్త సంవత్సర ప్రారంభ తేదీతో పోలిస్తే ≫2

## లైంగిక ఆరోపణలు: హర్యానా క్రీడల మంత్రి సందీప్ సింగ్ రాజీనామా



**న్యూఢిల్లీ, జనవరి 1:** హర్యానా క్రీడలశాఖ మంత్రి సందీప్‌సింగ్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు కావడంతో, ఆయన తన మంత్రి పదవికి రాజీనామాచేశారు. తన ఇమేజ్‌ని దెబ్బ తీసేందుకే ఆమెతో కొందరు ఈ ఆరోపణలు చేయిస్తున్నారని సందీప్‌సింగ్ అంటున్నారు. దీనిపై క్షుణ్ణంగా దర్యాప్తు జరగాలని ఆయన కోరుతున్నారు. తాను అందుకే మంత్రి పదవికి రాజీనామా చేశానన్నారు. సందీప్‌సింగ్ మంత్రి పదవికి చేసిన రాజీనామా పత్రాన్ని హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఆది వారం అందజేశారు. మంత్రి సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, బెదిరించారని జూనియర్ అథ్లెట్ కోచ్ ఫిర్యాదు చేయడంతో చండీగఢ్ సెక్టార్ 26 పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. తనకు అనుకూలంగా వ్యవహరిస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తానంటూ సందీప్‌సింగ్ తనను లైంగికంగా వేధించారని హర్యానాకు ≫2

## యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

5లో

### 5 రాష్ట్రాల్లో 50 వేల మందికి టోపీ



## కాబూల్‌లో భారీ పేలుడు

### 10మంది మృతి, 8 మందికి గాయాలు

**అఫ్ఘానిస్థాన్, జనవరి 1:** అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్‌లో మరోమారు భారీ పేలుడు సంభవించింది. ఆర్మీ ఎయిర్‌పోర్టు సమీపంలో ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 10మంది మృతి చెందగా, 8మంది తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని తాలిబన్లు స్వాధీనం చేసుకొని రోడ్లను మూసివేశారు. ఈ ఘటనను తాలిబన్ల ఇంటీరియర్ మంత్రిత్వశాఖ ప్రతినిధి అబ్దుల్ నాఫీ టకోర్ ధ్రువీకరించారు. అయితే, పేలుడు ఎవరు జరిపిందీ ఇంకా గుర్తించలేదన్నారు. పేలుడు ≫2



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లోని చంద్రబాబు సభలో తొక్కిసలాట జరిగిన దృశ్యం

# చంద్రబాబు సభలో మళ్లీ తొక్కిసలాట

### గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన 'చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ' సభలో అపశ్రుతి

### కానుకలు చాలకపోవడంతో సభలో ఒక్కసారిగా తొక్కిసలాట

### ఓ మహిళ అక్కడికక్కడే బలి

### ఆసుపత్రిలో మరో ఇద్దరు మహిళలు మృతి

### పలువురికి తీవ్రగాయాలు



తొక్కిసలాటలో గాయపడిన మహిళను తరలిస్తున్న పోలీసులు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు ముఖ్య అతిథిగా చేపట్టిన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. సభలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. పలువురుగాయపడ్డారు. ఆదివారం గుంటూరువికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రన్న కానుకసభ గురించి రెండు రోజులుగా టిడిపి నేతలు ప్రచారం చేశారు. ఈమేరకు 30వేల టోకెన్లను నేతలు పంపిణీ కూడా చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మహిళలు, వృద్ధులు విచ్చేశారు. ఈ ≫2

### బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

2లో

### సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

### రాష్ట్రంలో వైద్యరంగం బలోపేతం

### ప్రభుత్వాసుపత్రుల్లో సూపర్‌స్పెషాలిటీ సేవలు

### ఆరోగ్యశ్రీపరిధిలో వార్షికాదాయం 5లక్షలకు పెంపు: సిఎం జగన్



**విజయవాడ, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణస్థాయి నుంచి ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాల్లో ఎటువంటి వ్యాధికైనా అవసరమైన చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో వైద్యరంగాన్ని పటిష్టంచేసే దిశలో ప్రభుత్వం క్షేత్రస్థాయిలోని విలేజీ క్లినిక్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి అత్యున్నత స్థాయి వైద్యశాల వరకు ప్రత్యేకరీతిలో సదుపాయాలు అదుపులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అత్యవసర వైద్యసహాయక చర్యలు అవసరమైన సందర్భంలోను ఫ్రీకాన్సరీ మందులను అందించి, వెంటనే పైస్థాయి ఆస్పత్రులకు వారిని పంపించేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ వైద్యశాలలను సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ప్రతిప్రాథమిక ఆస్పత్రి 24గంటలు వైద్యసేవలను అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోను, పొరుగురాష్ట్రాల్లోను ఎటువంటి జబ్బుకైనా వైద్యం అందజేస్తున్నామన్నారు. ఈ దిశలోనే ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యం పొందేందుకు కనీస వార్షికాదాయాన్ని రూ.5 లక్షలు చేస్తున్నామన్నారు. ఆరోగ్య ఆసరా పరిధిని విస్తరించామన్నారు. ఈ క్రమంలో వైద్యం గ్రామీణ స్థాయి నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రూ.16000 కోట్లుపైగా వ్యయం చేస్తున్నామన్నారు. సర్వికల్, బ్రెస్ట్ కేన్సర్ వంటి వ్యాధులకు చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు. అయితే ఈ సేవలను సామాజిక వైద్యకేంద్రాలు, ఏరియా ఆస్పత్రుల్లోను లభించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం మరింత చేరువకానుందన్నారు. అర్ధరాత్రో అపరాత్రో పేషెంటు వెళితే ఎవరూ అందుబాటులో లేరన్న విమర్శలకు ఇక తావుండదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉదయం 8గంటల నుంచి సాయంత్ర 4 గంటలవరకు ఔట్‌పేషెంటు సేవలు అందు ≫2

## సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ!

5లో

### కొత్తయేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్

## క్యాలెండర్ దాటక మునుపే పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నడు లేని రీతిలో ఏపీ ప్రభుత్వం ఈ జనవరి 1వ తేదికి నూతన ప్రయోగం చేసింది. వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్దిదారులకు ఈ నెల నుంచి రూ.2750 పెన్షన్‌ను అందిస్తున్న ప్రభుత్వం.ఆదివారం తొలిగంటలు( అర్ధరాత్రిదాటిన తరువాత 12.05గంటలకు) లబ్దిదారులకు నేరుగా గ్రామ వాలంటీర్లు నేరుగా ఇంటికి వెళ్ళి పెన్షన్ అందించారు. రోజు ప్రవేశించిన కొద్ది నిమిషాల్లో లబ్దిదారులకు పెన్షన్ అందడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కొత్త సంవత్సరం 64 లక్షలమందికి పైగా పెన్షన్‌దారులు ఉన్నారు. వీరిలో కొత్త 2,31,989 మంది కొత్త పెన్షదారులున్నారు. వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు. అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లి విరిసింది. లబించిన సమాచారాన్ని అనుసరించి ఆదివారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 85శాతం మంది పెన్షన్ అందజేసారు. వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు నేటి నుంచి వరుసగా 7 రోజుల లోపు పెన్షన్‌ను అందజేసారు. పెన్షన్‌దారులకు గత ఏడాదాంతం వరకు రూ.2500ల ఫించను అందేది. ఈ ఏడాది ఈ మొత్తాన్ని రూ.2750లకు పెంచారు. అది క్యాలెండర్‌లో తేది మారిమారక ముందే పెన్షన్‌ను అందించారు.

నూతనంగా పెన్షన్ మొత్తం పెంపు నేపథ్యంలో ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహిస్తుంది. రాజమండ్రిలో జరిగే కార్యక్రమంలో ఈ నెల 3న ఈ వారోత్సవాల్లో సీఎం జగన్ పాల్గొంటారని సమాచారం.

## ఎపి దారిలో బిఆర్‌ఎస్ 'కారు'

### పలువురు నేతలను ఆకర్షించేయత్నం, తోట చంద్రశేఖర్, రావెల కిశోర్‌బాబు బిఆర్‌ఎస్‌లో చేరడానికి రంగం సిద్ధం



రావెల కిశోర్‌బాబు, తోట చంద్రశేఖర్

**విజయవాడ,జనవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ ఉనికి చాటుకునేందుకు భారత రాష్ట్రీయ సమితి(బిఆర్‌ఎస్)పావులు కదుపుతుంది. పలువరు అంతగా ప్రాచుర్యంలో లేని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను ఆకర్షించే ప్రయత్నం ఆరంభించింది. ఇందులో భాగంగా కీలకంగా జనసేన, టీడీపీ. బిఎస్‌పి, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులపై ఆకర్ష మంత్రం ప్రయోగిస్తోంది. ఇందులో భాగంగా పలువురు ఒకప్పటి కీలక రాజకీయ నేతలను పార్టీలో చేర్చుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా విజయవాడ నగరంలో టీడీపీ వర్గపోరు అంశంతో విసిగివున్న నేతలను పార్టీలో చేరుకుంటున్నట్లు సమాచారం. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో కేసీఆర్ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, అదే వర్గంలో బిసిలూ ఉన్న నాయకులకు కొన్ని గ్రామాల్లో పట్టుఉంది. వీరిలో రియల్టర్ రంగంలో ఉన్నారు. వారిని పార్టీలోకి చేర్చుకుంటున్నారు. ఈ గ్రామాల, విజయవాడ. కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉన్న కొన్ని కీలక పట్టణాలు, మేజర్ పంచాయతీల్లో నాయకులు బిఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారు. టీఆర్‌ఎస్‌కు భీఆర్‌ఎస్‌గా జాతీయ గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన యువకులు బ్యానర్లు కట్టారు. వీరిలో అయిదారుగురు ఇటీవల కేసీఆర్‌ను కలిసారు. వారితో ఏపీలో బిఆర్‌ఎస్ విస్తరించే ప్రయత్నాలపై కేసీఆర్ చర్చించారు. వీరిలో ఒకరిద్దరు లెటరు హెడ్‌లకు పరిమితమైన సంస్థల నేతలుగా గుర్తించిన కేసీఆర్ వారిపై నమ్మకం పెట్టుకోలేదు. ఫోటోలు దిగి పంపించేసారు. ఈ పరిణామం నడుమ జనసేన నేత తోట చంద్రశేఖర్ భారాసలో చేరడానికి రంగం సిద్ధమైంది. ఈయన ఐఎఎస్ అధికారిగా ఉండి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ప్రజారాజ్యం పార్టీల చేరారు. 2009లో గుంటూరు నుంచి ఎంపీఅ పోటీచేసి ఓడిపోయారు. ఆతరువాత 2014లో వైకాంగ్రెస్ తరపున ఏలూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన ఎమ్మెల్యేఅభ్యర్థిగా పోటీ చేసినా గెలవలేదు. 2020 నుంచి జనసేనకు దూరంగా ఉంటున్నారు. ఈ పార్టీ కార్యక్రమాల్లో కుడా ఎక్కడా కన్పించలేదు. ఇప్పుడు కేసీఆర్ పార్టీని ఏపీకి విస్తరించడంతో అటుగా అడుగులు వేస్తున్నారు. ఆయన ఈ పర్యాయం తిరిగి ఏలూరు నుంచి ఎంపీగా బరిలో దిగాలనకుంటున్నారు. ఉత్తరాంధ్రలో కేసీఆర్ సామాజిక వర్గీయులు బీసీలుగా ఉన్నారు. వీరి ఓటులు అభ్యర్థుల గెలుపు ఓటును నిర్ణయించే స్థితిలో ఉన్నాయి. వీరిలో మేజార్టీలు టీడీపీలో ఉన్నారు. అందువలన ఆ వర్గానికి చెందిన కేసీఆర్ సామాజిక వర్గాలు టీడీపీ నుంచి బయటకు వచ్చే విధంగా కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నారు. చంద్రశేఖర్‌తో పాటు ప్రస్తుతం బిజపిలో వున్న గత ఎన్నికల్లో టీడీపీ తరపున ఎంఎల్‌ఏగా గెలిచి మంత్రిగా పని చేసారు. ఆయన రాజకీయం యాక్టివ్‌గా లేరు. కిశోర్‌బాబు భారతీయ జనతాపార్టీకిరాజీనామా చేసి బిఆర్‌ఎస్‌లో చేరనున్నారు. కేసీఆర్ టీడీపీలో ఉన్నప్పుడు రాజకీయ వ్యూహకర్తగా ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ రాజకీయశిక్షణా ≫2



## కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

### నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

**విజయనగరం, ప్రభాత వార్త :** విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. అప్పటివరకూ ఎంతో ఉత్సాహంగా కబడ్డీ ఆడిన యువకుడు ఇక తమ మధ్యలేడంటూ తోటిఆటగాళ్లు, కుమారుడి మరణంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. **అసలేం జరిగిందంటే..** నూతన సంవత్సరం వచ్చిందంటే చాలు కొన్నిచోట్ల పరుగు పందెలు, ఎడ్ల పందెలు, కబడ్డీ, సింగింగ్ కాంపిటీషన్ ఇలా తోచిన విధంగా ఈవెంట్స్ నిర్వహిస్తుంటారు. విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి నెలకొంది. పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలనుకున్నారు. అందుకు ≫2

# రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

### సామాన్య రైతుల పొలాలకు ఉచితంగా బోరు

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, ఇంధన శాఖ సమన్వయంతో పనిచేయాలి: సిఎం జగన్

**విజయవాడ.జనవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో వినూత్న సంస్కరణలో భాగంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఇ-క్రాపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. సామాన్య మధ్యతరగతి రైతాంగానికి సాగునీటి వసతి, ఉచిత విద్యుత్తుతో పాటు అతి తక్కువ ధరలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు అందిస్తున్నారని సీఎం జగన్ వివరించారు. ఏ పంటైన సాగుచేసి నష్టపోయామనే మాట రైతు నోట రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా హైరింగ్ సెంటర్లోను ఇంటర్నెట్, ఇతర టెక్నాలజీని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. వ్యవ సాయ రంగంలో నూతన సాంకేతిక విజ్ఞానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తునే సేంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. చిరుధాన్యాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో వర్షపాతం, పంటలసాగు, ఇ- క్రాపింగ్, వ్యవసాయ మండళ్ళు సమావేశాలు, ఎరువుల పంపిణీ, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలపై సీఎం జగన్ వివరిస్తూ ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. 10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ పనులు వేగవంత కావాలన్నారు. పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నా మన్నారు. తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తునుఅందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు, రైతులకు గత ప్రభుత్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తురాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. పగటిపూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు, నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు. మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు. వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేతరైతులకు అదనంగా ఒక్క రుపాయి కుడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యా యం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిదిగంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించాల్సి వుందనా న్నరు. గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటలపాటు ≫3



చేగొండి హరిరామజోగయ్య

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

### పోలీసులు అడ్డుపడినా ఆగదని వెల్లడి

**పాలకొల్లు - ప్రభాతవార్త :** మాజీ మంత్రి, మాజీ ఎంపి రాష్ట్ర కాపుసంఘ నాయకులు చేగొండి హరిరామజోగయ్య ఆమరణ నిరాహారణదీక్షకు సిద్ధమయ్యారు. ఆరోగ్యం బాగోపోయినా దీక్ష వీడేదిలేదని పోలీసులు అరెస్టుచేసి ఎక్కడ పెట్టినా అక్కడే దీక్షకు కూర్చుంటానని ఆయన స్పష్టంచేసారు. నాలుగేళ్లుగా కాపుల రిజర్వేషన్ అమలుచేయకపోవడంతో తీవ్రంగా కాపు యువత నష్టపోయారని లక్షలాది ఉద్యోగాలను పోగొట్టుకున్నారన్నారు. కాపులను రాజకీయంగా ఉపాధిపరంగా ఉన్నత ఉద్యోగులుగా నియామకం కాకుండా అనాదిగా రెడ్డి రాజులు అడ్డుపతున్నారని విమర్శించారు. పాదయాత్రలో కాపులకు ఎన్నో హామీలిచ్చిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో కాపులకు చేసిన మేలు ఏదీ లేదన్నారు. కాపులను ఎవరికివారు కరి ≫2

02-1Pg2exHMNWJQE:Layout 1 1/2/23 12:25 AM Page 1





ఆదివారం న్యూఢిల్లీలో విద్యార్థుల నుండి న్యూఇయర్ గ్రీటింగ్స్ అందుకుంటున్న రాష్ట్రపతి ముర్ము

# ఎపి దారిలో బిఆర్ఎస్ 'కారు'

≫ తరగతుల్లో మోటీవేషన్ చేసారు.ఎన్టీఆర్ గద్దె దించడంలో చంద్రబాబుకు వ్యూహకర్త కేసిఆర్ వ్యవహరించారు.అందుకే ఆయనకు చంద్రబాబు రెండవ పర్యాయం శాసనసభ డిప్యూటీ స్పీకరు పదవికి చంద్రబాబు కేసీఆర్‌ను డిప్యూటీ స్పీకరు పదవికి పరిమితం చేసారు. పొమ్మనలేక పొగ పెట్టారు.ఈ పరిణామంతో కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చి.చంద్రబాబుతో సమయం స్థాయలో నిలిచారు.కేసీఆర్ టడీసీలో ఉన్నప్పుడ ఆయనకు సన్నిహితంగా ఉన్న నలుగురు మాజీ మంత్రులు బీఆర్ఎస్‌లో చేరనున్నారు.జనసేనకే చెందిన అనాకపల్లి అభ్యర్ది బిఆర్ఎస్‌లె చేరుతున్నారు.మాజీ ఐఆర్ఎస్‌గా ఉన్న చింతల పార్థసారది బిఆర్ఎస్‌లో చేరుతన్నారు.ఆచార్య విశ్వవిద్యాలయంలో బహుజప వర్గాల యువ నాయకులు బిఆర్ఎస యువజప నాయకులు చేరడానికి సిద్దంగా ఉన్నారు. ఏపీ విద్యార్దుల ఐక్యకార్యచరణం చేపట్టారు.జనవరి మూడు తరువాత మంచి రోజు చూస్తారు.

# సందీప్ సింగ్ రాజీనామా

≫ చెందిన అథ్లెట్ కోచ్ ఆరోపించారు. తనను సంతోషపెడ్తే కోరుకున్నచోట పోస్టింగ్ ఇప్పిస్తానని అన్నారు, అందుకు అంగీకరించకపోవడంతో తనను వేరే చోటికి బదిలీ చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రిశాఖ కార్యాలయం, డిజిపికి పిర్యాదు చేసినా, ఎవరూ పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. తననే కాకుండా ఇంకా చాలామంది క్రీడాకారిణులను సందీప్‌సింగ్ లైంగికంగా వేధించారని, ఆయనకు భయపడి వారెవరూ బయట చెప్పడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫిర్యాదుపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని, తనకు సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వస్తున్నాయని, తనకు భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. సందీప్‌సింగ్ తనను ఈ ఏడాది ఫిబ్రవరి, నవంబర్ మధ్య కాలంలో వేధించారని ఆమె తెలిపారు. చండీగఢ్‌లోని ఆయన నివాసంలో తనను అసభ్యకరంగా తాకారని కూడా ఆమె ఆరోపించారు. ఐఎన్ఎల్‌డి పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేత, హర్యానా మాజీముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడా కూడా ఈ ఆరోపణలపై నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

కురుక్షేత్ర జిల్లా పెహోవా అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సందీప్‌సింగ్ కూడా హాకీ క్రీడాకారుడే. జాతీయ జట్టుకు కెప్టెన్‌గానూ వ్యవహరించారు. 2018లో ఆయనపై సూర్మా పేరుతో బయోపిక్ కూడా వచ్చింది. అందులో పంజాబీ సింగర్ దిల్జిత్ దోసాంజ్ సందీప్ పాత్రను పోషించారు. 2007లో హాకీ వరల్డ్ కప్ సందర్భంగా ఢిల్లీకి రైలులో వెళ్తుండగా సందీప్‌సింగ్‌పై రైల్వే ఎఎస్ఐ పొరపాటున కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న సందీప్‌సింగ్ అప్పటి నుంచి తన ఇమేజ్‌ని పెంచుకున్నారు. ఈ కాల్పుల ఘటన సింగ్ యువకుడిగా ఉన్న సమయంలో జరిగింది.

# మళ్లీ తొక్కిసలాట

≫ క్రమంలో కానుకలు అందరికీ లభించకపోవటంతో తొక్కిసలాట జరిగింది. తమకు కూడ కానుకలు ఇవ్వాలంటూ వేదిక వద్దకు మహిళలు దూసుకొచ్చారు. దీంతో ఒక్కసారిగా తొపులాట జరిగింది. ఈ ఘటనతో ఒక మహిళ అక్కడిక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందారు. మరో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. వీరిపరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.కాగా సంఘటనా స్థలంలో మృతురాలిని ఏటీ అగ్రహారంకు చెందిన గోపిశెట్టి రమాదేవిగా గుర్తించారు.. కాగా మహిళల మృతితో కానుకల పంపిణీని నిర్వాహకులు నిలిపివేశారు.

## బాధిత కుటుంబాలకు చంద్రబాబు రూ.5లక్షల ఆర్థికసాయం

గుంటూరులో ఉయ్యూరు ఫౌండేషన్ చేపట్టిన పేదలక కానుకల పంపిణీ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన ముగ్గురు చనిపోయిన ఘటనపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. పేదలకు కానుకలు ఇచ్చేందుకు ఉయ్యూరు ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో తాను పాల్గొన్నానని, చంద్రబాబు తెలిపారు. కార్యక్రమం ముగిసి తాను వెళ్లిన అనంతరం జరిగిన ఘటనలో ముగ్గురు చనిపోవటం బాధాకరం అని అన్నారు. పేదలకు ఆ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని అనే ఆలోచనతో తాను కార్యక్రమానికి వెళ్లానని అన్నారు. పేదల ఇళ్లలో జరిగిన ఈ ఘటన తనను ఎంతో కలచివేసిందని, ఘటన దురదృష్టకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థికసాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

## సిఎం జగన్ రూ.2లక్షలు పరిహారం

గుంటూరులో ఆదివారం జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి తనను కలచివేసిందన్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. మరణించినవారి కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం,గాయపడినవారికి రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని సిఎం అధికారులను ఆదేశించారు.



తొక్కిసలాటలో గాయపడిన మహిళ



ఆదివారం సీఎం జగన్మోహనరెడ్డికి టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం అందిస్తున్న దృశ్యం

# సిఎం జగన్‌కు టిటిడి అర్చకులు వేద ఆశీర్వచనం

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగిపోదామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.అధికారులు సంక్షేమ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు.గత ఏడాది మనం అనుకున్నదానికన్నా అధికంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలిగామంటే అందుకు అధికారులు అంకిత భావం,చిత్తశుద్ధి కారణమన్నారు.కరోనా నియంత్రణ చర్యల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించారన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారుల,మంత్రుల సమక్షంలో కేక్ కోసారు.ముఖ్యమంత్రి నివాసంలో కేక్ ఏర్పాటు చేసిన మంత్రులు,ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు సిఎంతో కేక్ కట్ చేయించారు. శాసన మండలి ఛైర్మన్ కె.మోషన్‌రాజు, మంత్రులు జోగి రమేష్, విడదల రజని, ఎంపీ నందిగామ సురేష్, శాసర మండలి సభ్యులు తలశిల రఘురాం,డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్,ప్రభుత్వప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కేవి రాజేంద్రనాథ్‌రెడ్డి,సీఎంవో అధికారులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ తరపున సిఎంకి గవర్నర్ స్పెషల్ సిఎస్ ఆర్‌పి.సిసోడియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గత ఏడాదిలో సంక్షోభకర పరిస్థితులను మనం ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.ఎటువంటి పరిస్థితులైన తట్టుకుని నిలవగలమనే ఆత్మస్థైర్యం గత ఏడాది నింపిందన్నారు.ఈ ఏడాది ఆ స్ఫూర్తితోనే ముందుకు సాగుదామన్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి సంక్షేమ ఫలాలు అందిద్దామన్నారు. ఈ విషయంలో అన్ని వ్యవస్థలను అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు, నూతన సంవత్సరం సందర్భంగా సిఎం నివాసంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి టీటీడీ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి వారి శేషవస్త్రం,ప్రసాదాలు,టీటీడీ క్యాలెండర్, డైరీలను సిఎంకు అందించారు. ఉపము ఖ్యమంత్రి (దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ టీటీడీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆమరణ దీక్షకు జోగయ్య సిద్ధం

≫ వేపాకులా వాడుకున్నారు తప్ప వారికోసం చేసింది ఏదీలేదని విమర్శించారు. పాలకొల్లు బొమ్మల సెంటర్ వద్ద నిరాహారదీక్ష చేయడానికి పోలీసులు అనుమతించని పక్షంలో తన వయస్సు రీత్యా ఆమరణదీక్షకు ప్రభుత్వం అడ్డుపడిన పరిస్థితిలో ఎక్కడవుంటే అక్కడే తన దీక్ష కొనసాగుతుంది తప్ప వెనక్కు తీసుకునే ప్రసక్తిలేదన్నారు. ఆయన ఇటీవల రంగా హత్య విషయంలో కూడా అత్యంత సంచలమైన వ్యాఖ్యలు చేసారు. కాపుల రిజర్వేషన్‌కోసం అవిశ్రాంతంగా పోరాడతానని ముఖ్యమంత్రి ఎప్పటికైనా నిజానిజాలు గ్రహించి కాపులకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఇంతవరకు ఏ కులానికి జరగని అన్యాయం అన్ని ప్రభుత్వాల్లోనూ కూడా ఒక్క కాపులకే జరిగిందని దీన్ని ఇప్పటికైనా సరిచేయాలని కోరారు.

# తెలంగాణలో కొత్తగా 7 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి1:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 7 పాజిటీవ్ కేసులు నమోదై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,357పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 2748మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,71,211మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,184మంది కోలుకోగా (99.50శాతం)ఆదివారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 62కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 6మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి

≫ అన్ని ఏర్పాట్లు చేశారు. కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశారు. చుట్టుపక్కల గ్రామాల జట్లు సైతం కబడ్డీ పోటీలో పాల్గొన్నాయి. కొవ్వాడ, ఎరుకొండ, యోరుకొండ, అగ్రహారం గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కొవ్వాడ ఎరుకొండ జట్లు కబడ్డీ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. కూతకు వచ్చిన వెంపడాం క్రీడాకారుడ్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు యోరుకొండ ఆటగాడు రమణ. ఆ వెంటనే వెనక ఉన్న ఇతర క్రీడాకారులంతా రమణపై పడ్డారు. దీంతో రమణ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి ప్రాణం పోయింది. కబడ్డీ ఆటలో తోటిఆటగాళ్ల మీద పడటంతో ఊపిరాడక చనిపోయాడా? లేదంటే ఆటలో ఇంకేదైనా జరిగిందా అన్న అనుమానాల మధ్య రమణ డెడ్‌బాడీని కేజీహెచ్‌కు తర లించారు. బాధిత కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.ఆటకు వెళ్లొస్తానన్న రమణ శవమైకనిపించడంతో తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడు చనిపోవడంతో రమణ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ప్రపంచ జనాభా 794.26 కోట్లు

≫ 0.94శాతం వృద్ధినమోదయింది. గత ఏడాది జనవరి ఒకటవ తేదీతో పోలిస్తే 7,37,72,634 మంది పెరిగినట్లు నిర్ధారణ అయింది. కొత్తసంవత్సరం లెక్కల ప్రకారంచూసినా ఈ ఏడాది కాలంలో సగటున 4.3 మంది జన్మించగా ప్రతిసెకనుకు ఇద్దరుచొప్పున చనిపోతున్నట్లు మరోపక్క ఐక్యరాజ్యసమితి జనాభా లెక్కల విభాగం తేల్చింది. అలాగే కొత్తసంవత్సరం రోజున అమెరికా జనాభా 33,42,33,854గా అంచనావేసారు. 2025 నాటికి అంతర్జాతీయ జనాభా డేటా బేస్‌ను పరిశీలిస్తే భారత్ చైనాను అధిగమిస్తుందని తెలుస్తోంది. 142కోట్లమంది జనాభాగా మారుతుందని అంచనా. ఈరెండుదేశాలే ప్రపంచంలో జనాభా పరంగా పోటీపడుతుంటే అమెరికా ఇప్పటికీ మూడోస్థానంలోనే ఉంది. నైజీరియా కూడా 2045నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్దజనాభా ఉన్నదేశంగా మారుతుందని అంచనా.ఆదేశంలో 38.8కోట్లమంది జనాభాగా రికార్డు సాధిస్తుందని తెలుస్తోంది.

# భారీ పేలుడు

≫ జరిగిన ఆర్మీ ఎయిర్‌పోర్టుకు పౌర విమానాశ్రయం 200 మీటర్ల దూరంలో ఉన్నది. ఇంటీరియర్ మంత్రిత్వశాఖ కార్యాలయానికి సమీపంలో ఉంది. అదే ప్రాంతంలో గతేడాది అక్టోబర్‌లో ఆత్మాహుతి దాడి జరగగా నలుగురు మృతి చెందారు. 2021లో తాలిబన్లు అధికారం చేపట్టిననాటి నుంచి అఫ్ఘానిస్థాన్‌లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ అనుబంధ సంస్థకు చెందిన తీవ్రవాదులు హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. ఆ దేశంలోని షియా వర్గీయులతోపాటు తాలిబన్ పెట్రోల్ బృందాలను లక్ష్యంగా చేసుకొని ఐఎస్ తీవ్రవాదులు దాడులకు తెగిస్తున్నారు.

## టిడిపి నాయకుల నివాసాల్లో నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త:** జగ్గయ్యపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల నివాసాల్లో ఆదివారం ఉదయం చేరుకున్న పార్టీ కార్యకర్తలు, గ్రామీణప్రాంత నాయకులు నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకల్లో భాగంగా పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, మిఠాయిలు పంచిపెడుతూ ఆనందోత్సాహాలు ప్రదర్శించారు. మాజీమంత్రి, టిడిపి విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ల నివాసాలు పార్టీ కార్యకర్తల రాకతో సందడిగా మారింది. తాతయ్య పలువురు పార్టీ నాయకులు రఘురామ్ నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

# పిహెచ్‌సిలలో ఆరు ప్రత్యేక వైద్యసేవలు

≫ బాటులో ఉంటాయి. ఆ తర్వాత ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే పది నిముషాల్లో ఆస్పత్రికి చేరుకుంటారు. గతంలో ప్రతికుటుంబానికి ఒక వైద్యుడు అన్నట్లుగా పరిస్థితులు ఉండేవన్నారు.గ్రామాల్లో కుటుంబ వైద్యులు(ఫ్యామిలీడాక్టర్స్) కాన్సెప్ట్ అమలు లోకి తీసుకుని వచ్చినట్లు వెల్లడించారు. ఈ వ్యవస్థలో ప్రతి రెండు వేల కుటుంబాలకు ఒక వైద్యుడు బాధ్యుడుగా ఉంటారు. కేరళ, తమిళనాడు తరహాలో ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసే దిశగా చర్యలు అమలుచేస్తున్నట్లు వివరించారు. ప్రతి పిహెచ్‌సిలోను ఇద్దరు వైద్యులు ఉండేలా నియామకాలు పూర్తయ్యాయన్నారు.ఇందుకు సంబంధించి వైద్యఆరోగ్యశాఖ కమిషనరేట్ పరిధిలో స్పందించాలన్నారు.46వేలకుపైగా వైద్యరంగంలో ఉద్యోగాలను కల్పించడంతో పాటుగా,భారీ స్పెషలిస్టువైద్యులను నియమించామన్నారు.ఇంకా ఎక్కడైనా ఖాళీలు ఉంటే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు .కచ్చితంగా వైద్యులు,వైద్యఆరోగ్య సిబ్బంది ఆస్పత్రులకు హాజరు కావాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోగాని,ఆరోగ్య వికాస కేంద్రాల్లోగాని ఫీడ్ బ్యాక్ సరిగ్గా లేదని వస్తే ఎవ్వరిని ఉపేక్షించవద్దన్నారు.గ్రామీణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో వైద్య సేవలతో పాటు రక్తపరీక్షలుతో పాటు ఎక్స్‌రే,స్కాన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు తెలిపారు.ఈ దిశలో అత్యాధునీక సదుపాయాలతో ప్రతి ఆరోగ్యకేంద్రంలో ల్యాబ్‌లు ఏర్పాటు జరుగుతుందన్నారు.ల్యాబ్‌లో పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే అక్కడే వైద్యం చేస్తారన్నారు. రాత్రిపూట వైద్యానికి వస్తే డాక్టర్‌కు ఫోన్ చేస్తే వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్సులు అందుబాటులో ఉంటారన్నారు.. ప్రాథమిక వైద్యానికి సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు. ఇకమీదట ఆదివారం మినహా ఆరు రోజులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అసాంక్రమితవ్యాధులకు ఔట్‌పేషెంటు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులకు ఈ క్లీనిక్‌లు పనిచేస్తాయి. వ్యాధి తీవ్రతను బట్టి రిఫరల్ విధానం అంటే పెద్దాస్పత్రులకు పంపించే ఏర్పాట్లు జరుగుతాయి. ఈ వ్యాధులకు మందులన్నీ రోగులకు ఉచితంగా ఇస్తారన్నారు, ఇప్పటివరకు పిహెచ్‌సీల్లో ప్రాథమిక వైద్యమే (ఎంబిబిఎస్ డాక్టరు చేసే వైద్యమే) లభించేది. ఇకమీదట ఆరు రకాల స్పెషాలిటీ వైద్య సేవలు అందించనున్నారు. ఈఎన్‌టి, డెంటల్, కంటిజబ్బులు, మెంటల్ హెల్త్, గేరియాట్రిక్, గైనకాలజీ సేవలు అందిస్తారన్నారు. పేద వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామన్నారు.ప్రభుత్వ నిర్దేశిత ప్రణాళికలన్నింటిని కార్యచరణలోకి తీసుకుని వచ్చే బాధ్యత అధికారులదన్నారు.అన్ని పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ మన లక్ష్యాలను సాధించాలన్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/01/23

DAY - SINGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 863259
2nd Prize Rs.7000/- 60771
3rd Prize Rs.3500/-
11042 12570 17672 18942 35426
38079 67466 78861 89956 95092
4th Prize Rs.200/-
0750 3134 4104 4372 4852 5878 7315
8294 8554 9720
5th Prize Rs.100/-
1379 3229 4855 4914 5557 5630 5691
6243 8035 9767
6th Prize Rs.50/-
0028 1960 4107 5175 6028 7742 9052
0082 2100 4185 5396 6087 7795 9148
0100 2121 4357 5442 6261 8142 9167
0104 2231 4373 5496 6295 8152 9281
0164 2396 4388 5515 6500 8234 9306
1009 2398 4430 5523 6607 8270 9416
1029 2455 4555 5552 6700 8417 9417
1202 2593 4568 5604 6844 8444 9470
1212 2793 4593 5690 7031 8582 9541
1229 2814 4625 5773 7176 8643 9854
1420 2871 4836 5776 7187 8651
1732 3509 4837 5781 7326 8780
1801 3783 4840 5805 7481 8831
1835 3926 4868 5947 7632 8956
1891 3988 5013 5973 7654 8994

DAY - KUIL SERIES Dr No:167
1st Prize Rs.100000/- 934342
2nd Prize Rs.7000/- 34880
3rd Prize Rs.3500/-
03976 23752 27937 29328 45337
48083 50092 60824 61853 84193
4th Prize Rs.200/-
0870 1222 2976 3402 4138 6110 6918
7587 7980 8896
5th Prize Rs.100/-
0131 3159 3883 6614 7014 7053 8151
8747 9010 9656
6th Prize Rs.50/-
0002 1754 3066 5963 6766 7969 8989
0101 1954 3103 6011 6786 7972 9069
0264 1956 3179 6079 6810 7978 9237
0282 2123 3787 6087 6857 8103 9271
0285 2169 3871 6154 6982 8109 9542
0353 2188 3919 6194 7032 8319 9721
0422 2193 4063 6325 7292 8351 9740
0816 2589 4098 6368 7487 8406 9789
0992 2655 4752 6404 7574 8476 9889
1100 2772 4761 6469 7596 8504 9899
1109 2854 4910 6493 7729 8616
1227 2953 4935 6572 7748 8621
1324 2967 4977 6601 7799 8687
1352 2980 5285 6610 7850 8810
1746 3012 5803 6757 7938 8828

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:01/01/23

DAY - ROSA SERIES Dr No:167
1st Prize Rs.100000/- 165748
2nd Prize Rs.7000/- 67406
3rd Prize Rs.3500/-
01006 02604 06438 21163 23980
36701 55491 59036 88323 98144
4th Prize Rs.200/-
1911 3927 4017 4031 4052 7304 8821
9431 9726 9840
5th Prize Rs.100/-
0643 2942 3803 4718 6191 6929 7265
7337 7504 8675
6th Prize Rs.50/-
0077 1412 3561 4809 5947 7116 9035
0085 1488 3663 5027 5967 7492 9136
0187 1595 3733 5083 5977 7946 9141
0274 1923 3812 5186 6136 7959 9194
0334 2283 3816 5230 6158 7968 9232
0454 2323 3887 5430 6271 7972 9346
0550 2348 4069 5507 6322 8232 9401
0585 2422 4331 5556 6461 8259 9551
0681 2542 4386 5630 6504 8432 9916
0709 2595 4473 5683 6516 8456 9984
0716 2688 4525 5685 6559 8495
1001 2774 4562 5707 6801 8543
1122 2820 4737 5797 6955 8666
1279 3076 4771 5925 7078 8843
1409 3230 4804 5940 7099 8937

DAY - DEER SERIES Dr No:167
1st Prize Rs.100000/- 635357
2nd Prize Rs.7000/- 89749
3rd Prize Rs.3500/-
03674 19752 24185 27792 50778
52275 84432 91513 92759 93279
4th Prize Rs.200/-
0049 0322 0412 0432 1128 3564 6849
8420 9132 9224
5th Prize Rs.100/-
0387 2063 2206 2958 2977 5128 5903
6793 8528 9312
6th Prize Rs.50/-
0125 1369 2565 4707 6515 7670 9083
0147 1371 2568 4947 6637 8019 9094
0231 1424 2655 4966 6730 8173 9134
0237 1580 2661 5045 6766 8188 9212
0597 1659 2756 5180 6778 8258 9228
0697 1715 2873 5301 6790 8280 9265
0710 1896 3023 5335 6971 8333 9387
0714 2056 3104 5411 7016 8453 9488
0783 2118 3150 5470 7022 8507 9732
1068 2121 3775 5618 7048 8603 9989
1113 2204 3793 5667 7115 8632
1160 2265 3939 5936 7181 8823
1184 2343 4037 5959 7473 8984
1329 2426 4072 6292 7549 9033
1360 2488 4622 6317 7630 9080

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - THANGAM SERIES Dr No:167
1st Prize Rs.100000/- 723481
2nd Prize Rs.7000/- 49562
3rd Prize Rs.3500/-
00654 00807 02251 09581 15603
17748 19157 73207 77905 99183
4th Prize Rs.200/-
0743 2232 2246 2932 5452 6057 6359
8367 8644 9391
5th Prize Rs.100/-
0749 1345 1813 2526 4623 4956 7898
9290 9486 9834
6th Prize Rs.50/-
0143 1781 2472 3727 4955 6836 8674
0278 2008 2484 3730 4977 7251 8717
0299 2037 2657 3761 5279 7291 8858
0412 2043 2786 3784 5342 7360 8983
0594 2079 2856 3871 5439 7366 9142
0677 2088 2897 4242 5516 7565 9295
0689 2129 2959 4426 5838 7566 9451
0776 2144 3013 4434 5868 7600 9777
0934 2161 3071 4766 5875 7631 9891
0947 2249 3173 4781 6037 7694 9901
1275 2253 3180 4809 6302 7766
1475 2298 3271 4814 6410 7961
1549 2369 3435 4895 6518 8352
1705 2408 3443 4920 6526 8424
1759 2428 3636 4947 6549 8646

DAY - VAIRAM SERIES Dr No:26
1st Prize Rs.50000/- 267853
2nd Prize Rs.7000/- 81576
3rd Prize Rs.3500/-
07183 17595 23904 27231 35208
38473 41385 58143 80273 95200
4th Prize Rs.200/-
0427 0498 2433 2926 3720 4710 4761
5403 6548 9299
5th Prize Rs.100/-
2299 4351 4751 5313 5633 7196 7383
7822 8518 9805
6th Prize Rs.50/-
0116 1934 3603 4833 6352 7985 9319
0701 2139 3614 4990 6464 8049 9351
0752 2180 3631 5049 6500 8290 9391
0965 2412 3695 5337 6651 8357 9444
0992 2533 3898 5425 6932 8426 9550
1145 2556 3960 5483 7004 8694 9886
1176 2563 3972 5553 7116 8761 9925
1264 2679 4004 5731 7203 8855 9931
1467 2729 4105 5740 7284 8866 9941
1641 2887 4118 5752 7402 8963 9990
1739 2952 4236 5816 7453 9050
1745 3016 4258 6094 7484 9090
1778 3059 4475 6132 7556 9132
1793 3104 4551 6148 7654 9209
1876 3461 4814 6225 7746 9294

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/01/23

DAY - NALLANERAM SERIES Dr No:167
1st Prize Rs.50000/- 366540
2nd Prize Rs.7000/- 84938
3rd Prize Rs.3500/-
27254 37066 46097 51640 53312
54034 54149 55297 57461 66147
4th Prize Rs.200/-
0206 1502 1524 2652 3505 4076 4710
6976 7608 8343
5th Prize Rs.100/-
1854 3677 3761 4604 5941 7602 9441
9473 9633 9853
6th Prize Rs.50/-
0254 1741 2987 3890 6016 7612 8977
0292 2074 3000 3933 6104 7669 9228
0332 2113 3005 4026 6165 8090 9269
0374 2147 3042 4594 6519 8220 9570
0562 2197 3062 4839 6679 8266 9576
0638 2234 3073 4908 7017 8283 9590
0793 2337 3173 5146 7112 8352 9637
0984 2352 3243 5362 7128 8411 9655
1179 2696 3324 5546 7224 8455 9818
1215 2752 3336 5595 7246 8499 9825
1423 2795 3399 5634 7258 8637
1527 2824 3405 5721 7369 8749
1601 2864 3466 5751 7507 8850
1651 2876 3615 5965 7509 8885
1666 2979 3826 6010 7567 8953

DAY - MANI SERIES Dr No:26
1st Prize Rs.50000/- 154795
2nd Prize Rs.7000/- 18019
3rd Prize Rs.3500/-
07349 39734 40230 47808 55564
89094 91545 91844 92333 94681
4th Prize Rs.200/-
1455 1592 3164 3610 4268 4319 7371
7537 7697 7844
5th Prize Rs.100/-
0959 2541 5310 5586 6436 7353 8202
8220 8369 8784
6th Prize Rs.50/-
0032 1536 3035 4733 6200 7072 8678
0217 1595 3137 4804 6247 7151 8744
0236 1708 3182 4865 6296 7347 8844
0239 1757 3205 4911 6327 7560 9043
0304 1786 3286 5296 6337 7656 9157
0398 1838 3390 5354 6345 7775 9181
0459 1858 3618 5684 6427 7826 9254
0502 1895 3629 5833 6512 8238 9347
0523 2047 3740 5847 6563 8392 9366
0649 2093 3864 5881 6617 8410 9759
0699 2289 4036 5926 6684 8514
0735 2514 4143 5938 6727 8571
1194 2522 4204 5942 6806 8630
1492 2717 4264 5944 6874 8638
1524 2757 4641 5949 6937 8677

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/01/23

DAY - KUMARAN SERIES Dr No:167
1st Prize Rs.50000/- 924910
2nd Prize Rs.7000/- 68439
3rd Prize Rs.3500/-
12851 33230 46873 52240 55261
58340 60486 63650 77300 79993
4th Prize Rs.200/-
0082 4254 4430 4435 6415 7450 8135
8620 9233 9488
5th Prize Rs.100/-
0244 0280 0533 0591 1566 2743 3725
5701 5930 6597
6th Prize Rs.50/-
0312 1824 2687 4117 5596 7237 8590
0692 1866 2692 4245 5659 7255 8618
0710 2011 3119 4350 5667 7257 8659
0878 2027 3169 4423 5736 7492 8868
0988 2036 3351 4558 5750 7824 8925
0993 2155 3478 4592 5991 7840 9429
1091 2165 3486 4829 6158 7848 9514
1100 2270 3565 5008 6210 7874 9713
1170 2322 3737 5016 6755 7884 9738
1252 2325 3815 5037 6810 8027 9911
1468 2361 3958 5205 6891 8216
1488 2403 3961 5265 6975 8254
1551 2500 3987 5297 7105 8280
1558 2593 3991 5365 7228 8349
1750 2634 4096 5579 7233 8468

DAY - VISHNU SERIES Dr No:167
1st Prize Rs.50000/- 232539
2nd Prize Rs.7000/- 47447
3rd Prize Rs.3500/-
10123 16137 30698 58237 62738
69995 76903 78077 80545 94460
4th Prize Rs.200/-
1959 1966 2301 3595 3810 4866 5044
5691 6945 9590
5th Prize Rs.100/-
0386 1717 1903 1923 2528 8004 8241
8286 8397 9813
6th Prize Rs.50/-
0032 2030 3422 5018 6459 7485 8385
0077 2074 3483 5174 6479 7512 8392
0139 2196 3670 5291 6546 7702 8516
0181 2243 3677 5400 6602 7835 8658
0471 2586 3693 5428 6699 7841 8792
0557 2682 3704 5437 6732 7842 9277
0675 2761 3782 5623 6884 7864 9358
0761 2807 3802 5826 6906 7874 9548
0784 2828 4071 5863 7004 7938 9732
1230 2848 4102 5886 7120 7982 9911
1255 2865 4183 5939 7183 8034
1305 3159 4225 6015 7247 8067
1748 3163 4358 6033 7292 8085
1834 3189 4376 6244 7421 8327
1952 3270 4854 6394 7444 8382

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/01/23

SWARNALAXMI SERIES Dr No:167
1st Prize Rs.50000/- 863305
2nd Prize Rs.7000/- 96681
3rd Prize Rs.3500/-
17616 28389 39200 39511 41227
52421 63111 63947 74447 85334
4th Prize Rs.200/-
0228 0241 1629 2411 5447 7033 7502
8221 8242 8294
5th Prize Rs.100/-
0070 0696 1867 4324 5565 6170 6208
6425 6575 9178
6th Prize Rs.50/-
0126 2016 4276 5539 6780 8130 9410
0175 2268 4500 5671 6887 8153 9414
0202 2278 4543 5911 6960 8468 9448
0501 2616 4710 5930 7058 8538 9474
0780 2756 4761 5953 7063 8561 9513
0782 2783 4889 6023 7127 8601 9546
0922 2785 4995 6047 7144 8655 9578
1008 2937 5044 6151 7338 8669 9614
1040 3010 5079 6157 7512 8738 9780
1069 3075 5241 6168 7632 8762 9936
1101 3115 5404 6310 7671 8886
1209 3367 5479 6358 7784 9000
1877 3777 5495 6635 7941 9089
1892 3993 5506 6636 8009 9322
2005 4070 5520 6706 8099 9355

DAY - LION SERIES Dr No:26
1st Prize Rs.50000/- 638992
2nd Prize Rs.7000/- 51935
3rd Prize Rs.3500/-
16538 27320 38194 49383 49833
51482 62688 73924 84420 95571
4th Prize Rs.200/-
0071 1099 2541 3607 5052 5428 5587
7622 8119 8338
5th Prize Rs.100/-
0286 2653 3374 4322 6020 6205 6317
6644 6801 9195
6th Prize Rs.50/-
0097 1315 2727 3976 5577 7266 8650
0141 1399 2730 4009 5622 7372 8700
0199 1459 2769 4105 5639 7507 9180
0239 1466 2787 4151 5739 7690 9226
0549 1578 3140 4498 5861 7726 9276
0620 1659 3212 4501 5900 7733 9315
0636 1756 3289 4550 6313 7768 9529
0688 2031 3357 4568 6451 7892 9637
0725 2054 3469 4879 6716 8061 9897
0794 2141 3519 4942 6850 8132 9977
0846 2182 3614 4947 6874 8200
0997 2292 3689 5098 7028 8249
1012 2485 3719 5118 7110 8291
1072 2606 3813 5369 7208 8339
1280 2690 3947 5468 7243 8443

## వారం - వర్జ్యం

**2-1-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ
ఏకాదశి రా.10-12; భరణి సా.04-53
వర్జ్యం తె.05-21 ల
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**వృషభం:** ప్రయాణం లాభిస్తుంది. ఊహించని సంఘటనలు జరుగుతాయి.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. సామాన్య ధన లాభ సూచన.

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ వార్తలు వింటారు. స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృశ్చికం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**మకరం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభం.

**కుంభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 66.50 కోట్లు
మరణాలు-66.97 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 265
మరణాలు - 3


**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0

02-1Pg3exHMNWJQE:Layout 1 1/2/23 12:01 AM Page 1



# రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



స్వామివారి ప్రసాదాన్ని గవర్నర్‌కు అందిస్తున్న టీటీడీ చైర్మన్ ఎస్వీ సుబ్బారెడ్డి,పక్కన ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజ్‌భవన్‌లో ఆదివారం నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు పలువురు మంత్రులు,ప్రజా ప్రతినిధులు అధికారులు స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ దంపతులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, పుష్పగుచ్ఛాలను అందించారు. చిరు సత్కారం చేసారు. అనుసరణగా తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీకనకదుర్గమ్మ తల్లి ఆలయ అర్చకస్వాములు,పండితులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు వేదాశ్శీస్సులు అందించారు.టీటీడీ అర్చకస్వాములు శ్రీవెంకటేశ్వర స్వామి క్యాలెండరు.డైరీలను,దుర్గమ్మ ఆలయ ప్రసాదాన్ని,అమ్మవారి చిత్రపటాన్ని ఆ దేవాలయ అర్చకులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు అందజేసారు. టీటీడీ బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులను సత్కరించారు.తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని అందజేసారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా, ఎంపీ నందిగం సురేష్,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్,బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు అర్జునరావు, ఎన్టీఆర్ జిల్లా పాలనాధికారి ఢిల్లీరావు,సంయుక్త పాలనాధికారి నుపూర్ అజయ్‌కుమార్, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్ కిశోర్,విజయవాడ నగర పాలకసంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ తదితరులు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్,సుప్రవ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సర అభినందనల కార్యక్రమంలో ముఖ్య సమాచార కమిషనర్ బివి రమణకుమార్, కమిషనర్లు కాకర్ల చెన్నారెడ్డి, పి.శ్యామూల్ జొన్నాధన్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి, ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి ఫరీడాలతో పాటు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,ఉప కార్యదర్శి నారాయణ స్వామి,శ్రీదుర్గమల్లేశ్వరస్వామి ఆలయ ఈవో భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సీఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ తినిపిస్తున్న సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

# సిఎం జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిఎస్, డిజిపి

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి జగన్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి కలుసుకున్నారు.ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా సంక్షేమ కార్యక్రమాలపై సీఎస్ జవహర్‌రెడ్డితో సీఎం జగన్ కొద్దిసేపు మాటాడారు.అనుసరణగా డిజిపి రాజేంద్రనాధ్‌రెడ్డి, సీఎం జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయన స్వయంగా ముఖ్యమంత్రి నివాసగృహానికి వెళ్ళి న్యూయర్ గ్రీటింగ్స్ తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు.డీజీపీతో సహా పలువురు పోలీసు అధికారులు ముఖ్యమంత్రిని కలుసుకుని నూతన సంవత్సరాభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ నూతన సంవత్సరం ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు.అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సహకరించాలని కోరారు. ముఖ్యంగా పోలీసుశాఖ శాంతి భద్రతల నియంత్రణలో మరింతబాధ్యతగా వ్యవహరించాలన్నారు.అత్యవసర సందర్భాలో వినియోగానికి అందుబాటులోకి తీసుకుని వచ్చిన తక్షణ స్పందన వాహనాలను సద్వినియోగం చేయాలన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాల నియంత్రణకు దిశ చట్టం పరిధిలో మరింత కృషి చేయాలన్నారు.



## నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి

### శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరంలో శుభాలు కలగాలని పలువురుప్రముఖులు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో శ్రీవారినిదర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఆదివారం నూతన ఆంగ్ల



సంవత్సరం సందర్భంగా తెల్లవారుజామున తిరుమల శ్రీవారిని పలువురుప్రముఖులు దర్శించుకున్నారు. టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మాం, డిప్యూటీ ఇఓలు రమేష్‌బాబు, హరీంధ్రనాథ్ ఏర్పాట్లుచేసి స్వామివారి దర్శనం చేయించారు. జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రవీంద్రబాబు, జస్టిస్ రవినాథ్ తిలహరి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కార్తీక్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు ముత్యాలనాయుడు, నారాయణస్వామి, ఎంపి వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి, తమిళనాడు మంత్రి గాంధీ, తెలంగాణా కాంగ్రెస్ నేత భట్టివిక్రమార్క, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సినీ నటుడు రాజేంద్రప్రసాద్ తదితరులు నూతన సంవత్సరంలో దేవదేవుడిని దర్శించుకున్నారు.

## స్విమ్మర్ల నూతన సంవత్సర వేడుకలు

**జగ్గయ్యపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఓంకారేశ్వరస్వామివారి దేవాలయ పాలేటి ఘాట్‌లో స్విమ్మర్లు ఆదివారం నూతన ఆంగ్ల సంవత్సరం-2023 వేడుకలు ఆనందోత్సాహాలతో కోలాహలంగా



నిర్వహించారు. చిన్నారి స్విమ్మర్లు కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. కార్యక్ర మంలో డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టీమ్ మేనేజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్ దంపతులు యలదండి శ్రీనివాసరావు-ఉమామహేశ్వరి, యూత్ కోచ్ పొట్టాబత్తిన సందీప్, స్విమ్మర్లు డాక్టర్ గుర్రం పాపారావు, తనుష్క, ఏనుగుల సీతరావమ్మ, తుపాలకు పిచ్చయ్య-లక్ష్మి దంపతులు, గురవయ్య, కేశవులు, వర్మ, గంధం రాంబాబు, ఎస్‌కె వాహబ్, చరణ్‌తేజ్, శ్రీలత, శ్రీలక్ష్మి, మాధవ్, పూర్ణ, నాగ వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో కూడా జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో స్విమ్మర్లు తలపడి జగ్గయ్యపేట ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోచ్ పాండురంగారావు ఆకాంక్షించారు.

## రైతుల కోసం 'అగ్రిల్యాబ్'లు

≫సరఫరా చేయడానికే మీటర్ల వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్ధమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు.ట్రాన్స్ ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి్పంచాలన్నారు.కెసాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికి నూరుశాతం ఫీడర్ల ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు,ఉచిత వాగ్దానానికి మనం కట్టుబడి ఉంటామన్నారు. చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్‌ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను తప్పిపోకూడదన్నారు.బోరు వేయడంతోనే సరిపోదన్నారు.నీరు పడిన తరువాత ఖచ్చితంగా నెల రోజుల లోపు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి,పంపుసెట్ బిగించాలన్నారు.

# సంక్రాంతికి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 1 ప్రభాతవార్త:** రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, ఉభయ తెలుగురాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేజోన్ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07050 ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 07న శనివారం తిరుపతి నుంచి బయల్దేరుతుందని వీటితోపాటు, వికారాబాద్ నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్07051 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు వికారాబాద్ నుంచి ఈ నెల 08 ఆదివారం, కాకినాడ టౌన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07057 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 09న సోమవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07058 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10మంగళవారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07070 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 11న బుధవారం, వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 గురువారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07071 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న శుక్రవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07073 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 14 శనివారం, హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07083 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ నెల 12న గురువారం, తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07084 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 13న శుక్రవారం, హైదరాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07085 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న శనివారం, నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07086 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న, ఆదివారం, తిరుపతి నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07079 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 15న, ఆదివారం వికారాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07080 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న సోమవారం, నర్సాపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07081 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17న మంగళవారం, కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07082 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న బుధవారాల్లో నిర్ణీత వేళల్లో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ రైళ్లకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సౌకర్యం కల్పించామన్నారు.

## సమాచారశాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**విజయవాడ,జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుగుతాయి.ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డి కేకును కోశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు విశేష ప్రచారంకలిగించేందుకు శాఖా సిబ్బంది విశేషంగా కృషి చేయాలన్నారు.ప్రధానంగా ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన నవరత్నాలు కార్యక్రమాలను పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వీటి గురించి ప్రజలకు వివరంగా తెలియాలన్నారు. సూర్యచంద్రరావు, టి,కస్తూరి, సదారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొత్తగా ఏర్పాటు చేసిన గేటు

## వైకుంఠ ఏకాదశికి క్యూలైన్లలో మార్పులు, చేర్పులు

**శ్రీకాళహస్తి,జనవరి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా క్యూలైన్లలో మార్పులు, చేర్పులు చేపట్టారు.ఆదివారం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా వచ్చిన భక్తులు ఎదుర్కొన్న సమస్యలు పరిశీలించిన ఇఓ వికెసాగర్ బాబు సోమవారం వైకుంఠ ఏకాదశికి పలుమార్పులు చేపట్టారు.ఈ నేపథ్యంలో ఆలయంలో చోటు చేసుకుంటున్న అధికారులపై దాడులు దళారుల దందాలకు సంబంధించి దేవాదాయశాఖ నుంచి అందిన సమాచారం మేరకు ఆలయంలోని క్యూలైన్లలో పలు మార్పులు చేర్పులు చేపట్టారు.ఈ నేపధ్యంలో గతంలో రూ.200ల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసినవారు. రూ.1500ల పూజలు జరుపుకున్న వారితో పాటు రూ.2500ల టిక్కట్లు, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు అభిషేకం టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు నుంచి ప్రవేశించే వారు.అయితే దీని వల్ల నిజమైన దర్శనం టిక్కెట్లు కొనుగోలుచేసిన వారి కన్నా దళారుల దందా పెచ్చుపెరిగింది. ప్రశ్నించిన సిబ్బందిపై దళారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ వాస్తవాలను పరిశీలించిన ఇఓ వికెసాగర్‌బాబు పలు మార్పులు చేర్పులు చేసారు. గతంలో ఒకే ద్వారం గుండా ప్రవేశించే టిక్కెట్లుకు సంబందించి పలు మార్పులు చేపట్టారు. ఇక మీదట రూ.200 టిక్కెట్లు కొనుగోలు చేసినవారు రూ.1500 పూజలు జరిపించుకున్న వారు ఒకే గేటు ద్వారా అనుమతిస్తారు.ఇక రూ.2500ల టిక్కెట్లు, 5వేల రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లు, అభిషేకాల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు ఒకే గేటు ద్వారా సరాసరి అనుమతిస్తారు. ఈ మార్పులు చేర్పులు సంస్కరణలకు నిదర్శనమని చెబుతున్నారు.

# టిడిపి అధికారంలోకి రావటం ఖాయం

## నిలిచిన పథకాలను మళ్లీ పునరుద్ధరిస్తాం

## దేశంలోనే నెంబర్1 అవినీతిపరుడు జగన్‌రెడ్డి

## గుంటూరు సభలో చంద్రబాబు

**గుంటూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన 2022 ఏడాది మొత్తం రాష్ట్రంలో విధ్వంసాలు, విద్వేషాలతో సాగిందని, అంతేకాకుండా జగన్ పాలనలో ఇవి జరుగుతూనే ఉన్నాయని తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. 2023లో ప్రజల కష్టాలు తొలగిపోయి, పేదలకు మంచి భరోసా కల్పించే ఏడాది కావాలి అని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ నేతృత్వంలో చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ సభలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పేదల కోసం తొలుత ఆలోచించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆరే అని అన్నారు.. పెత్తందారీ రాజకీయాలున్న రోజుల్లో పేదల కోసం ఆయన తెదేపా ను స్థాపించారన్నారు.. నాడు బియ్యంతో భోజనం అనేది గగనంగా ఉండేదని, ఎన్టీఆర్ వచ్చిన తర్వాత రూ.2కే కిలో బియ్యం ఇచ్చి పరిస్థితిని మార్చారని అన్నారు.. ఆ తర్వాతే దేశంలో ఆహార భద్రత వచ్చిందన్నారు.. ప్రతి ఒక్కరికీ తిండి, బట్ట, ఇల్లు ఉండాలని రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చింది ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీనే అన్నారు.. పేదలకు దేశంలో మొదటిసారి పక్కా ఇళ్లు ఇచ్చిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. చేనేతలకు న్యాయం చేయటానికి పేదలకు దుస్తులు ఇవ్వటానికి నాడు చీరదోతి కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. కాగా నేడు 30వేల మంది పేదలకు నేడు ఎన్టీఆర్ జనతా వస్త్రాలు ఇవ్వటాన్ని అభినందిస్తున్నానని అన్నారు. 2014లో తెదేపా వచ్చిన తర్వాత సంక్రాంతి కానుక ఇచ్చామన్నారు.. రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక ఇచ్చామన్నారు. ఇపుడు సంక్రాంతి కానుక పేరుతో ఉయ్యూరు ఫౌండేషన్ ద్వారా ఒక కిట్ ఇవ్వటం మంచి పరిణామం అన్నారు.. చాలా మంది డబ్బు సంపాదిస్తారని, ఆ డబ్బు పేదలకు ఖర్చుపెట్టే శ్రీనివాసన లాంటి వారిని మనం అభినందించాలన్నారు. ఉయ్యూరు ఫౌండేషన్ నుంచి ఇప్పటికే గుంటూరు, హిందూపూర్‌ల్లో అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నారని అన్నారు.. కాగా నూతన సంవత్సరం ప్రారంభం రోజున 30 వేల మందికి సంక్రాంతి కిట్ అందజేస్తున్నట్టు తెలిపారు. తెదేపా ఎపుడూ పేదల పక్షమే అని, 2014లో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలు చేయటం జరిగిందన్నార. నాడు 54 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామని, ఇంట్లోఎంత మంది లబ్ది దారులు ఉంటే అంత మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. కాగా ప్రస్తుతం రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వం రకరకాల కొర్రీలు పెడుతోందని విమర్శించారు. ఇంటికి ఒకటే పెన్షన్ అంటోందని అన్నారు. నాడు అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు రూ.15 ఖర్చుతో మూడు పూటలా పేదల కడుపునింపుకునే సౌకర్యం ఉండదని,నేడు అన్నా క్యాంటీన్లను ఎందుకు మూసివేశారని ఆయన ప్రశ్నించారు.. దీనిపై సిఎం జగన్ సమాధానం చెప్పాలని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్నదానం ప్రారంభించింది ఎన్టీఆరే అన్నారు. కాగా ఇవాళ లక్షల మందికి అక్కడ అన్నదానం జరుగుతోందని అన్నారు. పేదలంతా పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే నాడు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తోఫా ఇవ్వటం జరిగిందన్నారు. కాగా నేడు సిఎం జగన్ వీటన్నింటినీ నిలిపివేశాడన్నారు.. తెదేపా అధికారంలోకి వచ్చి ఉంటే మొదటి రోజే పెన్షన్ రూ.3000 అయ్యేదన్నారు.. పేద మహిళల పెన్షన్లు కూడ ఈ ప్రభుత్వం తొలగించేస్తోందన్నారు.. తెదేపా అధికారంలోకి రావటం ఖాయం అన్నారు. నిలిచిపోయిన పథకాలను తిరిగి ఇవ్వటం ఖాయం అన్నారు. 300 యూనిట్ల కరెంట్ వాడుతున్నారనో,,, ఇంట్లో ఇంకొకరికి పెన్షన్ ఉందనో ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తొలగించటం సరికాదన్నారు.. పేదల పథకాలపై పెత్తందారీ ఆలోచనలు మంచి పద్ధతి కాదన్నారు. పేద విద్యార్థులు బాగా చదువుకుంటే డబ్బులు సంపాదించవచ్చని, అందుకే విదేశీ విద్య పథకం తెచ్చానన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కూడ తెచ్చామన్నారు. ఇపుడు అన్నీ రద్దుచేశారని అన్నారు. బిసిలకు చెందిన ఆదరణ పథకం రద్దయ్యిందని, దళితులకు చెందిన 27 పథకాలు రద్దుచేశారని అన్నారు. ముస్లింలకు పెళ్లి పీటల మీదనే పెళ్లికానుక అందజేసేవాళ్లమని, కానీ ఇపుడు 10వ తరగతి చదవకపోతే దుల్హన్ పథకం రద్దుచేశారన్నారు. నా జీవితం పేదలకు అంకితమని, వారిని పైకి తెచ్చేందుకునే నేను ఉంది అన్నారు. జగన్ రెడ్డికి పాలన చేతకాదని, రాష్ట్రం జగన్ పాలనలో తిరోగమనంలోకి పోతోందన్నారు. జగన్‌ను నమ్ముకుంటే పేదలకుగానీ, రాష్ట్రానికి గానీ ఎటువంటి లాభమూ ఉండదన్నారు.

సంపద సృష్టిస్తే ఆ సంపద ప్రజలకు పంచటానికి ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వం ఒక పెద్ద అవినీతి ప్రభుత్వమని, దేశంలో నెంబర్1 అవినీతి పరుడు జగన్‌మోహనరెడ్డి అన్నారు. రూ.373 కోట్ల ఆస్తి జగన్ రెడ్డికి ఉందని, దేశంలో అందరి సిఎంల సందద రూ.317 కోట్లు అని అన్నారు. జగన్ ఒక అవినీతి చక్రవర్తి అని అన్నారు. పేదల సంపద దోచుకున్న జగన్ పేదల గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు. ఇసుక మొత్తం దోపిడీ, మద్యం మొత్తం దోపిడీ. ఈ ప్రభుత్వమే పెద్ద దోపిడీ ప్రభుత్వమన్నారు. మేం కట్టిన టిడ్కో ఇళ్లను పేదలకు ఇచ్చిఉంటే పేదలకు ఒక ఆస్తిగా ఉండేదన్నారు. నాడే జన్మభూమి కార్యక్రమం నిర్వహించామని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిచేయటం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తం గా ఉన్న ఎన్నారైలు రాష్ట్రానికి రావాలని రాష్ట్రాని కాపాడుకుందా మన్నారు. మీ ఆశీస్సులు కావాలని పేదవర్గాలను కోరుతున్నానని, ఎన్టీఆర్ కలలుగన్న పేదరికం లేని సమాజాన్ని నిర్మిద్దామని చంద్రబాబుపిలుపు నిచ్చారు.



ఆదివారం గుంటూరు వికాస్‌నగర్‌లో జరిగిన సభలో కానుకలు పంపిణీ చేస్తున్న చంద్రబాబు

# ఆంగ్ల సంవత్సరాదికి కిట కిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, జనవరి 1 ప్రభాతవార్త:** గతంలో ఆంగ్ల సంవత్సరాది అంటే అదో పండగ. ఆలయాల్లో హంగామా! ప్రత్యేక ఏర్పాట్లు, అలంకారాలు, ఇసుకేస్తే రాలనంత రద్దీ. మూడేళ్ళుగా ప్రభుత్వం తెలుగుసంవత్సరాది సం దర్భంగానే సంబరాలు, ఆర్భాటాలు ఉండాని ఆంగ్ల సంవత్సరాది హంగామాలకు స్వస్తి చెప్పాలని జిఓ జారి చేసింది. దాంతో అంగ్ల సంవత్సరాది వేడుకలకు బ్రేక్ పడింది. రెండేళ్ళు కరోనా కట్టడితో అంతంత మాత్రంగా వచ్చిన జనం ఈ ఏడాది మళ్ళీ విజృంభించారు. అంతేకాక ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆలయం కిట కిటలాడింది. మారుతున్న కాలం. గత మూడేళ్ళ నుంచి మన సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నారు. సంప్రదాయాలు,సంస్కృ వేదికలు దేవాలయాలు. అక్కడ నుంచి మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో దేవాదాయశాఖ ఆంగ్ల సంవత్సరాదికి అలంకారాలు,అర్భాటాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. దాంతో ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో చక్కగా దేవుళ్ళను దర్శించుకుం టున్నారు.గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఏర్పాట్లు అయితే భారీ సంఖ్యలో చేపట్టారు.కానీ భక్తులే కరువయ్యారు.

**ఆర్భాటాలకు దూరం: సుదర్శనంతో..** ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఆదివారం పట్టణానికి చెందిన భక్తులకే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తజనానికి సుదర్శనం,సత్వర దర్శనం కల్పించిన దేవస్థానం భక్తుల ప్రశంసలందుకున్నారు.దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆంగ్ల సంవత్సరాది సంవ్సతరాల సందర్భంగా ప్రత్యేకత సంతరించుకుంటుంది. భక్తులు వేలాది మంది తరలి వచ్చారు. వారికి సదుపాయాలు కల్పించటంలో అధికారులు నిమగ్నమౌతున్నారు. వేలాది మంది భక్తులు వచ్చినా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు ఇక్కడి వాతావరణాన్ని బట్టి మూడు రోజులుగా ముందుజాగ్రత్తగా ఏర్పాట్లు చేపట్టారు.దాంతో వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం లభించింది. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడు దర్శనం చేసుకున్న తరువాత ఉచిత ప్రసాదం అందించారు. అంతేకాక ఇక్కడ ఏర్పాట్లుచాలా చక్కగా ఉందని ప్రశంసించారు. గతానుభవంతో ఇఓ వికె సాగర్‌బాబు, ఇంజనీర్లు చక్కటి ప్రణాళిక రూపొందించారు. అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఉచిత ప్రసాదాలతో పాటు మంచినీటి సరఫరాచేశారు.భద్రతలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు అదరహో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వచ్చే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన వచ్చే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయాలనే అంశం ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ట్రయల్‌రన్‌గా నిర్వహించటం ఆనవాయితి. ఉదయం నుంచి స్థానిక భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆర్భాటాలకు స్వస్తి చెప్పటంతో ఎంతో చక్కగా దర్శించుకున్నారు. ఇక దర స్నానానికి చక్కటి ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు ఓ క్యూ, విఐపిలకు మరో క్యూ, వివిఐపిలకు ఇంకొక క్యూ ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. సామాన్యభక్తులకు జనరల్ క్యూను ఏర్పాటు చేశారు. ఒక సారి క్యూలైన్లో ప్రవేశించిన తరువాత బయటకు వచ్చే వీలు లేకుండా అలాగే గేట్లు వద్ద తాళాలు తగిలించి ఎవ్వరిని అక్కడ కాపలా



ఉంచలేదు.దాంతో వచ్చిన భక్తులు క్యూలైన్లలో వెళ్ళి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆధికారులు ముందుగా నిర్ణయించుకు న్నట్లే ఇక గర్భగుడి వద్ద విఐపిలకు లఘుదర్శనం,వచ్చిన భక్తులకు సత్వర దర్శనం అనుమతించారు.దాంతో వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సంతృప్తిగా దర్శనం చేసుకున్నారు.అంతేకాక వేకువ జామున ఆలయం తెరచి నప్పటి నుంచి భక్తులకు ఉచిత ప్రసాదాల్ని అందించారు. నిత్యాన్నదాన అన్న ప్రసాదంలో వేల మందికి అవకాశం కల్పించారు. ఉదయం నుంచి నిరాటంకంగా భోజన వసతి కల్పించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేందుకు ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్‌ఇన్స్ పెక్టర్లు,అధికారులు హరియాదవ్, సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు రాజు, ఇఓ సిసి హరిలు పర్యవేక్షించారు.

**సాయిబాబా సన్నిధిలో..** పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన షిరిడిసాయిబాబ ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాను ప్రత్యేక పూలతో అలకరించారు. ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో అలంకరణ చేయడంతో ఆకట్టుకుంది. అలాగే చెన్నై రోడ్డులోని సాయిబాబ గుడి నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకొన్నారు. తేరు వీధిలో వెలసియున్న షణ్ముఖస్వామి ఆలయం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎంతో మంది భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు.

2-1Pg4 :Layout 1 1/2/23 11:54 PM Page 1



వార్త

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు
కనుక, అతనే అధికంగా
నేర్చుకుంటాడు.
- లాబ్ సాంగ్‌రపా

# అమెరికాపై బాంబ్‌సైక్లోన్ ముప్పేటదాడి!


ప్రపంచదేశాలకు దిశానిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు స్వదేశంలోనే అతలాకుతలం అయింది. అమెరికా చరిత్రలోనే ఎన్నడూలేనంత ఉధృతస్థాయిలో మంచు తుపాను సుమారు 13 రాష్ట్రాలప్రజలను అతలాకుతలం చేసింది. కెనడానుంచి ఈ తుపాను దక్షిణం వైపున ఉన్న రియోగ్రాండ్ వరకూ తనప్రతాపం చూపిస్తోంది. తుపాను కారణంగా కరెంటులేక అనేకమంది తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఇప్పటివరకూ 61మంది ఈ తుపాను తీవ్రతకు బలయిపోయినట్లు తేలింది. క్రిస్మస్ సంబరాలు సైతం చేసుకోలేని స్థితికి ఈప్రాంతాల ప్రజలు చేరుకున్నారు. సుమారు 18 లక్షలకుపైగా కుటుంబాలు విద్యుత్ సరఫరా లేక, రోడ్లపైకి మంచు గుట్టలు గుట్టలుగా పేరుకునిపోయి ఇళ్లనుంచి బయటకు రాలేనిపరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా 16వేలకుపైగా విమానాలు రద్దయ్యాయి. గత వారం రోజులుగా అమెరికాను కుదిపేస్తున్న అతిపెద్ద ప్రకృతి బీభత్సం అంటే ఈ బాంబ్‌సైక్లోన్ అనే చెప్పాలి. కెనడా, అమెరికా ఈ రెండుదేశాల్లోను ఇపుడు అతిపెద్ద మంచుతుపానుకు కొన్ని ప్రాంతాలే పూర్తిగా మంచుతో కప్పేసి మంచు ఎడారిగా మారిపోయాయి. వాతావరణ మార్పులకు లోనయి అత్యంత తీవ్రస్థాయి శీతలపవనాలు వీచే ఈ బాంబ్‌సైక్లోన్ ఇపుడు వాతావరణ ఒత్తిడికి తగినట్లుగా దిశమార్చుకుంటుంది. అత్యంత వేగంగా చుట్టుముట్టే బాంబ్ సైక్లోన్ పరిసర దేశాలపైనా ప్రభావం చూపిస్తుంది. రానురాను ఈ మంచుతుపాన్లు కాస్తా పెను ఉప్పెనగా మారుతుంటాయి. భారీఎత్తున మంచు పేరుకునిపోవడంతోపాటు విద్యుత్ షాక్‌లు, విమానసర్వీసులు రద్దు, రైళ్లరాకపోకలు నిలిచిపోతుంటాయి. రహదారుల పైకి మంచుగుట్టలుగా పేరుకుపోవడంతో తరచూ రోడ్డుప్రమాదాలకు సైతం హేతువవుతుంటుంది. ప్రస్తుతం అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను 12 రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది. కొలరాడో, ఇల్లినాయిస్, కన్సాస్, కెంటకీ, మిచిగాన్, మిస్సోరి, నెబ్రాస్కా, న్యూయార్క్, ఓహియో, ఒక్లహామా, టెన్నెస్సీ, విస్కాన్సిన్ రాష్ట్రాలు ఈ మంచు తుపానుకు నిలువెల్లా వణికిపోతున్నాయి. మంచుప్రభావంతో సమీపంలోప్రాంతాలు సైతం కంటికి కనిపించని ఘోరదృశ్యాలు ఉన్నాయి. సుమారు 18 లక్షల కుటుంబాలు విద్యుత్ సరఫరాలేక నిత్యజీవనం కూడా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో గడుపుతున్నారు. అంతర్జాతీయ సంస్థ సర్వేలననుసరించి చూస్తే కెనడా, అమెరికాల్లో సుమారు 250 మందివరకూ చనిపోగా లక్షలాది కుటుంబాలు విద్యుత్‌లేక అంధకారంలో గడుపుతున్నట్లు తేలింది. ఇపుడు కేవలం అమెరికాకే పరిమితం కాకుండా ఈ మంచుతుపాను కెనడా, ఆంటోరియో, క్యూబెక్ ప్రాంతాలను కూడా చుట్టుముట్టింది. వేలాది కుటుంబాలకు విద్యుత్‌లేక అల్లాడిపోయాయి. బ్రిటిష్ కొలంబియా నుంచి న్యూఫౌండ్‌ల్యాండ్‌వరకూ గట్టకట్టే చలివాతావరణంలో ప్రజలు కొనసాగుతున్నారు. మైనస్ 50 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అమెరికాలోని మిన్నెసోటా, లోవా, విస్కాన్సిన్, మిచిగాన్ ప్రాంతాల్లో ప్రజలకు నిత్యం ఇదేపరిస్థితి ఎదురవుతోంది. ఓహియో ప్రాంతంలో అయితే సుమారు 50 కార్లు ఈ మంచు దుప్పటిలో చిక్కుకునిపోయి నడిచేందుకు సైతం వీలులేకుండాపోయాయి. న్యూయార్క్ పరిసరాల్లో వాహనాల్లోనే 500 మందికిపైగా మంచు ప్రభావానికి చిక్కుకుపోయినట్లు తేలింది. 56 గంటల తర్వాతనే వారిని రక్షించగలిగారు. బ్యాటరీ కార్ల సాయంతోను, మంచును తొలగించేందుకు వినియోగించే హీటింగ్ వాహనాలసాయంతో రోడ్లను చదునుచేస్తున్నా ప్రజలకు ఈ అగచాట్లు ఇంకె న్నాళ్లోనని భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్ హీటర్లు, ఎలక్ట్రిక్ స్టౌలు వంటి వాటిని అతి తక్కువగా మాత్రమే వినియోగించాలని, సుదీర్ఘ విద్యుత్ కోతలకు సిద్ధం కావాలని కూడా ఈ రాష్ట్రాల ప్రజలను హెచ్చరిస్తూ అన్నింటికంటే ముఖ్యంగా అమెరికా, కెనడా వంటి అభివృద్ధిచెందిన అగ్రరాజ్యాల్లో ప్రజలు కొత్త సంవత్సర వేడుకలు, క్రిస్మస్ సంబరాలను అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ఈ మంచుతుపాను ప్రభావంతో ఇపుడు ఏ కుటుంబంలోనూ ఆ పరిస్థితి కనిపించడంలేదు. రెండు దేశాల్లోను సుమారు 16వేలకుపైగా విమానాలు ఎయిర్ పోర్టులకే పరిమితం అయిపోయాయి. మరికొన్ని రోజుల పాటు ఈ తుపాను ప్రభావం కొనసాగుతుందని హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అందుకు సంబంధించిన జాగ్రత్తలు, సూచనలు కూడా జారీచేస్తోంది. ప్రాణాపాయకర స్థితికి ఈ మంచుతుపాను చేరుస్తోందని, జంతు సంపద సైతం మంచుతుపాను ధాటికి నేలకొరుగుతున్నట్లు ప్రభుత్వ శాఖల నిపుణులు చెబుతున్నారు. అమెరికాలోని 13 రాష్ట్రాలతోపాటు మెక్సికో సరిహద్దుప్రాంతాలు, కెనడా సరిహద్దు ప్రాంతాలకు అంటే సుమారు మూడువేల కిలోమీటర్లపరిధిలో కొనసాగుతున్న ప్రకృతి బీభత్సాన్ని ఏ ప్రభుత్వం కూడా ఏమీచేయలేని ఉద్వేగస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు అమెరికాను కుదిపేస్తున్న ఈ మంచు తుపాను బైడెన్ ప్రభుత్వానికి సవాల్‌గా నిలుస్తోంది. ఏ సహాయకార్యక్రమం చేపట్టాల్సి ఉన్నా కూడా ముందు ఈ బాంబ్‌సైక్లోన్ శాంతిస్తే తప్ప సహాయ కార్యాచరణ చేపట్టే వీలులేదు. ప్రపంచదేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాకు ఇప్పుడు ఈ మంచుతుపాను పెనుసమస్యగా మారింది. అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన అమెరికాలో మూడోవంతు జనాభాకు మించి ఈ తుఫాను ప్రభావానికి లోనయ్యారు. కనీసం నిత్యావసరాలకు సైతం బయటకు వెళ్లలేని పరిస్థితిని ఎదుర్కొంటున్న ఈ రాష్ట్రాల్లో తక్షణ నివాసయోగ్యత కల్పించని పక్షంలో మరింతగా మరణాలు చోటుచేసుకుంటాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

> చెడు నుంచి మంచికైనా సరే
> అసౌకర్యం కలిగించకుండా మార్పు
> సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

> మనిషి విలువ అతని మాటలను బట్టి,
> చేతలను బట్టి కాక, అతను జీవితంలో
> ఎలా మారుతున్నాడనే దాని మీదనే
> ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

# మద్యపాన విషవలయంలో యువత!

**నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ, విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ, విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సిందే.ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటును ప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధిజీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషిచేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి.**

నీలం సంపత్

తొంభై సంవత్సరాల బ్రిటిష్ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో ఆరు లక్షల 32వేల మంది భారతీయుల ప్రాణాలు బలిదానాలకు కారణం బ్రిటిష్ పాలకులైతే, కేవలం గతేడాదిలో ఒక్క సంవత్సరంలోనే 20 లక్షల మంది భారతీయుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడానికి కారణం విదేశీ పాలకుల దాడులు కాదు. కేవలం మద్యపాన దురలవాటే కావడం. అందుకు దానిని పెంచిపోషిస్తున్న మన పాలకుల నిర్లక్ష్యంతోపాటు ప్రజల ఆత్మహత్యాసదృశ్య చర్యలు కూడానని చెప్పక తప్పదు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఓ సామాజిక సేవాసంస్థ చేసిన అధ్యయనం ప్రకారం 15పై వయస్సుగల యువతలో పల్లెలూ, పట్టణాలనే తేడాలేకుండా 90శాతం మంది మద్యపాన వ్యసన ఉక్కుకౌగిలిలో చిక్కి విలవిల్లాడుతున్నారని తేలిన వైనం ఆందోళన కలిగిస్తోంది. తాటి చెట్లున్న చోట కల్లు తాగడంతో మొదలయ్యే మద్యపాన అలవాటు తర్వాత బీర్ వాడకానికి తెరదీసి, తదనంతరం మెల్లిగా బ్రాండీ, విస్కీలకు చేరువై, అది కూడా సరిపోక గంజాయి దమ్ము కొట్టేలా ప్రేరేపించి, చివరకుడ్రగ్స్ వాడకంవైపు ఈ రాష్ట్ర యువతను మళ్లించే ప్రమాదం ముంచుకొస్తుందని బుద్ధిజీవులనుకుంటున్నారు. ఇక కుటుంబ సంస్కృతిలో భాగంగా నిరుపేద కుటుంబాల నుండి కోటీశ్వరుల కుటుంబాల వరకు వారివారి ఇళ్లల్లో జరిగే అన్ని పండుగలతోపాటు పెళ్లిళ్లూ, పేరంటాలకు సంబంధించిన విందుల్లో మద్యాన్ని తప్పనిసరి పానీయంగా సమకూర్చాల్సిరావడం ఒక రకంగా ఓ సామాజిక కట్టుబాటుగా మారడం దురదృష్టకరం. దీనికితోడు మద్యం సేవించే ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునే క్రమంలో లిక్కర్‌కు ఏర్పడుతున్న డిమాండ్ నేపథ్యంలో కోట్లాది రూపాయలను లాభాలుగా సంపాదించుకునే వీలుండడంతోపాటు ఎన్నికలలో గెలవడానికి మద్యం అత్యవసరమైనందున అధికార ప్రతిపక్షమనే తేడా లేకుండా రాజకీయ నాయకులు, వారి బంధువులు మద్యం వ్యాపారులుగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఇటీవలే పత్రికల్లో పతాక శీర్షికలకెక్కిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు ఉదాహరణగా చెప్పకతప్పదు. మద్యపాన అలవాటు ఓ సామాజిక రుగ్మతగా మారి అవి సేవిస్తున్న వారిని అనారోగ్య ఊబిలోకి తోసివారి ప్రాణాలను హరించడమే కాకుండా వారి కుటుంబాల ఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేసే మహమ్మారిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని గమనించి దశాబ్దాల క్రితమే మహారాష్ట్రలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ప్రారంభించిన మద్యపాన నిషేధ ఉద్యమం ర్యాలేగావ్ సిద్ధిని మద్యపాన రహిత ప్రాంతంగా మార్చగలిగింది. ఆ ఉద్యమ స్ఫూర్తితో అనేక మంది సంఘ సేవకులు, సామాజిక కార్యకర్తలు మద్యపాన నిషేధ ఉద్యమాన్ని ముందుండి నడిపించే ప్రయత్నం చేయడం గమనార్హం. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దూబగుంట రోశమ్మ లాంటి మహిళా నేతల నేతృత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ఆనాడు పాక్షిక మద్యపాన నిషేధానికి దారి తీసినా ప్రభుత్వ చిత్తశుద్ధిలోపం ఫలితంగా అది సంపూర్ణ మద్య నిషేధంవైపు సాగక మళ్లీ మద్యాన్ని ప్రభుత్వమే తెలుగు వారుణీ వాహిని పేరుతో ప్లాస్టిక్ సాచెట్లలో ప్రభుత్వ సారాయి దుకాణాల ద్వారా పంపిణీ చేసేస్థాయికి తీసుకెళ్లడంశోచనీయం. దీనికి ప్రభుత్వాలు పదేపదే చెబుతున్నకారణాలు రెండు. ఒకటి ప్రజల్లోమద్యం సేవించే అలవాటును మార్చడం చాలాకష్టం. ఒకవేళ ప్రభుత్వం మద్యాన్ని నిషేధిస్తే దానికలవాటైన ప్రజలుఅధిక సంఖ్య లో కల్తీ మద్యానికలవాటై తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాద ముందనే వాదన. రెండు మద్యంద్వారా వచ్చే ఆదాయం లేకపోతే ప్రభుత్వం ఆర్థిక వనరుల లేమితో కొట్టుమిట్టాడుతూ ప్రజా సంక్షేమ కార్య



క్రమాలను చేపట్టలేని దుస్థితికి నెట్టివేయబడే ప్రమాదముందనే వాదన. ఈ వాదనలు ఇలాఉంటే ఎన్నికల రాజకీయాలలో నాయకుల గెలుపు ఓటములను ప్రభావితం చేసే శక్తి మద్యాని కున్న నేపథ్యంలోనేమో ప్రభుత్వాలు మద్యపాన నిషేధంపై మొగ్గు చూపడం లేదనే ప్రజాభిప్రాయం ఎంతోప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం వినూత్న ఎక్సైజ్ విధానాలతో రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం మద్యాన్ని ఏరులుగా పారిస్తుండడం గమనార్హం. ఫలితంగా ప్రభుత్వాలే ప్రజాపంపిణీ వ్యవస్థను మించిన పకడ్బందీఏర్పాట్లలో భాగంగా అర్ధరాత్రివరకు మద్యం దుకాణాలను తెరచి ఉంచడంతో పాటు వినియోగదారుల సౌకర్యార్థం పర్మిట్ రూమ్‌ల సదుపాయాలను కల్పిస్తుండడం కొసమెరుపు. వీటికితోడు ఊరూరా, వాడవాడా మద్యపాన వ్యసనపరులకు ఇరవైనాలుగు గంటలు మద్యాన్ని అందించడానికి బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నపాత్ర అగ్నికి ఆజ్యంపోస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. భారత రాజ్యాంగం సాక్షిగా ఈ దేశ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించే పర్యావరణ సృష్టిలో భాగంగా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తూ వారిని రోగాల కుంపటిగా మారుస్తున్న వివిధరకాల మద్యాల ఉత్పత్తి పంపిణీలను ఎప్పటి కప్పుడు నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాని ఆచరణలో దీనికిభిన్నంగా ప్రభుత్వాలు మద్యం ఉత్పత్తులు, అమ్మకాల ద్వారా వస్తున్న రాబడులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడం కోసం తానే ఓ వ్యాపారిగామారి సంబంధిత ప్రభుత్వశాఖ అధికారులకునెలసరి అమ్మకాల కోటాలను నిర్ణయించి బలవంతంగా ప్రజలతో మద్యం తాగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు మద్యపాన అలవాటు కుటుంబ ఆరోగ్యవ్యవస్థపై చేస్తున్న కర్కశ దాడితో కేన్సర్, కాలేయ వ్యాధులబారిన పడి అనారోగ్యంతో అర్ధాంతరంగా మృత్యువాతపడుతున్నారు. దానికితోడు అతి భయంకర రోగాలతో జీవన్మరణ పోరాటం చేస్తున్న తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోవడానికి తమ కుటుంబ ఆర్థిక వ్యవ స్థలను అప్పులకుప్పగా మార్చుకుంటున్న వైనం ఆందోళన కలిగి స్తోంది. నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న గృహహింస తోపాటు మెజారిటీ హేయమైన నేరాలకు, హత్యలకే కాదు మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కూడా మూలం మద్యపాన అలవాటేనని సత్యం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. అనారోగ్యాలతో, అకాల మరణాలతో మానవజాతి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్న మద్య పాన దురలవాటును ఓ భయంకరమైన సామాజిక దురాచారంగా భావిస్తూ పౌర సమాజమే సదరు అలవాటుకు దూరంగా ఉండేలా తమతమ కుటుంబాలను మానసికంగా సిద్ధం చేయాలి. మద్యం అలవాటుకు బానిసలైన తాగుబోతులను డీ అడిక్షన్ సెంటర్లద్వారా ట్రీట్ చేయాలి. నిన్నటికి నిన్న ఈ దేశ కేంద్రమంత్రి ఎంతో నిజాయితీగా మద్యపాన వ్యసనంతో యుక్తవయస్సులోనే ప్రాణాలను కోల్పోయిన తన కుమారుడి ఉదంతాన్ని వివరిస్తూ తాగుబోతులకు ఏ తల్లిదండ్రులు కూడా తమ కూతుళ్లనిచ్చి వివాహం చేయరాదని, వారు అర్ధాయుష్కులని చెప్పినవైనం, గుండెల్ని పిండేసేదేననిచెప్పక తప్పదు. మద్యపాన దురలవాటు దుష్ఫలితాలను తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉగ్గుపాలతోనే అలవర్చాలి. దానితోపాటు పాఠ్య ప్రణాళికతో సైతం ఆ మహమ్మారి సృష్టిస్తున్నఘోరకలికి సంబంధించిన ఉదంతాలను చేర్చివిద్యార్థులను చైతన్యపరచాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు నిర్వర్తించాల్సిందే. నేడుసమాజంలో జరిగే అన్ని పండగలూ, విందుల్లో మద్యపానాన్ని సేవించడమే ఓ గొప్ప సాంప్రదాయమనే వర్తమానస్థితి నుండి మద్యపానం లేకుండానే పండుగలనూ, విందులనూ ఉత్సవాలనూ జరుపుకోవడమే గొప్ప సాంప్రదాయమనే స్థితికి ఈ సమాజ వైఖరిని మార్చాల్సినబాధ్యత పౌర సమాజం తీసుకోవాల్సిందే. ప్రభుత్వాలు మద్యంద్వారా వచ్చేరాబడి స్థానంలో ప్రత్యామ్నాయ రాబడి మార్గాలను ఎంపిక చేసుకోవాలే తప్ప రాబడివనరుల సేకరణకోసం మద్యపాన అలవాటునుప్రజల్లో పెంచిపోషిస్తూ వారిని బలిపశువులుగా మార్చి అల్పాయుష్కులుగా మృత్యువు ఒడిలోకి నెట్టివేయరాదనే బుద్ధి జీవుల అభిప్రాయాన్ని పాలకులూ, ప్రజలు ఆదరించి మద్యపాన రహిత ఆదర్శసమాజ నిర్మాణం కోసం కృషి చేస్తారో లేదో కాలమే తేల్చి చెప్పాలి. ●

# సామాజిక శాస్త్రపరిశోధనలకు గ్రంథాలయాలు కీలకం

డాక్టర్ రాధికా రాణి

గ్రంథాలయం అనేది ఒక విషయ, విజ్ఞాన భాండాగారం. బాల్యదశలో బాల గ్రంథాలయం, పాఠశాల గ్రంథాలయం, కళాశాల గ్రంథాలయం ఇలా మొదలుకొని గ్రామ, మండల, జిల్లా, మునిసిపల్, రీజినల్ స్టేట్ గ్రంథాలయాలు వివిధ స్థాయిలో, వివిధ రూపాల్లో చదువరులకు జ్ఞానభిక్షను ప్రసాదిస్తూనే ఉన్నాయి. ఇతర విద్యారంగాల్లో గ్రంథాలయాల పాత్ర ఎంత ముఖ్యమైనదో విశ్వవిద్యాలయాల్లో కూడా గ్రంథాలయం పాత్ర కూడా అంతకంటే ముఖ్యమైనది. ముఖ్యంగా పరిశోధనలో లైబ్రరీ పాత్ర అత్యంత కీలకమైనది. పరిశోధకుడు తాను పరిశోధించే అంశంపై విస్తృతంగా సమాచారం సేకరించి, లోతుగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. అందుకోసం ప్రతి పరిశోధకులు విధిగా గ్రంథాలయాలను సందర్శించవలసి ఉంటుంది. ముఖ్యంగా విశ్వవిద్యాలయ గ్రంథాలయాల్లో సాధారణంగా పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్‌లు, వ్యాససూచీలు, గ్రంథపట్టికలు, బిబిలోగ్రఫి ఇండెక్స్‌లు, ఎన్సైక్లోపీడియాలు, డిక్షనరీలు, ఆడియో, వీడియోలు, మైక్రోఫిలింలు, తాళపత్ర గ్రంథాలు, రాతప్రతులు, ప్రభుత్వ రికార్డులు, జీవోలు, ప్రాచీన చారిత్రక మ్యాపులు అరుదైన, పురాతన గ్రంథాలు. రాజకీయ నేతల, ప్రముఖుల డైరీలు, ఉత్తరాలు మొదలైన వెలకట్టలేని వనరులను వివిధ రూపాలలో కలిగి ఉంటాయి. లైబ్రరీలు విద్యార్థులు నేర్చుకోవడానికి, పరిశోధన కోసం అద్భుతమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిశ్శబ్దంతో తగిన వసతులతో కూడిన ప్రశాంతమైన స్థలాన్ని అందిస్తాయి. పరిశోధకుడికి అవసరమైన సమాచారాన్ని గుర్తించడంలో విద్యార్థులకు సహాయపడేందుకు తగినఉన్నత విద్యార్హతలు, నైపుణ్యం కలిగిన లైబ్రేరియన్, ఇతర సిబ్బందిని గ్రంథాలయాలు కలిగి ఉంటాయి. నిజానికి ఒక్క సమర్థుడైన అధునాతన కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లలో శిక్షణపొందిన లైబ్రేరియన్ వందమంది అధ్యాపకులకు సమానం. అతని సహాయ సహకారాలు లేనిదే పరిశోధకుని 'పరిశోధనా అంశం' ఒక్క అడుగు కూడా ముందుకు సాగదు. ఒక నూతన పరిశోధక విద్యార్థి తన పరిశోధనా శీర్షికను తీసుకుని విశాలమైన పుస్తకాల అరణ్యంలోకి ప్రవేశిస్తాడు. ఎటుచూసినా పుస్తకాలే పుస్తకాలు. మాగజైన్‌లు, జర్నల్స్, ఎటువెళ్లాలో, పుస్తకాలను ఎలా వెతకాలో, ఏసమాచారం ఎక్కడ దొరుకుతుందో తెలియని ఒక అయోమయ స్థితిని ఎదుర్కొంటాడు. అప్పుడే పరిశోధనకు సంబంధించిన సమాచార సేకరణకు లైబ్రేరియన్ అవసరం ఏర్పడుతుంది. నేడు మారుతున్న శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా చాలా లైబ్రరీలు క్రమబద్ధమైన డిజిటలైజ్డ్ సమాచారాన్ని కలిగి ఉంటున్నాయి. ఆధునిక గ్రంథాలయాలు నూతన సమాచారాన్ని, పుస్తకాలు మొదలైన వాటికి డిజిటల్ యాక్సెస్‌ను అందిస్తున్నాయి. ప్రస్తుత సమాచార యుగంలో వాటి ప్రాముఖ్యతను మరువలేం. ఇటీవలి పరిశోధనలో ఎలక్ట్రానిక్, డిజిటల్ సేవలు లైబ్రరీ తనవిద్యార్థులకు అందించే అత్యంత ముఖ్యమైన సేవగా భావించాలి. డిజిటల్ లైబ్రరీ అనేది ఒక కొత్త ట్రెండ్. దీని సహాయంతో విద్యార్థులు, పరిశోధకులు తాము ఉన్నచోటు నుంచే ఏదైనా సమాచారాన్ని శోధించే సౌలభ్యాన్ని కలిగివుంది. మరింత ప్రభావవంతంగా ఉండటానికి విద్యార్థులకు ఇతర పరిశోధన సంబంధిత సాంకేతిక శిక్షణ, గ్రంథాలయ సాఫ్ట్‌వేర్ల మద్దతు సేవలను అందించాల్సిన అవసరం ఏర్పడింది. నూతన పరిశోధక విద్యార్థి, పరిశోధనను ప్రారంభించడానికి అత్యంతసాధారణ మార్గంస్థానిక లైబ్రరీ లేదా ఆన్‌లైన్ లైబ్రరీ డేటాబేస్, విధి, విధానాలు, రిఫరెన్స్‌రూమ్, కార్డ్ కేటలాగ్, పీరియాడికల్స్, ఇన్ఫర్మేషన్ డెస్క్ గురించి తెలుసుకోవాలి. ఈ విధంగా గ్రంథాలయాలు పిజిస్థాయి విద్యార్థులకు పరిశోధక విద్యార్థులకు, ప్రొఫెసర్లకు విద్యాబోధనలోనూ, పరిశోధనా వ్యాసాలు రాయడానికి, సిద్ధాంత గ్రంథాలు రూపొందించడానికి కావలసిన సమాచార సేవలను అందిస్తుంది. ●

# చైనా కొంప ముంచిన కొవిడ్ మహమ్మారి!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమ్యూనిస్టు దేశం చైనాను కొవిడ్-19 కొత్త వేరియంట్ బి.ఎఫ్.7 అతలాకుతలం చేస్తోంది. సరిగ్గా మూడేళ్ల క్రితం చైనాలోని హువాన్ వైరాలజీల్యాబ్‌నుంచి వెలువడి ప్రపంచం మొత్తాన్ని వణికించి, అపార ప్రాణనష్టం కలిగించి ప్రజాజీవనం పూర్తిగా అస్తవ్యస్తం కాగా ఏదో మేరకోలుకుంటున్న ప్రస్తుతం సందర్భంలో ఆ మహమ్మారి తిరిగి చైనా ప్రజల్ని వణికిస్తోంది. రాజధాని బీజింగ్, వాణిజ్యరాజధాని షాంఘై ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలు, చిన్న పట్టణాలు, గ్రామాలు మొత్తం దేశమంతా కొవిడ్ మహమ్మారి కబంధహస్తాల్లో, దాని కోరల్లో చిక్కుకొని ప్రజలు విలవిల్లాడుతున్నారు. బాధితుల వ్యధలు, కష్టాలు వర్ణనాతీతం. వాస్తవాల్ని, సమాచారాన్ని, మరణాల సంఖ్యను చైనా పాలకులు దాచిపెడుతున్నారని, అబద్ధాలాడుతున్నారని అక్కడి ప్రజలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం అదే అభిప్రాయంతో ఉంది. మొన్నటివరకు జీరో కొవిడ్ విధానం పేర అసమర్థ పద్ధతులు అనుసరించడంవల్ల ప్రజల జీవనం నిస్సారమైనవేళ తెల్లకాగితాలతో తెలుపు విప్లవం ప్రకటించిన విషయం విదితమే. జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించడం, ప్రభావవంతమైన టీకాలు ప్రజలందరికి ఇవ్వకపోవడం కారణంగా కొవిడ్ మహమ్మారి తాజాగా తిరగబెట్టి విలయతాండవం సృష్టిస్తోంది. కోట్ల మంది ప్రజలు దానిబారిన పడుతున్నారు. వేలమంది మరణిస్తున్నారు. చైనాలో తయారైన టీకా ఇచ్చినా పనిచేయలేదని, అది పసలేనిదని అక్కడి ప్రజలే విమర్శిస్తున్నారు. దాంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి కొరవడగా కొవిడ్ తన ప్రతాపం చూపుతోంది. పంజా విసురుతోంది. కోరలు చాస్తోంది. ప్రజల్ని కబళిస్తోంది. ఈ భయంకర బీభత్సపరిస్థితులు ఎక్కడికి దారితీస్తాయో? ఎవరూ ఊహించలేని పరిస్థితి. చైనాలోనే కాదు ప్రపంచం మొత్తం ఇప్పుడు ఉత్కంఠతో ఆందోళనలో ఉంది. ఆ వైరస్ ఎప్పుడు ఎక్కడికి విస్తరించి, విజృంభించి, విలయతాండవం సృష్టిస్తుందోనన్న ఉద్విగ్నస్థితిలో ఉన్నారు. 2020 సంవత్సరం నాటిపరిస్థితులను, ఆనాటి బీభత్స వాతావరణాన్ని, దృశ్యాల్ని తలచుకుంటే చాలా మంది భయవిహ్వలురవుతున్నారు. అలాంటి పరిస్థితి పునరావృతం అవుతుందా? అన్న బెంగ, విచారం, భయం చాలా మందిలో కనిపిస్తోంది. కేవలం ఒక వారం రోజుల వ్యవధిలోనే చైనాలో మొత్తం పరిస్థితి తారుమారైంది. దాంతో అధ్యక్షుడు జిన్‌పింగ్‌పై ప్రజలు ఆక్రోషం ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు. పదవికి రాజీనామా చేయాలని బలమైన డిమాండ్ వినిపిస్తోంది. గత ఏడు దశాబ్దాల కమ్యూనిస్టు పరిపాలన చరిత్రలో ఇలాంటి తీవ్రప్రజానిరసన, ఆగ్రహం, డిమాండ్ గతంలో ఎప్పుడూలేదు. అసలు కమ్యూనిస్టుపార్టీ వద్దనే కీలక మాట సైతం అంతే బలంగా ప్రతిధ్వనిస్తోంది. ఈ నియంతృత్వం, రాక్షస, దాపరికాల పాలనతమకొద్దని, స్వేచ్ఛగా, వాక్ స్వాతంత్ర్యం గల వాతావరణం, పౌరులకు హక్కులు, గౌరవంగల ప్రజాస్వామ్య వ్యవస్థకావాలని, ప్రపంచంలో ఎక్కువ దేశాల్లోని ప్రజలు స్వేచ్ఛ



గా, సర్వస్వతంత్రులుగా జీవిస్తుంటే తామెందుకు ఇలా బానిస జీవితాలు గడపాలని పాలకులను నిలదీస్తున్నారు. నియంతృత్వ పాలనలోని దోషాలు, తప్పులు, అసమర్థతను పాలకులు చాపకింద కు తోసేసి అంతా సవ్యంగా, సజావుగా ఉందని, డాబు ప్రదర్శించే ద్వంద్వవైఖరిని వారు నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నారు. మిగతా ప్రపంచంతోపాటు తాము ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాగాలులు పీలుస్తామని తెగేసి చెబుతున్నారు. మొన్నటి 'తెలుపు విప్లవం' దశాబ్దాల క్రితపు తియాన్మన్ స్క్వేర్ తిరుగుబాటుకు ఈ ఆగ్రహం, ఆందోళన పరాకాష్ఠగా, శిఖరాయమానంగా కనిపిస్తోంది. ఇప్పటికే దేశవృద్ధి రేటు మందగించింది. చాలా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎగుమతులు తగ్గాయి. అశాంతి అంతటా వ్యాపిస్తోంది. చివరికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలోకి ఈ అసంతృప్తి విస్తరిస్తే పరిస్థితి ఏమిటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది. ఇటీవలనే జిన్‌పింగ్ ముచ్చటగా మూడవసారి దేశాధ్యక్షుడయ్యారు. చైనా ఛైర్మన్ మావోకన్నా తానే శక్తిమంతమైన నాయకుడినన్న భావన కొంతకాలం ప్రజల్లో కలిగించగలిగినప్పటికీ ఇప్పుడు పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. కొవిడ్ మహమ్మారి ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మిగతా ఎన్నో సమస్యల్ని మొండిగా దాటవేసినా, కమ్యూనిజం శైలిలో ఖండించినా, ఈ ఉత్పాతాన్ని మాత్రం అరికట్టే నైపుణ్యం, విద్యను ఆ 'ఇజం' అందించలేకపోయింది. దాంతో ఆయన పరిస్థితి ఎప్పుడూ లేనంత సున్నితంగా మారింది. అమెరికా, భారత్ నుంచి ప్రభావశీలమైన కొవిడ్ టీకాలను అందుకోవడానికి జిన్‌పింగ్ మొండిగా తిరస్కరిస్తూ స్వదేశీ తయారీ టీకాపై ఆధారపడటంతో అది అంతగా పనిచేయడంలేదు. ప్రభావం చూపడంలేదు. పరిస్థితి చేయిదాటినా జిన్‌పింగ్ వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. దాంతో ప్రజల్లో మరింత ఆగ్రహజ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ఓవైపు మహమ్మారితో పోరాటం, మరోవైపు పాలకులతోప్రజలు ఘర్షణ పడుతున్నారు. అటు హాంకాంగ్, ఇటు తైవాన్ ప్రజల అసంతృప్తిని నిరసనల్ని, ఆందోళనల్ని, ఉక్కుపాదంతో అణచివేసిన జిన్‌పింగ్ అదే తరహాలో తన వారిని అదుపు చేయగలనని ఇంత కాలం భావించారు. కాని ఇప్పుడు ఆ తిరుగుబాటుస్వభావం, అసంతృప్తి జ్వాలలు, ఆగ్రహకీలలు కమ్యూనిస్టు వ్యవస్థనే ప్రశ్నించడం ప్రారంభం కావడంతో పునాదులు కదులుతున్న భావన తొలిసారి కలుగుతోంది. ప్రజాశక్తి ముందు ఏశక్తి నిలవదని విశ్వసించే ఇంత కాలం ప్రచారం చేసిన పాలకులు ఇప్పుడు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి అచేతనావస్థలోకి జారుకున్నట్టు కనిపిస్తోంది. ప్రజాగ్రహం కారణంగా జీరో కొవిడ్ ఆంక్షల్ని సడలించినప్పుడే ప్రజలపై పాలకులపట్టు సడలినవైనం స్పష్టమైంది. అయితే వర్తమానప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, కొత్తరాజకీయ భావాలకు ఆహ్వానం పలకడం, తోటి సమాజాలతో సమానంగా ఊపిరి పీల్చుకోవాలన్న ఆకాంక్ష, కోరిక ప్రజల్లో బలంగా బయల్దేరడం ఏవిధంగాచూసినా శుభపరిణామం. దశాబ్దాలతరబడి కమ్యూనిస్టు నియంతృత్వం, కట్టడి, కలలు, వికసించకుండా ఆంక్షలు విధించే వైనం, జాక్‌మా లాంటి ఆధునిక వ్యాపార, వాణిజ్యవేత్తల నోళ్లు మూయించి, కొందరిని అదృశ్యం చేయడం, యూగర్స్‌లాంటి మైనార్టీలపై దశాబ్దాలుగా సాగుతున్న దమనకాండ, టిబెట్‌పై దౌర్జన్యం, దలైలామాను వేధించడం, తైవాన్‌ను బలవంతంగా కలిపేసుకుంటానని రంకెలు వేయడం, హాంకాంగ్‌లో ఇచ్చిన మాటతప్పి ఆధిపత్యం చెలాయించడం అంతిమంగా ప్రపంచాన్ని చాపలాచుట్టేయాలని అప్పుల పన్నాగంపన్ని ఆయా దేశాల్లో సైనిక స్థావరాలు ఏర్పాటు చేసి బెదిరించడంతో చివరికి జిన్‌పింగ్ పాపం ఇలా పండిందా? అని అనిపిస్తోంది. అంతిమంగా ఎవరు గెలుస్తారు? ఇది మిలియన్ డాలర్ల ప్రశ్న. ●

# ప్రజావాక్కు



## అరిగోసపడుతున్న సర్పంచులు

రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో సర్పంచులు సకాలంలో బిల్లులు రాక అరిగోసపడుతూ ఉన్నారు. నెలల తరబడి చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలు అయి వారికి ఉన్న వ్యవసాయ భూములు, బంగారం లాంటివి అమ్ముకుంటూ మనో వేదనకు గురి అవుతూ ఉన్నారు. ఆయా గ్రామ పంచాయతీ ఖాతాలలో కేంద్ర నిధులు ఖాళీ కావడంతో ఆందోళన చెందుతూ ఉన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా వారి ఖాతాల్లోకి వెళ్లగా వారికి తెలవకుండా వారి ప్రమేయం లేకుండానే ప్రభుత్వం ఇతర ఖర్చులకు వాడిందని తెలుస్తోంది. ఆయా గ్రామపంచాయతీఅభివృద్ధికోసం అభివృద్ధి పనులు చేయించి ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా కేంద్ర డబ్బులు కూడా వాడడంతో సర్పంచులు భగ్గుమంటూ ఉన్నారు. వారి ఖాతాలోఉన్న డబ్బులుతీయకుండా డిజిటల్‌కీలను మండల అధికారుల దగ్గర ఉంచడంతో ఆ నిధులు దారి మళ్లుతూ ఉన్నాయనే ఆరోపణలు వినవస్తూ ఉన్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## దయనీయ స్థితిలో గల్ఫ్‌కార్మికులు

తెలుగు రాష్ట్రాల నుండి లక్షల సంఖ్యలో జీవనోపాధి కొరకు గల్ఫ్ దేశాలకువలస వెళ్లిపనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అయితేవారిబతుకులుచితికిపోతూ, అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని ఇటీవల సెంటర్ ఫర్ గవర్నెన్స్ అనే ఒక అంతర్జాతీయ సంస్థ అధ్యయన నివేదికలో తేల్చి చెప్పి, తక్షణం వారి జీవన స్థితిగతులను మెరుగుపరచాలని భారత ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసింది. పనిఒత్తిడి, వీసామోసాలు, వాతావరణంఅనుకూలించకపోవడం, తక్కువ జీతాలకు వెట్టిచాకిరి, సంవత్సరాల తరబడి కుటుంబాలను కలుసుకునే అవకాశం లేనందున కలిగే సామాజిక ఒత్తిడి, ఆయా దేశాలలో నానాటికీ ఎక్కువ అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలుసమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికారపార్టీ ఎమ్మెల్యేలుప్రజలకు మొహం చూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## టెట్ నిర్వహించాలి

తెలంగాణ ప్రభుత్వం చాలావరకు ప్రభుత్వ ఉద్యోగాల గురించి నోటిఫికేషన్లు ఇస్తున్న తరుణంలో అలాగే డిఎస్సీ, గురుకుల టీచర్ పోస్టులు రాయాలంటే తప్పనిసరిగా టెట్ అవసరం. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం జూన్ 12న టెట్ నిర్వహించింది. టెట్ సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కాబట్టి టెట్ నిర్వహించి ఆరు నెలలు అవుతుంది. టెట్ అర్హత సాధించలేని వారు చాలా మంది ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం తెలంగాణలోమళ్లీటెట్‌నిర్వహించాలి. తెలుగువారికోసం పేపర్3, తెలుగు సబ్జెక్టు నిర్వహించాలి. తెలుగు పండిట్ చేసినవాళ్లు సంబంధం లేకుండా సోషల్‌స్టడీస్ రాయాల్సి ఉంటుంది. కావున దీన్ని దృష్టిలోపెట్టుకొని తెలుగువారి కోసం 60 మార్కులతో కూడిన తెలుగు సబ్జెక్టు, 30 మార్కులు సైకాలజీ, ఇంగ్లీష్ 30 మార్కులు, తెలుగు 30మార్కులు. పెట్టి నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్ధిపేట

## వలంటీర్ల వేతనాలు ప్రభుత్వం ఎందుకివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్లుగా పనిచేస్తున్న వారందరూ పార్టీ కార్యకర్తలేననీ, వారంతా రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అన్ని విధాలా కృషి చేయాలని మంత్రులు సమావేశాలు పెట్టి మరీ హెచ్చరిస్తున్నారు. నిజమే, వారంతా పార్టీ కార్యకర్తలే. అందులో ఎటువంటి సందేహంలేదు. అయితే వారిలక్ష్యం వైకాపా విజయమే అయితే వారి వేతనాలు ప్రభుత్వం ఎందుకు ఇవ్వాలి? ఇప్పటికేవారు పూర్తిగా వైకాపాకు అన్నివిధాలా సేవలు అందిస్తున్నారు. వారివేతనాలు ప్రభుత్వం ఇవ్వడం సబబుకాదు. ప్రజలు పన్నులు చెల్లిస్తున్నది పార్టీ కార్యకర్తలకు వేతనాలు ఇవ్వడానికి కాదు. వలంటీర్ల వేతనాలు వైకాపా పార్టీనే చెల్లించాలి. రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు వెంటనే ప్రభుత్వాన్ని ఆదేశించాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## జాబ్ క్యాలెండర్ ఎక్కడ?

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతియేటా జనవరి ఒకటిన ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపాపార్టీ ఇప్పటికీ నాలుగు జనవరిలు వచ్చినా ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయకపోవడం విచారకరం. ఎంతో మంది యువత నోటిఫి కేషన్లు ఎప్పుడు వెలువడతాయా అని ఎదురు చూస్తూ కాలం గడిచిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి గత మూడున్నరేళ్లుగా పెట్టుబడులు రాక పరిశ్రమల స్థాపనలో వెనుకబడ్డాం. దేశవ్యాప్తంగా ఐటి ఎగుమతుల్లో చివరిస్థానాల్లో రాష్ట్రం నిలవడం బాధాకరం.

-పద్మనాభుని మణిదీప్, ఊటుకూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బొకేలకు బదులుగా పెన్నులు, పుస్తకాలు

## తన పిలుపునకు స్పందించిన వారికి మంత్రి సబిత ధన్యవాదాలు



**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో తనను కలవడానికి వచ్చే వారు బొకేలు, శాలువాలకు బదులుగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఇవ్వాలని సూచించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునకు స్పందించిన నాయకులు ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా మంత్రిని కలిసి నోట్‌బుక్స్‌ను అందించారు. తన పిలుపు మేరకు తనను కలవడానికి వచ్చిన వారు నోట్‌బుక్స్ ఇచ్చి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనను కలవడానికి వచ్చిన వారు తీసుకొచ్చిన నోట్‌బుక్స్ పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇకపై కూడా ప్రతి ఒక్కరూ ఇదే విధానాన్ని పాటించాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు, అంగన్‌వాడీ పిల్లలకు అవసరమయ్యే వాటిని ఇవ్వటం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని .. తనతనోపాటు ఎవరి కలిసిన ఇదేవిధంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. తనకు అందించిన నోట్‌బుక్స్‌ను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తామని మంత్రి తెలిపారు.

# కొత్త సంవత్సరం వేళ భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

## కుటుంబసమేతంగా వెళ్లి మొక్కులు తీర్చుకున్న నేతలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 1:** కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే పోటెత్తారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ ప్రజలు,నేతలు కుటుంబ సమేతంగా ఆలయాలకు వెళ్లి తమ మొక్కులు తీర్చకున్నారు. హైదరాబాద్ పాతబస్తీ చార్మినార్ వద్ద శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారిని గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్‌లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆదర్శనగర్‌లోని బిర్లా మందిర్‌కు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. పంజాగుట్టలోని సాయిబాబా ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు భక్తులతో కలిసి కేక్ కట్ చేశారు. మాసబ్‌ట్యాంక్ వద్ద పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో నిర్వహించిన వేడుకలకు డిజిపి అంజనీకుమార్ హాజరయ్యారు. గుడిమల్కాపూర్‌లోని వీరభద్ర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి ఆలయం వద్ద దివ్యాంగులకు వీల్‌చైర్స్,బెడ్‌షీట్స్, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వృద్ధులకు కర్రలు అందజేశారు.

### ఉదయం నుంచే పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు ఉదయం నుంచే పోటెత్తారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లలో బారులు తీరారు. భక్తుల రద్దీతో కొండపైన బస్ బే, కల్యాణ కట్ట, పుష్కరిణి,ఆలయ ఘాట్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### ఘనంగా తెప్పోత్సవం

భద్రాద్రి రామయ్య సన్నిధిలో భక్తుల రద్దీ పెరిగింది. నూతన సంవత్సరంతో పాటు.... ముక్కోటి ఏకదాశి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం గోదావరి నదిలో తెప్పోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఓరుగల్లు వాసులు ఇలవేల్పు దైవం శ్రీ భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబ సమేతంగా వచ్చి మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. వికారాబాద్ జిల్లా అనంతగిరి పద్మస్వామి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు పోటెత్తారు. అనంతగిరి అటవీ ప్రాంత పరిసరాలన్నీ భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో శ్రీరాధా గోవర్ధనదారి ఇస్కాన్ ఆలయంలో ధనుర్మాస వేడుకలు వైభవంగా జరిగాయి. హనుమకొండలోని పలు ప్రాంతాల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు వేసిన రంగ వల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. వేకువ జాము నుంచే అందమైన ముగ్గులు వేయడంలో మునిగిపోయారు. పరకాల పట్టణానికి చెందిన ఎల్లంకి శోభారాణి స్నేహితులతో కలిసి చరిత్రను వివరించే విధంగా వేసిన ముగ్గురు కనువిందు చేశాయి.

# యుపి కేంద్రంగా నిరుద్యోగులకు వల ఉపాధికల్పనపేరిట కోట్లు కొల్లగొట్టిన టెక్కీలు

## ఐదురాష్ట్రాల్లో 50వేలమందిని బురిడీకొట్టిన ఆలిఘర్‌సంస్థ

**భువనేశ్వర్,జనవరి 1:** ఉత్తరప్రదేశ్ కేంద్రంగా నిరుద్యోగులకు వలవేసి ఉద్యోగాలిప్పిస్తామని ప్రకటనలిస్తూ వారినుంచి కోట్లాదిరూపాయలు కొల్లగొట్టిన విద్యారంగ మోసాన్ని ఒడిశా ఆర్థికనేరాల విభాగం పోలీసులు కట్టడిచేసారు. సుమారు 50వేలమందికిపైగా నిరుద్యోగులు వీరి మాయలోపడి సొమ్ములుపోగొట్టుకున్నారు. వీరి మాయలో ఐదురాష్ట్రాల అభ్యర్థులుపడిపోయారు. గుజరాత్; కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు వేలాదిగా వీరిమాయలోపడి సొమ్ములు పోగొట్టుకున్నట్లు ఆర్థికనేరాలవిభాగం ఐజి జైనారాయణ్ పంకజ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆలీఘర్ కేంద్రంగా ఈ కుంభకోణం నడిచింది. ప్రాథమికంగా జాఫర్ అహ్మద్ (25) అనే యువకుడిని పోలీసులు అరెస్టుచేసారు. యుపిలోని ఆలిఘర్ పట్టణంలోని సివిల్‌లైన్స్‌లో ఈ యువకుడు ఉంటున్నాడు. బిటెక్ చదివిన జాఫర్ ఈ కుంభకోణంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచాడు. ఆలిఘర్‌లోని స్థానిక కోర్టులో ఆతడిని అరెస్టుచేసి ట్రాన్సిట్‌రిమాండ్ తీసుకున్నట్లు ఐజి తెలిపారు. భువనేశ్వర్‌కు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. యుపిలోని ఆలిఘర్‌పోలీసులు ఇచ్చిన సహకారం మరువలేనిదని ఆయన ఈసందర్భంగా తెలిపారు. కోట్లాదిరూపాయలే ఈ కుంభకోణంలో మోసగాళ్లు రాబట్టినట్లు తేలింది. అత్యధికంగా టెక్నాలజీ సామర్థ్యం ఉన్న ఇంజనీర్లు యుపినుంచి ఈ కుంభకోణం నడిపారు. అందులోనూ వెబ్‌సైట్ డెవలపర్లలో నిపుణులైనవారు నడిపించినట్లు తేలింది. వీరికి 50 మంది కాల్‌సెంటర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ ఉద్యోగకలు నెలకు 15 వేల రూపాయలు చెల్లించారని, జమాల్‌పూర్, ఆలిఘర్‌ప్రాంతాలనుంచే వీరిని నియమించారు. అంతేకాకుండా వెయ్యికిపైగా నకిలీసిమ్‌కార్డులు, 530 హ్యాండ్‌సెట్లు, మొబైల్‌ఫోన్లను ఈ కుంభకోణానికి వినియోగించినట్లు ఒడిశా ఐజి తెలిపారు. వీరు అత్యంత తెలివైన వారుకావడంతోపోలీసుల ప్రతి కదలికను కూడా పసిగట్టేవారని ఆయన అన్నారు. వాట్సాప్ వాయిస్‌కాల్స్‌ను ఫేక్‌సిమ్‌కార్డులు వినియోగించి చేసేవారు. కాలర్ గుర్తింపు అవకాశం లేకుండా వారి సిమ్ నెంబర్లను కేవలం స్కీంపేరుతో నమోదుచేసేవారు. ఎవరైనా ట్రూకాలర్‌లో చెక్‌చేస్తే ఆస్కీమ్‌పేరు మాత్రమే వస్తుంది. అంతేకాకుండా వారి పర్సనల్ మొబైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోను వినియోగించేవారుకాదు. సుమారు 100కుపైగా బ్యాంకు ఖాతాలను నిర్వహించారు. జనసేవా కేంద్రాలనుంచి క్యూఆర్‌కోడ్‌సాయంతో వాటిని విత్‌డ్రాచేసుకునేవారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌ను తలపించే తరహాలోనే వెబ్‌సైట్‌ను అభివృద్ధిచేసి ప్రభుత్వ ఉపాధి ప్రకటనలు ఇచ్చినట్లుగా ప్రకటనలు జారీచేసారు. ప్రత్యేకించి ఆరోగ్యశాఖ, నైపుణ్యాభివృద్ధి విభాగాలే లక్ష్యంగా ఈప్రకటనలు ఉండేవి. ప్రధానమంత్రి స్కీమ్స్ పేరిట నిరుద్యోగులను భారీగా వలవేసి వారినుంచి సొమ్ములు గుంజారు. అంతేకాకుండా స్థానిక దినపత్రికల్లో కూడా వీరు బోగస్ గుర్తింపు పత్రాలు సాయంతో ఉద్యోగప్రకటనలు జారీచేసేవారు. కేవలం వాట్సాప్‌కాల్ లేదా ఇతర గుర్తించలేని వ్యవస్థలను వినియోగించి బ్యాంకు ఖాతాలు ఏర్పాటుచేసుకుని సొమ్ములు కేవలం క్యూఆర్‌కోడ్‌సాయంతోమాత్రమే విత్‌డ్రాచేసేవారు. అభ్యర్థులనుంచి రిజిస్ట్రేషన్‌కోసం, ఇంటర్వ్యూలు, శిక్షణ ఇతరత్రా పేరిట మూడువేలనుంచి 50 వేలరూపాయలవరకూ వసూలుచేసేవారు. రిజిస్టరుచేసుకున్నవారు, ఉద్యోగార్థులను మాత్రమే వారిని ఎంపికచేసుకునేవారు. మరింతగా నమ్మకం కలిగించేందుకుగాను వారుకేవలం తమ అధికారిక వెబ్‌సైట్‌నుంచే సంప్రదింపులుచేయాలని ఉద్యోగార్థులను ఒత్తిడిచేసేవారని ఒడిశా ఆర్థికనేరాలవిభాగం ఐజి వివరించారు.

# నుమాయిష్‌తో హైదరాబాద్‌కు ఎంతో గుర్తింపు

● మంత్రులతో కలిసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (గోషామహల్), జనవరి 1, ప్రభాతవార్త:** ప్రతియేటా ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ద్వారా దేశంలోనే హైదరాబాద్ నగరానికి ఎంతో గుర్తింపు వస్తుందని ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, సొసైటీ అధ్యక్షుడు టి.హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన 82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సొసైటీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలనచేసి ఎగ్జిబిషన్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతియేటా కలిసికట్టుగా అఖిల భారత ప్రదర్శన చేయడం పట్ల వారిని ప్రత్యేక అభినందించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులను అమ్మకాలు చేయడం ద్వారా సొసైటీకి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతోమంది వ్యాపారులు ఇక్కడి వస్తారన్నారు. 30వేల మంది విద్యార్థినులకు ఈ సొసైటీ ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. 45 రోజులపాటు ఉపాధి లభిస్తుందన్నారు. నుమాయిష్‌తో వచ్చే ఆదాయంతో పాఠశాల, కళాశాల విద్యాసంస్థలను నడవడం గొప్ప విషయమన్నారు. 10 వేల మంది సొసైటీ ద్వారా ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. కరోనాను దృష్టిలో పెట్టుకుని హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హోం శాఖ మంత్రి మహముద్‌అలీ మాట్లాడుతూ ప్రతియేటా జనవరిలో జరిగే ఎగ్జిబిషన్ ద్వారా అన్ని కులాలు, మతాలకు చెందిన బడా వ్యాపారులను, చిరు వ్యాపారుల వరకు ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి కూడా ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. 45 రోజులపాటు ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ స్థలం విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలిపారు.

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ నుమాయిష్ అంటే చిన్నప్పటి నుంచి ఎంతో అనుభూతి కలుగుతుందన్నారు. 45రోజులపాటు జరిగే ఎగ్జిబిషన్‌లో రకరకాల వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి సాయినాథ్ దివాకర్‌శాస్త్రి, ఉపాధ్యక్షులు అశ్విన్‌మార్గం, వనం సురేందర్, బి.పాపయ్య చక్రవర్తి, అశ్వాక్‌హైదర్, డాక్టర్ ఎస్. రాజేందర్, బి.ప్రభాశంకర్,ఎన్.రాజేశ్వర్,హరినాథ్‌రెడ్డి, ధీరజ్‌కుమార్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. కాగా చుక్‌బుక్ రైల్‌లో మంత్రులు, సొసైటీ ప్రతినిధులు ఎగ్జి బిషన్‌ను చుట్టిముట్టి వచ్చారు. మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్ సందర్శకులతో కీటకీటలాడింది.




82వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు తదితరులు

# వాణిజ్య సిలిండర్ల ధరలు రూ.25 పెంపు

## తక్షణమే ధరల పెంపు అమల్లోకి

**న్యూఢిల్లీ, జనవరి 1:** ప్రభుత్వరంగంలోని ఆయిల్ మార్కెటింగ్‌కంపెనీలు ఆదివారం వాణిజ్య సిలిండర్లధరలను రూ.25 పెంచాయి. తక్షణమే ఈ పెంపు అమలులోకి వస్తుందని ప్రకటించాయి. కొత్తసంవత్సరం కానుకగా వాణిజ్యసంస్థలకు గ్యాస్ కంపెనీలు ఝలక్ ఇచ్చాయి. ఈపెంపుతో 19 కిలోల వాణిజ్యసిలిండర్‌ధర ఢిల్లీలో 1769 రూపాయలు, ముంబయిలో 1721 రూపాయలు, కోల్‌కత్తాలో 1870 రూపాయలు, చెన్నైలో 1971 రూపాయలుగా ఉంది. వంటగ్యాస్ సిలిండర్లపరంగా ధరల్లో ఎలాంటి మార్పులులేవని ప్రకటించాయి. ఆయిల్‌మార్కెటింగ్‌కంపెనీలు దేశీయంగా వంటగ్యాస్ సిలిండర్లధరలను చివరిసారిగా 2022 జులైలో పెంచాయి. గత ఏడాది నాలుగుసార్లు ధరలను పెంచాయి. మొదటిసారిగా కొత్తసంవత్సరంలో ఆదివారం పెంచాయి. గత ఏడాది మార్చిలో 50 రూపాయలు, తదనంతరం మరో 50 రూపాయలు, మేనెలలో 3.50 రూపాయలు పెంచాయి. చివరిగా గత ఏడాదిజులైలో 50 రూపాయలు పెంచాయి. దీనితో ఇపుడు వంటగ్యాస్ 14 కిలోల సిండర్ 1100 రూపాయలు దాటేసింది. అలాగే సబ్సిడీరూపంలో ప్రభుత్వం ఖాతాలకు జమచేసే మొత్తంకూడా రానురాను చిన్నబోతోంది. దశలవారీగా మొత్తం రాయితీలు సబ్సిడీలు ఎత్తివేసేదిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు ఈధరల పెంపు స్పష్టంచేస్తోంది.



# తెలంగాణ గవర్నర్ ప్రజాదర్బార్‌కు అధికారులు డుమ్మా!

## రాజ్‌భవన్‌లో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:** రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆదివారంనాడు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో గవర్నర్ కేక్ కట్ చేసి తెలంగాణ సమాజాన్ని ఉద్దేశించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం అందరికీ సంతోషాన్ని ఇవ్వాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సకల సౌకర్యాలు కలగాలని గవర్నర్ ఆకాంక్షించారు. గతేడాది కరోనా అనేక రకాల ఏదు అనుభవాలను మిగిల్చిందని అన్నారు. ఈ కరోనా వల్ల చైనా సురక్షితంగా లేదని... కానీ మనం మాత్రం చాలా సురక్షితంగా ఉన్నామన్నారు. కరోనా కాలంలోనూ అందరం సంతోషంగా ఉన్నామంటే అది కేవలం మనం తీసుకున్న జాగ్రత్తలు వల్లేనని గుర్తు చేశారు. మన దేశం ఉపాధి,ఆర్థిక రంగంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో 81 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తుందని గవర్నర్ తెలిపారు. ఆకలితో ఎవ్వరూ ఇబ్బంది పడొద్దన్నారు. కేవలం వ్యాక్సినేషన్ మెడిసిన్స్ ద్వారానే 45 లక్షల మందిని కోవిడ్ కాలంలో బ్రతికించుకున్నామని మెడికల్ మ్యాగ్జిన్ ప్రకటించిందని చెప్పారు. కరోనాపై కేంద్ర ప్రభుత్వ చొరవలను ఐక్య రాజ్య సమితి కూడా ప్రశంసించిందని గవర్నర్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకున్న అనేక రకాల చర్యల వల్లే కరోనా పూర్తిగా అదుపులోకి వచ్చిందని గవర్నర్ వివరించారు. రాష్ట్రంలో కేంద్ర సహకారం వల్లే కరోనా తగ్గుముఖం పట్టిందని గవర్నర్ తమిళిసై తెలిపారు. కేంద్రం సకాలంలో టీకాలు ఇవ్వడం వల్లే కరోనా కట్టడి అయిందని పేర్కొన్నారు. కరోనా కట్టడిలో టిఎస్ సర్కార్ చేసిన అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు ప్రజలు పాల్గొన్నారు. కాగా, నూతన సంవత్సర వేడుకలకు మంత్రులు, ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎవ్వరూ హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాజ్‌భవన్,ప్రగతి భవన్ మధ్య దూరం మరింత పెరుగుతోంది. రాజ్‌భవన్‌లో ప్రజా దర్బార్‌కు అధికారులు డుమ్మా కొట్టారు. న్యూఇయర్ వేళ రాజ్‌భవన్‌లో మంత్రులు,ఎమ్మెల్యేలు కనిపించలేదు.

# సెమీఫైనల్స్‌కు పార్టీలు రెడీ! కొత్త యేడాదిలో ఎనిమిది అసెంబ్లీలకు పోలింగ్

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశంలో ఈ ఏడాదిజరిగే తొమ్మిదిరాష్ట్రాల ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమిఫైనల్స్‌అని చెప్పుకోవచ్చు. ఈ ఎన్నికలతో దేశంలో రాజకీయ పరిణామాలు కూడా శరవేగంగా మారిపోతాయని స్పష్టం అవుతోంది. ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ ఇప్పటికే భారత్‌జోడో యాత్రతో తన కేడర్‌ను ఉత్తేజపరుస్తోంది. జనాకర్షణలో కీలకంగా మారింది. పలువురు సెలబ్రిటీలు, ప్రముఖులుసైతం రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. అదేవిధంగా బిజెపి కూడా ఇపుడు అభివృద్ధి అజెండాతో ముందుకుపోతోంది. ప్రతిష్ఠాత్మకమైన జి20 దేశాల కూటమి సదస్సును భారత్‌లో నిర్వహిస్తున్న విధానంపైనా విస్తృత ప్రచారంచేస్తూ పలుదేశాలను ఆకర్షించి పెట్టుబడులపరంగా మరింత ముందుకు పోవచ్చన్న అంచనాతో ఉంది. అదే కీలకప్రచారంతో ఉపాధికల్పన, నిరుద్యోగం కట్టడి, ధరల అదుపు వంటి అంశాలపై పనిచేస్తోంది. ఇక ఈ కొత్త ఏడాదిలో దక్షిణాదిన కీలకమైన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్,ఛత్తీస్‌ఘర్, తెలంగాణ రాష్ట్రాలు ఈ ఏడాది ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటే ఈశాన్యంలోని నాగాలాండ్, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు కూడా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. ఈ రాష్ట్రాలకు ఫిబ్రవరి మార్చినెలల్లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మార్చినెలలోని వేరువేరు తేదీల్లో ఈ ఈ అసెంబ్లీల కాలపరిమితి ముగుస్తోంది. త్రిపురలో బిజెపి ప్రభుత్వం, నాగాలాండ్‌లో నేషనల్ డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్‌పార్టీ అధికారంలో ఉంది. అలాగే మేఘాలయలో జాతీయ పార్టీగా నేషనల్ పీపుల్స్ పార్టీ ఏకైక జాతీయ పార్టీగా గుర్తింపుపొందింది. మేఘాలయలో ప్రస్తుతం అధికారంలో ఉంది. ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన సమాచారం మేరకు ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తారు.

ఆ తర్వాత కర్ణాటకలో ఎన్నికలు జరుగుతాయి. 224 మంది సభ్యుల కర్ణాటక అసెంబ్లీ కాలపరిమితి మేనెల 24 తేదీతో ముగుస్తుంది. బిజెపి పాలిత రాష్ట్రంలో కొత్త అసెంబ్లీ ఏప్రిల్ చివరిలో లేదా మే తొలివారంలో ఏర్పాటు కావాల్సి ఉంటుంది. 2023 సంవత్సరంలో వరుసవెంబడి అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాల్సి వస్తోంది. మిజోరామ్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీల కాలపరమితులు ఈ ఏడాది డిసెంబరు, 2024 జనవరిల్లో ముగుస్తోంది.

# అంగరంగ వైభవంగా రామయ్య తెప్పోత్సవం

## గౌతమీనదిలో హంసవాహనంపై స్వామివారి విహారం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నందు శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం గౌతమీనదిలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్చరణాల నడుమ బాణసంచా, మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్చ రణాలు, జైశ్రీరాం జైజై శ్రీరాం నామజపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా సమీప గౌతమీ నది తీరాన ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులతో అలంకరించిన హంసవాహనం వద్దకు తోడ్కొని వెళ్లారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్ర స్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులకు భద్రతచర్యలు పటిష్టంగా చేపట్టాలని హంస వాహనంలోకి అనుమతి పొందిన అర్చకులను, అధికారులను, విఐపీలను మాత్రమే అనుమతించాలని ఆదేశించారు. భక్తులను గోదావరి నదిలోకి అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా నిపుణులైన గజ ఈతగాళ్లలను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచారు.

తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రదేశాలలో పారిశుధ్య కార్యక్రమాలకు 400ల మంది కార్మికులను కేటాయించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్‌డీవో రత్నకళ్యాణి, దేవస్థానం ఇఒ బి.శివాజీ, తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, ఎఇఒ శ్రావణ్‌కుమార్, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. కట్టుదిట్టమైన పోలీసు పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులు తిలకించి తరించారు. భక్తుల జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీతీరం మార్రమోగింది.



తెప్ప వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకస్వాములు

### నేడు ఉత్తరద్వార దర్శనం

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా 11వరోజు అయిన సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామివారి ఆలయం ఉత్తరద్వారం వైకుంఠ ఏకాదశి నాడు మాత్రమే తెరువబడుతుంది. ఇట్టి దర్శనాన్ని స్వర్గద్వార ఏకాదశి అని పిలుస్తారు. ఈ సమయంలో దర్శనం చేసుకున్న భక్తులకు స్వవైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారిని దర్శించుకుంటే ముక్కోటి దేవతలను దర్శించుకున్నట్లేనని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఇట్టి ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికారులు సుమారు 500ల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనభాగ్యం కలిగేవిధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకోవడానికి ఆన్‌లైన్‌ల ద్వారాను, దేవస్థానం ప్రత్యేక కౌంటర్‌లలోను, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలోను టిక్కెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వామివారి దర్శనం కొరకు వచ్చే భక్తుల కొరకు ప్రధాన కూడళ్లలో ప్రత్యేక మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలను, ప్రసాదవిక్రయ కేంద్రాలను, సమాచార కేంద్రాలను ఏర్పాటు చేశారు. సుమారు 50వేల మంది జనాభా వైకుంఠ ఉత్తరద్వార దర్శనానికి రానున్నట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్..

# యేడాదిలో 1,040 మంది మృతి

**న్యూఢిల్లీ, జనవరి 1:** డ్రైవింగ్ చేస్తున్న సమయంలో ఫోన్‌ను వాడటం వల్ల 2021లో 1997 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో మొత్తం 1040మంది మరణిం చారు. రోడ్ యాక్సిడెంట్స్ ఇన్ ఇండియా..2021 పేరుతో కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ ఆదివారం నివే దిక విడుదల చేసింది. 2021 లో సిగ్నల్ వద్ద రెడ్‌లైట్‌ను ధిక్క రించి డ్రైవిం గ్ చేసిన ఘటనల్లో 555 రోడ్డు ప్రమాదాలు జరిగాయని నివేదిక పేర్కొంది. ఈ ఘటనల్లో 222 మంది మృతి చెందారు. అలాగే రోడ్లపై గుంతల కారణంగా 3625 ప్రమాదాలు జరిగి, 1484మంది చనిపోయారు.



ఇలా అనేక కారణాల వల్ల ఏటా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని నివేదిక పేర్కొంది. వీటి నివారణకు కేంద్ర రోడ్డు రవాణాశాఖ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ కేర్ అనే పలు దశల ప్రణాళికలు రూపొందించామని తెలిపింది. 2021లో మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో 1,53,972మంది మరణించారు. 3,84,448మంది గాయపడ్డారు.

## మూడు నెలల వార్డెన్ విధానాన్ని తుంగలో తొక్కుతున్నారు : జెడ్పీటీసీ

**హుకుంపేట, జనవరి 1 ప్రభాతవార్త**

పాడేరు ఐటిడిఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు సక్రమమైన మెను అందించే దిశగా ఐటీడీఏ పీవో తీసుకొచ్చిన మూడు నెలల వార్డెన్ విధానాన్ని కొంతమంది హెచ్ ఎంలు తుంగలో తొక్కుతున్నారని స్థానిక జెడ్పీటీసీ రెగం మత్స్యలింగం ఆరోపించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తూచా తప్పకుండా అమలు పరచాలని వారికి ప్రత్యేకంగా ఐటీడీఏలో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది హెచ్ఎంలు ఈ విధానాన్ని పాటించటం లేదని ఉదాహరణకు హుకుంపేట మండలం తీగల వలస పంచాయితీ అల్లంపుటు పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వార్డెన్ సమయం పూర్తి కావడంతో హెచ్ఎం మాత్రం ఇంతవరకు ఇంకొకరికి వార్డెన్ నియమించకుండా జాప్యం చేస్తున్నారని వారు అన్నారు. దీనిపై అడిగిన సిబ్బందిపై తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని ఏమైనా ఎక్కువ మాట్లాడితే నీ పైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. అయితే మండలంలో చాలా వరకు పాఠశాలలో పాత రొటేషన్ విధానాన్ని అమలు పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. గతుం బాలికల ఆశ్రమ పాఠశాలలో బినామీ పేరుపై మాట్రిన్ నిర్వహిస్తున్నట్టు ఆయన ఆరోపించారు. అయితే ఆ పాఠశాలలపై డిడిగాని స్థానిక ఏటిడబ్ల్యూఓ పర్యవేక్షణ చేస్తూ నడిపించాల్సి ఉన్నప్పటికీ వీరి నిర్లక్ష్యం కారణంగానే ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడే తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా తక్షణమే దీనిపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

## పెన్షన్ దారులకు పింఛన్ల పంపిణీ

**భీమునిపట్నం, జనవరి 1, ప్రభాతవార్త**

భీమిలి అవంతి క్యాంప్ కార్యాలయం వద్ద నూతన సంవత్సరం వేడుకలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమంగా చేపడుతున్న వైఎస్సార్ పింఛను కానుక పథకంలో ఈ నెల నుంచి పింఛనుదారులకు రూ.2500 నుంచి రూ.2750 పెంచడమైనది. మొత్తం జోన్-1 జీవీఎంసీ పరిధిలో గల వార్డుల సంఖ్య 1 నుండి 4 వార్డులలో ప్రస్తుతం ఉన్నటువంటి 8448 పింఛన్లను ఉండగా నూతనంగా మంజూరు మరొక 332 పింఛన్లను మంజూరు కాబడినవని మొత్తంగా జోన్-1, జీవీఎంసీ పరిధిలో 8780 మంది పింఛన్ల లబ్దిపొందుతూ రూ.2.52 కోట్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా మొదటగా జోన్-1లో మంజూరు కాబడిన 332 మంది లబ్దిదారులకు శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ చేశారు. 3వ ఇన్‌చార్జ్ మైలపల్లి షణ్ముఖరావు, అల్లిపల్లి నర్సింగరావు, బోని సంజీవ రావు, ఆర్.ప్రభాకర నాయుడు, మైలపల్లి లక్ష్మణరావు, 2వ ఇన్‌చార్జ్ శిల్లా కరుణాకర రెడ్డి, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పల కొండ, 4వ వార్డు కార్పొరేటర్ దొల్లపల్లి కొండబాబు, రంగ, తదితరులు పాల్గొన్నారు.

## బృహత్కరమైన పథకం పెన్షన్



**భీమునిపట్నం, జనవరి 1 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ఆదేశాల ప్రకారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బృహత్కరమైనది పెన్షన్ పథకమని ఈసంవత్సరం రూ.250 పెన్షన్ పెంపు జరిగిందని ఈ నెల కొత్తగా వచ్చిన పెన్షన్‌ను పార్టీలకు అతీతంగా టీడీపీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భార్య అప్పికొండ సిమ్మప్ప, తదితర లబ్దిదారులకు సచివాలయం కన్వీనర్ రాంభుక్త దేవి చేతుల మీదుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్నింటి అచిబాబు, బోని సంజీవరావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాకర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**భీమునిపట్నం, జనవరి 1 ప్రభాతవార్త**



చిట్టివలస జ్యూట్ మిల్ ఇంటక్ అధ్యక్షులు కాకర్లపూడి వరహాలరాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సుమారుగా 30 మంది పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ జీరు వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటరమణ, సరగడ సూరిబాబు, కొయ్యి సూరి గురువులు, శ్రీరామ్ మూర్తి, పూసర్ల నర్సింగరావు, బొడ్డు నరసింగరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామి వారి ఉత్సవాలు

**నక్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేయించేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. దినిలో భాగంగా 17వ రోజు ఆదివారం ఉదయం గరిడాద్రి పర్వతంపై గల కలిగి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరికీ దర్శన సౌకర్యం ఏర్పాటు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి ఆలయంలోనూ ఉపాలయాలలోను అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు పిసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాలచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిత్య పూజాది కార్యక్రమములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్ఠి నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని పుణ్యకోటి వాహనంపైన గోదాదేవి అమ్మవారిని పల్లకిల్లోనూ అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక ప్రసాద నివేదనలు చేసి గోదాదేవి అమ్మవారి ధనుర్మాస వ్రతంలో భాగంగా తిరుప్పావైలోని అంబరమే తన్నీరే శోరే అరుం శయ్యం 17 పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్ఠి భక్తులందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు. జనవరి ఒకటో తేదీ ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నండూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు రేబాక సింగరాచార్యులు సిద్దాబత్తుల కృష్ణ నక్కపల్లి ఎస్.రాయవరం మండలం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డివి రామారావు మన్న సుభాష్ దేవస్థానం సిబ్బంది గురవయ్య టీటీడీ విజిలెన్స్‌కి చెందిన రమణ భక్తులు పాల్గొన్నారు.

**ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పూర్తి**

శ్రీ స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారు జామున రెండు గంటలకు గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తరువాత సాయంత్రం 6గం.ల వరకు భక్తులందరికీ స్వామివారి దర్శన సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. దీనిలో భాగంగా సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులకు రంగనాథుని అలంకారంలో పుణ్యకోటి వాహనంలోనూ ఆలయంలో గల వివిధ వాహనాల్లో వివిధ ఉత్సవ మూర్తులతో మొత్తంగా ఎనిమిది వాహనాలలో ఒకేసారి అధిష్టింప చేసి గ్రామంలో తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనికి సంబంధించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.


## నేడు అడ్డతీగల పవన గిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ

**అడ్డతీగల, జనవరి1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల పవనగిరి క్షేత్రంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా నేడు శ్రీ బాలాజీ ఆలయం నందు శ్రీదేవి భూదేవి కళ్యాణ మహోత్సవం, పల్లకి ఉత్సవం, గిరి ప్రదక్షిణ మహా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పవనగిరి స్వామీజీ తణుకు వెంకటరామయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధురపూడి ఆశ్రమ యోగీశ్వరులు శ్రీ బ్రహ్మ హ్వాద సుందర స్వామి, ప్రత్యేక ఆహ్వానితులుగా గాడాల క్షేత్రం శ్రీ మహాలక్ష్మి పీఠం చిన వెంకన్నబాబు తదితరులు పాల్గొంటారని తెలిపారు. గిరి ప్రదక్షిణలో ఒకేసారి అందరి దేవుళ్ళను ప్రదక్షిణ చేసి తరించగలరని అన్నారు. అడ్డతీగల పవనగిరి ప్రసాదపురం బృందం, శ్రీ సత్య దేవ సేవా బృందం, భజన, కోలాట బృందాలు, అన్ని మండలాల పవన గిరి ధర్మ ప్రచారకులు పాల్గొంటారని తెలిపారు.

## బోరు నిర్మాణ పనులు ప్రారంభం

**జి.మాడుగుల, జనవరి 1 ప్రభాతవార్త**



జి.మాడుగుల మండలంలో సింగర్ల పంచాయితీ మద్దే మామిడి గ్రామంలో ఆదివారం నిర్మాణ పనులను ఎంపీటీసీ పాంగి లక్ష్మమ్మ, సర్పంచ్ మసాడి కొండమ్మ ప్రారంభించారు. 15 ఫైనాన్స్ నిధులతో బోరు నిర్మాణ పనులు చేపడుతున్నారు. బోరు నిర్మాణంతో గ్రామంలో ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జల్లి మాధవి, వైస్సార్ సీపీ మండల నాయకులు గంగరాజు, పాంగి చిట్టిబాబు, పాంగి రామకృష్ణ, కిముడు చిన్నబ్బాయి, వంతాల ప్రసాదరావు, జల్లి విజయ్, వార్డు సభ్యులు బి.రాజేశ్వరి, కిముడు చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావుకి శుభాకాంక్షల వెల్లువ

**యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**



టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలో మున్సిపాలిటీ, మండల స్థాయి టీడీపీ నాయకులు ఆయన నివాసంలో కలిసి పుష్ప గుచ్చాలు, స్వీట్స్ అందజేసి పుట్టిన రోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి దూళి రంగ నాయకులు, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, రైతు సంఘం అధ్యక్షులు కొఠారు సాంబ, రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షులు దిన్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ప్రసాద్, ఐటీడీపీ మంగరాజు మాజీ సర్పంచ్‌లు ప్రసాద్, సత్య నారాయణ చిట్టిబాబు, టౌన్ సెక్రెటరీ ఆడారి రమణబాబు కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ ఐటిడి పి పెయ్యల రామకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బి.శ్రీనివాసరావు, టౌన్ యూత్ అధ్యక్షుడు నమ్మి రమణ, బి.నాగేశ్వరరావు, డి వెంకటస్వామి, గుర్రాల రాము, కరణం రవి, గొర్లె బాబురావు, మాజీ ఎంపి టిసి దేవుడు, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు అప్పలరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు అజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శి నాయకులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు దుస్తులు పంపిణీ చేసిన కౌన్సిలర్

**యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాంనగర్ (17వవార్డు) కౌన్సిలర్ పడాల కావ్య శ్రీనివాసరావులు ఆ వార్డులో ఉన్న వాలంటీర్లు సమక్షంలో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో వున్న వాలంటీర్లు అందరూ నిజాయితీగా, అవినీతికి తావు లేకుండా కష్టపడి పనిచేస్తూ ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ నూతన సంవత్సర అభినందన సభలో పాల్గొన్న వాలంటీర్లకు నూతన దుస్తులు, స్వీట్లు అందచేశారు. వాలంటీర్లు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**

కోటి ఆశలు.. కొంగొత్త ఆశయాలతో ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నా పెద్ద అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. రాజధాని మొదలు పట్టణాలు, పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2022కి వీడ్కోలు 2023 కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేకలు వేస్తూ కేక్‌లు కట్‌చేసి ఆటపాటలతో ఎంజాయ్ చేస్తూ కొత్త సంవత్సరాన్ని నిండు మనసుతో ఆహ్వానించారు. మరోవైపు అర్ధరాత్రి నుంచే మహిళలు ఉత్సాహంగా ఇళ్ల ముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## తెదేపా ఇన్‌చార్జ్ ప్రగడకు మండల నాయకుల శుభాకాంక్షలు



**యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకి యలమంచిలి మున్సిపాలిటీ, మండల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ రైతు అధ్యక్షుడు కొట్టారు సాంబశివరావు వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఆడారి ఆదిమూర్తి టౌన్ సెక్రటరీ రమణబాబు, కౌన్సిలర్ మధ్య రామకృష్ణ, పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలాల్ వీధిలో మృత్యుంజయ హెూమం

**యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త**



యలమంచిలి పట్టణం జలాల్ వీధిలో గల సాయిబాబా ఆలయం, వినాయకుడు ఆలయం దగ్గర ఆదివారం మృత్యుంజయ హెూమం నిర్వహించారు. విశాఖ డైరీ చైర్మన్ ఆడారి తులసీ రావ్ ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని దీవెనలు ఉండాలని కోరుతూ భారీ స్థాయిలో ఈ హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు శివ, రాజు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**పద్మనాభం, జనవరి 1 ప్రభాతవార్త**

పద్మనాభం పోలీస్ స్టేషన్ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం విజయానందపురం గ్రామానికి చెందిన జక్కపు కొండలరావు(56) ఇంటి నుండి రోడ్డుకు పైకి వస్తుండగా విజయనగరం జిల్లా భీమసింగి గ్రామానికి చెందిన ధనియాల అజయ్ బైక్ పై వెళ్తుండగా జక్కపు కొండలరావును ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన విజయనగరం హాస్పిటల్‌లో జాయిన్ చేయడం జరిగిందని చికిత్స పొందుతూ ఉన్నారని పద్మనాభం ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ఏఎస్ఐ శ్రీనివాస్‌కు అప్పగించినట్లు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు ముగింపు



**నక్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త**

మండలంలోని ఉద్దండపురం సత్య సువార్త సమాజ మందిరం ఆధ్వర్యంలో ఫాస్టర్ భీరా మఠాకి సారథ్యంలో ఘనంగా క్రిస్మస్ కార్యక్రమాలు ముగిశాయి. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేసి పేదలకు సర్పంచ్ పొడగట్ల పాపారావు ఎంపిటీసీ బచ్చలరాజు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జీ, మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ, ఉపసర్పంచ్ సన్యాసిరావుల చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి గోవిందు, వెలాశెట్టి శ్రీను, కొర్ర అప్పారావు, బొల్లం విష్ణు, కోమర్తి బాబూరావులు ఉన్నారు.

## టిడిపి తరపున ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**అనకాపల్లి, జనవరి 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో అన్ని నియోజకవర్గాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘ సభ్యులు ఉత్సాహభరితంగా పాల్గొని ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు పూలమాలలో పుష్ప గుచ్ఛాలు శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనకాపల్లి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ఉత్సాహభరితం గా నాయకులు కార్యకర్తలు పాల్గొని వేడుకలను గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగాయని పార్లమెంటు మీడియా కో-ఆర్డినేటర్ కొణతాల వెంకటరావు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహం చూస్తుంటే జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని జగన్ రెడ్డి అరాచక నియంతృత అవినీతి పాలనకు చరమగీతం పాడడానికి అన్ని వర్గాల ప్రజలు ఉరకలు తీసే పరిస్థితి కనపడుతుందని నాగ జగదీష్ అన్నారు. ప్రజలకు నూతన సంవత్సర కానుకగా పెన్షన్ రూ.250 పెంచి రూ.2750 రూపాయలు లబ్ధిదారులకు ఇస్తున్నట్లు ఆర్భాట ప్రకటనలు చేసి అవ్వ తాతల నుండి చెత్త పన్ను నిమిత్తం రూ.250 వారి దగ్గర నుండి లాక్కున్నారని ఇది నీతిమాలిన చర్యని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాడుగుల ఇన్‌చార్జ్ పీవీజి కుమార్ చోడవరం ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్య బాబు యలమంచిలి ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పైలా ప్రసాదరావు గునూరు మల్లునాయుడు ఎలకమల్లి బాబు ఉగ్గిని రమణమూర్తి డాక్టర్ నారాయణరావు కాయల మురళి గొంతిని శ్రీనివాసరావు పెంటకోట రాము వేగి గోపి మాదంశెట్టి నీలబాబు కడిమిశెట్టి సింగు కుప్పిలి జగన్ కోట్ని బాలాజీ సూరే సతీష్ కోట్ని రామకృష్ణ బొద్ధపు ప్రసాదు సబ్బవరపు గణేష్ దొడ్డి జగదీశ్వరరావు బొడ్డేడ మురళి మల్ల గణేష్ కాండ్రేగుల సత్యనారాయణ పోలిమేర నాయుడు కొణతాల రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




## మోక్షదాయకం ముక్కోటి ఏకాదశి

### ఉత్తర ద్వార దర్శనం ఫలప్రదం



**మాడుగుల ప్రభాతవార్త**

ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి... సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారు. సూర్యుడు ధనుస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ఈ ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజున వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం వద్ద భక్తులు తెల్లవారు జామునే భగవంతుని దర్శనార్థం వేచి ఉంటారు. ఈరోజు మహావిష్ణువు గరుడ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చింది. పెరియాళ్వార్‌కి పరమాత్మ గరుడవాహనారూఢుడై దర్శనమిచ్చిన రోజు ఈవైకుంఠ ఏకాదశి. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల దీన్ని ముక్కోటి ఏకాదశి అంటారు. ముక్కోటి ఏకాదశి నాడే జగన్మోహినీ అవతారంతో పరమాత్మ అమృతం పంచిన రోజుగా దేవాలయాలలో ముక్కోటి ముందురోజు జగన్మోహినీ అలంకారం చేసి ద్వాదశ ప్రదక్షిణలు నిర్వహిస్తారు. మహాభారత యుద్ధంలో భగవద్గీతను కృష్ణుడు అర్జునునికి ఇదే రోజున ఉపదేశించాడని విశ్వాసం ఉంది గీతా జయంతి కూడా ఇదే రోజు ఆచరిస్తారు. ఈ రోజున ముఖ్యంగా ఉపవాసం, జాగరణ, అటు తర్వాత జపం, ధ్యానం, ఆచరించాలి. మధు కైటభులనే రాక్షసులకు మహావిష్ణువు తన వైకుంఠ ద్వారాలను తెరిచి వైకుంఠ ప్రాప్తి కలిగించినరోజు వైకుంఠ ఏకాదశి రోజునే. వారు వైకుంఠ ప్రాప్తి పొందటమే కాకుండా ఆరోజున ఉత్తర ద్వారం గుండా విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠం ప్రవేశం కల్పించాలనీ వారు పరమాత్మని కోరారు. అందుచేతనే ఆ రోజును వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. తిరుమలలో కూడా ఈ రోజును వైకుంఠద్వారం పేరిట ఉన్న ప్రత్యేక ద్వారాన్ని తెరిచి ఉంచుతారు. పద్మ పురాణం ప్రకారం విష్ణువు నుంచి ఉద్భవించిన శక్తి ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి. ముర అనే రాక్షసుడి దురాగతాలు భరించలేక దేవతలు విష్ణువు శరణు వేడగా ఆయన వాడితో తలపడి వాడిని సంహరించేందుకు ప్రత్యేక అస్త్రం కావాలని గ్రహించి బదరికాశ్రమంలోని హైమావతి గుహలోకి ప్రవేశించాడు. అక్కడ విశ్రమిస్తున్న విష్ణువును ముర సంహరించేందుకు ప్రయత్నించగా ఆయన నుంచి ఒక శక్తి ఉద్భవించి తన కంటి చూపుతో మురను కాల్చి వేసింది. అప్పుడు విష్ణువు సంతసించి ఆమెకు ఏకాదశి అని పేరు పెట్టి వరం కోరుకోమని చెప్పాడు. ఆ రోజున ఉపవాసం ఉన్న వారి పాపాలను పరిహరించాలని ఆమె కోరింది. ధనుర్మాస శుక్ల ఏకాదశి రోజున ఉపవాసం ఉన్న వారికి వైకుంఠప్రాప్తి కలుగుతుందని విష్ణువు వరమిచ్చాడు. వైకుంఠ ఏకాదశి రోజు ముర బియ్యంలో దాక్కుంటాడని, అందుకే బియ్యంతో చేసిన ఏ పదార్థం తినకుండా ఉండాలని అంటారు. ఈ రోజున ఉపవాసం ఉంటే మిగతా ఇరవైమూడు ఏకాదశులు ఉపవాసం ఉన్నట్టే అని విష్ణుపురాణ వాక్యం. ముర అంటే తామసిక, రాజసిక గుణాలకు, అరిషడ్వర్గాలకు ప్రతీక. వీటిని ఉపవాస జాగరణల ద్వారా జయిస్తే సత్వ గుణం లభించి తద్వారా ముక్తికి మార్గం ఏర్పడుతుంది. వరి అన్నంలో ముర నివాసం ఉంటాడు కనుక మందబుద్ధిని ఇచ్చి నిజాగురూకతను దెబ్బతీస్తాడని అంతరార్థం. ఏకాదశినాడు ఉపవాసం ఉండి, ద్వాదశినాడు అన్న దానం చేస్తారు. ఒకరోజు భోజనం చేయక తరువాతి రోజు చేయడం వలన జిహ్వాకు భోజనం రుచి తెలుస్తుంది. గీతోపదేశం జరిగిన రోజు కనుక భగవద్గీత పారాయణ చేయటం వినటం విశేషఫలం.

**వైకుంఠ ఏకాదశి**

వైకుంఠ ఏకాదశి అనే పేరులో వైకుంఠ, ఏకాదశి అని రెండు పదాలున్నాయి. వైకుంఠ శబ్దం ఆకారాంత పుంలింగం. ఇది విష్ణువునూ, విష్ణువుండే స్థానాన్ని కూడా సూచిస్తుంది. చాక్షుస మన్వంతరంలో వికుంఠ అనే ఆమె నుండి అవతరించినందున విష్ణువు వైకుంఠః (వైకుంఠుడు) అయ్యాడు. అదేకాక జీవులకు నియంత, జీవులకు సాక్షి, భూతముల స్వేచ్ఛావిహారాన్ని అణచేవాడు - అని అర్థాలున్నాయి.


**పండగ ఆచరించు విధానం**

ఈరోజు పూర్తిగా ఉపవసించాలి. తులసి తీర్థం తప్ప ఏదీ తీసుకోకూడదు. ద్వాదశి నాడు అతిథి లేకుండా భుజించకూడదు. ఈనాడు ఉపవసించినవారు పాప విముక్తులవుతారంటారు. ఉపవాసం వల్ల జీర్ణాశయానికి విశ్రాంతి లభించడం ఆరోగ్యప్రదం. ఆధ్యాత్మిక సాధకుల ఆరోగ్య సుస్థిరతకు ఉపవాసమొక దివ్యాస్త్రం. ఔషధం సేవించేటప్పుడు అనుపానంగా చేయవలసిన పథ్యమే ఉపవాసం, లంకణం పరమౌషధ మనే నానుడి తెలిసిందే. ఉప అంటే దగ్గరగా, వాసం అంటే ఉండటం దైవానికి దగ్గర్వాలనేదే ఉపవాసంలోని ఆశయం. పూజ, జపం, ధ్యానం లేదా ఉపాసన మొదలైన సాధనల ద్వారా మనసును మాధవుడిపై లగ్నం చేయాలి.

**ఏకాదశి వ్రతం నియమాలు**

దశమి నాడు రాత్రి నిరాహారులై ఉండాలి. ఏకాదశి రోజు మొత్తం ఉపవాసం ఉండాలి. అసత్య మాడరాదు. చెడ్డ పనులు, దుష్ట ఆలోచనలు చేయకూడదు. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి అన్నదానం చేయాలి. ముక్కోటి ఏకాదశి రోజున నిష్ఠతో పూజ నియమాలు ఆచరించే వారికి పుణ్యఫలంతో పాటు కార్యానుసిద్ధి చేకూరుతుంది. వైకుంఠ ఏకాదశి రోజున నిష్ఠనియమాలతో వ్రతమాచరించే వారికి మరో జన్మంటూ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. ముక్కోటి ఏకాదశిన మరణించేవారికి వైకుంఠవాసం సిద్ధిస్తుందని, స్వర్గంలోని తలుపులు వారి కోసం తెరిచే ఉంటాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముల్లోకాలను నడిపించే విష్ణుమూర్తిని ముక్కోటి ఏకాదశిన స్తుతించే వారికి మోక్షం ప్రాప్తిస్తుంది. ముక్కోటి ఏకాదశి నాడు చేసే విష్ణు పూజ, గీతా పారాయణం, గోవింద నామస్మరణం, పురాణ శ్రవణం మోక్ష ప్రాప్తి కలిగిస్తాయి. ఇవన్నీ చేయకపోయినా.. ఓం నమోనారాయణాయ అనే మంత్రాన్ని 108 సార్లు జపించడం ద్వారా మీరనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయి. శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఇరవైఒక్కరోజులు జరుగుతాయి. దీనిలో మొదటి భాగాన్ని పాగల్ పట్టు (ఉదయం పూజ) అని రెండవ భాగాన్ని ఇర పట్టు (రాత్రి పూజ) అని పిలుస్తారు. విష్ణువు అవతారమైన రంగనాథస్వామిని ఆరోజు వజ్రాలతో చేసిన వస్త్రాల్ని అలంకరించి వెయ్యి స్తంభాల ప్రాంగణంలోనికి వైకుంఠ ద్వారం గుండా తీసుకొని వచ్చి అక్కడ భక్తులకు దర్శనమిస్తారు. ఈ ద్వారం గుండా వెళ్ళిన భక్తులు వైకుంఠం చేరుకుంటారు. తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో కూడా ఇదే మాదిరిగా వైకుంఠద్వారా ప్రవేశం తదనంతరం దైవదర్శనం అనుమతిస్తారు. ఈ ఏకాదశికి ముందురోజు అనగా దశమి నాటి రాత్రి ఏకాంత సేవానంతరం బంగారు వాకిలి మూసివేస్తారు. పిదప తెల్లవారు జామున వైకుంఠ ఏకాదశినాడు సుప్రభాతం మొదలుకొని మరునాడు అనగా ద్వాదశినాటి రాత్రి ఏకాంత సేవ వరకూ శ్రీవారి గర్భాలయానికి ఆనుకొనియున్న వైకుంఠద్వారాన్ని తెరచి వుంచుతారు. ఏటా రెండు రోజులూ తెరచే ద్వారం ఈసంవత్సరం నుండి భక్తుల కోసం పదిరోజులు తెరచి శ్రీవారి దర్శనం ముక్కోటి ప్రదక్షిణ మార్గంలో అందిస్తున్నారు. ఇన్ని రకాలుగా ప్రసిద్ధి వహించిందీ ఏకాదశి! ఉత్తర ద్వార ప్రవేశంతో స్వర్గద్వాం ఏకాదశి అత్యంత పుణ్యప్రద సందర్భం.


## పివి చలపతిరావుకి ఘన నివాళులు



**మాడుగుల జనవరి 1 ప్రభాతవార్త**

బిజెపి అగ్రనేత మాజీ ఎమ్మెల్సీ పీవీ చలపతిరావు మృతి పట్ల నియోజకవర్గ బిజెపి శ్రేణులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. 90 ఏళ్ల వృద్ధుడైన చలపతిరావు జనసంఘకాలం నుంచి పార్టీలో కొనసాగుతూ సిద్ధాంతాలు కట్టుబడి క్రమశిక్షణ గల నాయకునిగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో చెప్పుకోదగ్గ నాయకుల్లో చలపతిరావు ఒకరిగా చెప్పుకోవాలి. ఆదివారం మధ్యాహ్నం 3గం.కు అనారోగ్యంతో ఆయన మృతి చెందినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు పుట్ట గంగయ్య మాట్లాడుతూ బిజెపిలో క్రమశిక్షణ గల నాయకులు ఉమ్మడి రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా రెండుసార్లు ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీగా పని చేయ డంతో పాటు విశాఖలో గల వివిధ కార్మిక సంఘాలకు నాయకత్వం వహించి వారి సమస్య పరి ష్కారంలో కీలకపాత్ర పోషించారని చెప్పారు. నేటి తరానికి ఆయన జీవితం ఆయన ఆశయాలు ఎంతో ఆదర్శనీయ మన్నారు. ఈ సందర్భంగా పివి చలపతిరావు మృతికి గంగయ్య తీవ్ర సం తాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు దెంగేటి సూర్యారావు వడ్డాది వరలక్ష్మి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మండల సుబ్బలక్ష్మి, ఆ పార్టీ నాయకులు జి జగన్నాధరావు పి నానాజీ, పుట్టా రాంబాబు, ఎస్ వెంకట రాజు, ఎం వాసు, రెడ్డి కొండబాబు, కే ఘటిస్వర రావు, నాయుడు, కూడా వెంకటేశ్వర రావు, ఎల్ ప్రసాద్, సన్యాసిరావు, జి సత్తిబాబు, తదితరులు సంతాపం తెలియజేస్తూ చలపతి రావు కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు.

## కొత్త పెన్షన్లు పంపిణీ



**మాడుగుల జనవరి 1 ప్రభాతవార్త**

మాడుగుల మండలానికి కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను ఆదివారం నూతన సంవ త్సర సందర్భంగా లబ్ధిదారులకు అంద జేశారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మ జా చేతుల మీదుగా మొత్తం 101 మందికి పెన్షన్ పంపిణీ చేశారు. వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. పాత పెన్షన్‌తో పాటు కొత్తగా రూ.250 పెంచి రూ.2750 చొప్పున జనవరి నుంచి అందించడం జరుగుతుందని ఎంపీపీ చెప్పారు. ఎండిఓ మీనాకుమారి మాట్లాడుతూ మాడుగుల మండలానికి కొత్తగా 103 పెన్షన్లు, మాడుగుల పట్టణానికి 10 కొత్త పెన్షన్ మం జూరయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకరం సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆశీలమెట్టలోని సంపత్‌వినాయగర్ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)






విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

సోమవారం 2 జనవరి 2023






నూతన సంవత్సరం సందర్భంగా పలు

# దేవాలయాల్లో విశేష పూజలు

## - భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

ఆశీలమెట్టలో వేంచేసిన సంపత్‌వినాయగర్ ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారు కరోనా వంటి మహమ్మారి తిరిగి ప్రభలకుండా వుండాలని కోరిన కోరికలు నేరవేరాలని దేశం బావుండాలని అందులో ఏపీ వుండాలని కనిపించిన ప్రతీ దేవుడ్ని భక్తులు కోరారు. అదేవిధంగా చినవాల్తేరులోని ఈస్ట్ పాయింట్ కాలనీలో కొలువైన శ్రీ షిర్డిసాయి బాబాకు విశేష అలకరణతో వివిధ రకాల పూలమాలలతో శ్రీ బాబా వారిని అలంకరించారు. అనంతరం బాబాకు వివిధ రకాల స్వీట్స్‌తోను, పండ్లతోను నైవేద్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ బాబా వారిని దర్శించుకున్నారు. బురుజుపేటలో వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ అమ్మవారికి పాలాభిషేకం పూలాభిషేకం ఘనంగా నిర్వహించి విశేషంగా అలకరించి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు సిరులు కురిపించే కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారని ప్రజల విశ్వాసం నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని విశేష మిగతా11లో







# నేడే అప్పన్న ఉత్తరద్వార దర్శనం

## - ఉదయం 5 గంటల నుంచి 11 వరకు భక్తులకు అవకాశం - అనువంశిక ధర్మకర్తకు తొలిదర్శనం
## - సుమారు 70వేల మంది భక్తులకు ఏర్పాట్లు - భక్తులకు మాస్క్ తప్పనిసరి : ఈవో వి.త్రినాద్‌రావు

(సింహచలం ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి ఉత్తరద్వార దర్శనం ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు దర్శనం లభిస్తాయి. ఉత్తరద్వార దర్శనానికి 70వేలు మంది వస్తారని అధికారలు అంచనా వేస్తున్నారు. ఈమేరకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ఈవో వి.త్రినాద్‌రావు వివరించారు. ముక్కోటి ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్వామివారి సుప్రభాతసేవతో తెల్లవారుజామున ఒంటి గంటలకు మేలుకోలుపుతారు. అనంతరం దూపసేవ, సేవకాలం, ధనుర్మాస తిరుప్పావై పాశుర విన్నపం ప్రభాతా





రాధనల అనంతరం ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి స్వరణభరణాలతో వైకుంతవాసుడిగా అలంకరించి ప్రత్యేక బంగారపల్లకిలో ఉంచి బేడా మండపంలో అయ్యవారిసేవ నిర్వహిస్తారు. వేకువజామున 4 గంటల 15 నిమిషాలకు స్వామిని ప్రధాన దేవాలయ ఉత్తరద ఆవరంలో ఉంచి మంగళ నిరాజనాలు సమర్పిస్తారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌జగపతిరాజు కుటుంబ సభ్యులకు తొలిదర్శనం కల్పిస్తారు. అనంతరం ఉదయం 5 గంటలకు ఉత్తర రాజగోపురంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదిక పైకి స్వామిని తీసుకువచ్చి శేషపాన్పువాహనంపై ఉదయం 11 గంటల వరకు మిగతా 11లో

కాయల వెంకటరెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన

# వైసీపీ శ్రేణులు, అభిమానులు

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

మనసున్న నేత కాయల వెంకటరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు అభిమానులు, వైసీపీ నాయకులు, శ్రేణులు. విశాఖ సీతమ్మధార డ్రిజ్జింగ్ కార్పొరేషన్ 4వ అంతస్తులో గల ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు ఆఫీసు వద్ద మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డికి పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, డైరెక్టర్లు, వైఎస్ఆర్‌సీపీ అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాం క్షలకు వచ్చిన పలువురు నాయకులు అభిమానులు కాయల వెంకటరెడ్డిని జీవితంలో కొత్త సంవత్సరం వెలుగులు నింపాలని కొత్త సంవత్సరంలో మీ కలలు సాకారం కావాలని, అన్ని రంగాలలో విజయం మిగతా11లో












నేటి సంచికతో 'వార్త' 2023 క్యాలెండర్ అందుకోగలరు.



# పెన్షన్‌దారులకు పింఛను పంపిణీ



వార్త6లో...

## పీవీ చలపతిరావు కన్నుమూత

-గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చలపతిరావు -అనకాపల్లి ఎంపీగా కూడా గతంలో ఎన్నికైన పివి - ఆరిలోవ పినాకిల్ ఆసుపత్రిలో కన్నుమూసిన పీవీ



వార్త11లో...

# ప్రభుత్వం పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు మర్రిపాలెం మహారాణివీధి ప్రాంతంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజని ఈశ్వరరావుతో కలిసి అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించార. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఆనాడు ప్రజా





సంకల్పయాత్రలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి అవ్వా తాతల కష్టాలను గుర్తించి వారి పింఛన్లు దఫా దఫాలుగా పెంచుతూ 3వేలు ఇస్తానని అన్నారని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా ప్రమాణాస్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకం పెన్షన్ పథకం మీద పెట్టారని అన్నారు. ఈరోజు నుంచి అర్హత గల ప్రతి ఒక్కరికి సామాజిక 2500 నుంచి 2750 పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. కావున మీ అందరి దీవెనలు మీ అందరి మద్దతు ఎప్పుడు మన ముఖ్యమంత్రి వైఎస్ మిగతా11లో

# రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

## - జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్లాలి - కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు
## - సంజీవని నిధి - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు కలెక్టర్ ఒక నెల జీతం రూ. 1,10,000 విరాళం - డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు ఉద్యోగుల నుంచి భారీ స్పందన : జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున అన్నారు. 2023 నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ మిగతా11లో

## వైభవంగా స్వామి వారి ఉత్సవాలు



6లో

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి అండర్ -19 హాకీ పోటీలు



11లో

## అడ్డురోడ్డు పార్టీ కార్యాలయం వద్ద పేట వైకాపా నాయకులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

నక్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త



ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అడ్డురోడ్డు పార్టీకార్యాలయం వద్ద పాయకరావుపేట వైకాపా నాయకులు 2023 జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకుఆయన కుమారుడికి పూలబొకేలు చేతికి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇండేన్‌గ్యాస్ డీలర్ వైకాపా నాయకులు గారా ప్రసాద్, వైకాపా పేట మండల పార్టీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు,ఇసరపు తాతారావు, లక్ష్మణరావు, పుత్రరావు తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## యువశక్తి పోస్టర్ల ఆవిష్కరణ



నక్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం కోటఉరట్ల మండలం కె వెంకటాపురం జనసేన సైనికులు సమక్షంలో జనసేన పార్టీ స్టేట్ సెక్రటరీ బోడపాటి శివదత్ 2023 నూతన సంవత్సర వేడుకలు రోజున యువశక్తి10వేల గోడపోస్టర్‌లు, బైక్‌స్టిక్కర్లు జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆశీస్సులతో ఆవిష్కరించారు. జనవరి 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద జరగనున్న భారీ బహిరంగసభకు సంభందించిన కరపత్రాలనుకె వెంకటాపురం జనసైనికుల సమక్షంలో శివదత్ ఆవిష్కరించారు. కెవెంకటాపురం గ్రామజనసేనపార్టీ అధ్యక్షులు గొల్లుబాలరాజు, ప్రధానకార్యదర్శి స్వామి, జిరాజు, జిమహేంద్ర, గంగాధర్ వీరంతజనసేన సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జికి అలాగే పార్టీ స్టేట్ సెక్రటరీ బోడపాటి శివదత్‌కు 2023నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

## అరట్లకోట సర్పంచ్ అప్పలనర్స



### తోట నగేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

పాయకరావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త

2023 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని అరట్లకోట సర్పంచ్ అప్పలనర్స జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ పోటోతో వినూత్నరీతిలో చిత్రీకరించిన కేక్‌ను కట్ చేయించారు. తన పోటో చిత్రం మొత్తం భారీ కేక్‌మీద ఎంతో ఆకర్షణీయంగా ఉండటంతో ఈ చిత్రం చూసిన నగేష్ అరట్లకోట సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు. కేక్ కట్‌చేసి సర్పంచ్ నోటికిఅందించారు. కేక్ మీద తోట నగేష్ పోటోచిత్రీకరణ చేసేందుకు ఒకరోజు సమయం పట్టినట్లుసర్పంచ్ అప్పలనర్స అన్నారు. ఈకార్యక్రమంలో న్యూహోప్‌పౌండేషన్ అధ్యక్షురాలమంచానాగమల్లేశ్వరి, వెంకటరమణ, లోవరాజు తదితరులు ఉన్నారు.

## నాగంకు టిడిపిశ్రేణులు శుభాకాంక్షలు

పాయకరావుపేట రూరల్, జనవరి 1 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పడాలవానిలక్ష్మీపురం గ్రామానికి చెందిన పేట నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు నాగంబు ల్లిదొరకు టిడిపిమాజీ ఉమ్మడిజిల్లా ఉపాధ్యక్షులు గొర్రెలరాజబాబు స్వయంగా నాగం ఇంటికి వెళ్ళి పూలబొకేతో నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఏటా నూతనసంవత్సరవేడుకలను పురస్క రించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు తన వద్దకు నాయకుడు నాగం వచ్చేవారని అయితే నాగంబుల్లిదొరకు అనారోగ్యం కారణంగా నడవలేకరాలేని పరిస్థితులలో ఉండటంతో కొంతమంది నాయకులతో అభిమానులతో నాగం ఇంటికి వెళ్ళి పూలబొకే అందచేసినట్లు గొర్రెలరాజబాబు తెలిపారు. టిడిపి నాయకులకు తనపై ఉన్న గాడాభిమానానికి నాగంబుల్లిదొర ఆనందం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో తలారిరాజా, గొల్లపల్లినాగు, బజంత్రీలశివ, ముత్తుజగదీష్, చొక్కాశ్రీను, పడాలకోటి, వంకాఅప్పలరాజు, కోనాడరామకృష్ణ, పొలంశివాతదితరులు ఉన్నారు.



## కమలముగ్గుకు స్థానికుల ప్రశంసలు

పాయకరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త

2023 జనవరి 1వతేదీ నూతనవేడుకలను పురస్కరించుకుని కొత్తసంవత్సరానికి మహిళలురంగవల్లులతో స్వాగతం చెప్పేందుకు గతముందురోజు డిశెంబర్ 31వతేదీ రాత్రినుండేతీరికలేకుండా అనేక రకాల వర్ణాకృతిలో ముగ్గులను పోటీలు పడి మరీ వేస్తుంటారు.ప్రతివీదిలోనూ వాడవాడలా మహిళల ఇళ్ళముంగిట ముగ్గులతో ఆయాప్రాంతాలు శోభీయమానంగాఅలంకరణతో సంతరిం చుకుంటాయి. ఈఏడాది 2023 స్వాగతం పలికేందుకు పాయకరావుపేట పండరీపురం వీది ప్రాంతంలో కమల వేసిన రంగవల్లులు చూపరులను విశేషంగా ఆకర్షించాయి. పాత 2022కు వీడ్కోలు అలాగే కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ అలరించాయి. ప్రాంతవాసులు రోడ్డంతా కమలవేసిన ముగ్గుల పట్ల అంతా ప్రశంసించారు.

## నగేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పార్టీల నేతలు


పాయకరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాల జిల్లాగ్రంధాలయ సంస్థ మాజీచైర్మన్ తోటనగేష్‌కు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, వివిధశాఖలకు చెందిన అధికారులు, పలుఉపాధ్యా యసం ఘాలు ఆదివారం ఇంటికివెళ్ళిపువ్వుగుచ్ఛాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీ జేపీ పార్టీశ్రేణులుతోటనగేష్ అన్నిరాజకీయపార్టీల నా యకులు కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులతో సత్ సంబంధాలుకొనసాగిస్తూ ఉంటారు. రాజకీయాలకు అతీతంగా శుభ, అశుభ కార్యక్రమాలు అన్నింటికివెళ్ళి వారితో అప్యాయంగా ఉంటారు. దీంతో తోటనగేష్‌కు ప్రతిఏటా రాజకీయాలకు అతీతంగాఅన్నిపార్టీలకు చెందిన నాయకులు అంతా వచ్చి శుభాకాంక్షలు తెలియచేస్తుంటారు. ఈఏడాదికూడాభారీఎత్తున రాజకీయాలకు అతీతంగా పార్టీలనేతలు వచ్చి నగేష్‌కు శుభాకాంక్షలు తెలియచేసేవారితోసందడిగామారింది. న్యూహోప్‌పౌండేషన్ సంసఅధ్యక్షురాలు మంచానాగమల్లేశ్వరి ఆర్థికసహాయంతో కొనుగోలుచేసిన దుప్పట్లుతోటనగేష్ చేతులమీదుగా నగేష్ వీరాభిమాని ఇంజరపుసూరిబాబు సమక్షంలోనిరుపేదలకు పంపిణీచేసారు. అభిమానులు ఇంజరపు సూరిబాబు నిలువెత్తు గజమాలను తోటనగేష్ మెడలో అలంకరించి పూలవర్షం కురిపిస్తూ తోటనగేష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూహోప్‌పౌండేషన్ సంసఅధ్యక్షురాలు మంచానాగమల్లేశ్వరి, దళితక్రైస్తవుల పెదపాటిమే ఘరంజఇంజరపునరసింహమూర్తి, కవ్వలకుమార్, కర్రిశీను, పెంకేశీను, అరట్లకోటసర్పంచ్ అప్పలనర్స, ఆకే గ్రెడ్డివరహాలు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ యువశక్తి బహిరంగ సభకు పోస్టర్‌ను విడుదల చేసిన గెడ్డం బుజ్జి

### బహిరంగసభకు కదిలిరావాలని పిలుపు



పాయకరావుపేట, జనవరి 1 ప్రభాతవార్త

జనవరి 12వ తేదీన శ్రీకాకుళం జిల్లారణస్థలంలో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభకు సంబంధించిన 10వేల యువశక్తిగోడ పోస్టర్‌లు అలాగే బైక్‌స్టిక్కర్లను జనసేన రాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ జనసేన సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి చేతులమీదుగా ఆదివారం విడుదల చేయించారు. 2023లో జరిగే పవన్‌కళ్యాణ్ తొలిబహిరంగసభకావడంతో ఈసభ విజయవంతం చేసేందుకు జనసైనికులంతా కదిలిరావాలని గెడ్డంబుజ్జి,బోడపాటి శివదత్ లు పిలుపునిచ్చారు. జనవరి 12వతేదీన శ్రీకాకుళం జిల్లారణస్థలంలో ఉదయం 11గంటలకు సభజరుగనుందని అన్నారు. ఈసభకు పాయకరావుపేట నుంచిభారీఎత్తున జనసైనికులు కదిలి రావాలని వీరు పిలుపుఇచ్చారు. ఈకార్యక్రమంలో అనేకమందిజనసైనికులు పాల్గొన్నారు.

## గెడ్డం బుజ్జి నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పాయకరావుపేటరూరల్, జనవరి 1 ప్రభాతవార్త



2023 జనవరి 1వతేదీ నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకుని పాయకరావుపేట మండలంగుంటపల్లి గ్రామంలో జనసేన నియనేయకులు జిసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగెడ్డంబుజ్జి ఇంట ఆదివారం పార్టీల కు అతీతంగా నాయకులు, అభిమానులు వివిధశాఖల కుచెందిన ప్రభుత్వ ఉద్యోగులతో పండుగవాతావరణం నెలకొంది. గెడ్డంబుజ్జికి పుష్పగుచ్ఛాలు చేతికి అందించి శుభాకాంక్షలు తెలియచేసారు. నియోజకవర్గంలో అనేక గ్రామాలకు చెందినజనసేన నాయకులు కార్యకర్తలు పలువురు సర్పంచ్‌లు పెద్దఎత్తున తరలివచ్చి గెడ్డంబుజ్జితో పాటుగా కుటుంబసభ్యులు నేస్తలలోకేష్ హాటరింగ్ ధారుధిపతిని గెడ్డం చేసిన కూడా శుభాకాంక్షలుతెలియచేసారు. వీరందరిని ఆప్యాయతతో గెడ్డంబుజ్జి పలుకరించి తానుకూడా శుభాకాంక్షలుతెలియచేసి అందరి ఆనందంలో పాలుపంచుకున్నారు.

## పించన్లు తొలగింపు అన్యాయం : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

రాజవొమ్మంగి, జనవరి 1 ప్రభాతవార్త



పించన్లు తొలగించడం అన్యాయమని రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు అన్నారు. లోదొడ్డి గ్రామానికి చెందిన వృద్ధ మహిళ మాతే బంగారమ్మ పిం చను ఆరునెలలు నుండి నిలిపివేసారన్నారు. ఈమె భర్త చనిపోగా బ్రతికి ఉ న్నాడని కారణం చూపి పించను నిలిపివేశారన్నారు. ఈ పంచాయతీలో 5 పించన్లు తొలగించారన్నారు. భూమి, విద్యుత్ బిల్లులు, వివిధ కారణాలు చూపి పించన్లు నిలిపి వేయడం సరికాదన్నారు. పించన్లు పునరుద్ధరించకపోతే ఆందోళన చేపడతామని రామారావు హెచ్చరిస్తూ ప్రకటనలో వెల్లడించారు.

## మండలంలో 201 కొత్త పించన్లు మంజూరు : యంపిడిఓ కె.బాపన్నదొర

రాజవొమ్మంగి, జనవరి 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 6,497 మందికి పించన్లు ఇస్తుండగా, ఇప్పుడు 201 కొత్త పించన్లు మంజూరు అయ్యాయని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. నూతన పించను వివరాలు ఇలా ఉన్నాయి. అమీనాబాద్ పంచాయతీ..7పించన్లు, బడదనాంపల్లి ..13 మంది, చికిలింత..25 మంది, దూసరపాము..5, లోదొడ్డి..7, గడుఓకుర్తి..7, జడ్డంగి..19, కింద్ర..19, లబ్బర్తి..23 పించన్లు, రాజవొమ్మంగి..1 సచివాలయంలో 19 మంది, రాజవొమ్మంగి..2 సచివాలయంలో 9 మంది, శరభవరం..15 మంది, తంటికొండ..9, వాతంగి..3 పించన్లు, వంచంగి..6 పించన్లు మంజూరు అయ్యాయని వివరించారు. 4తేదీన అడ్డతీగల మండల కేంద్రంలో నూతన పించన్లు పంపిణీ జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

పాడేరు,జనవరి 1,ప్రభావార్త



పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వివిద శాఖ అధికారులు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజా ప్రతినిధులు,వివిద సంఘాల ప్రతినిధులు తదితరులు తలారిసింగిలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి పూలబొకెలను ,స్వీట్లను, పండ్లను,డైరీలను,క్యాలెండర్‌లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వారితో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అంతా సందడిగా మారింది.అలాగే ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయాడానికి వచ్చిన వారంతా న్యూఇయర్ కేకును ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావుతో కేకును కట్‌చేయించి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ ఈఈ డివిఆర్‌ఎం రాజు ,వివిద శాఖల అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,వివిద సంఘాల ప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పిఒకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బొర్రా నాగరాజు



పాడేరు,జనవరి1,ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్బంగా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ రోణంకిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పిఒ క్యాంప్ కార్యాలయంలె కలిసి పూలబొకెను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్‌కు,ఎస్‌ఐ లక్ష్మణరావును బొర్రా నాగరాజు కలిసి పూలబొకెలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

పాడేరు,జనవరి1,ప్రభాతవార్త



నూతన సంవత్సరం సందర్బంగా అల్లూరి జిల్లా పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,గ్రామ పెద్ద కొట్టగుల్లి సుబ్బారావుకు పాడేరు పట్టణ ప్రజలు ,గ్రామ సచివాలయం వాలంటీర్లు, సిబ్బంది,పట్టణ ప్రజలు,వార్డు సభ్యులు పూలబొకెలను,స్వీట్లను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.సర్పంచ్ ఉషారాణి,సుబ్బారావులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన వివిద వర్గాల ప్రజలు,వివిద సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఉద్యోగులు,కార్మీకులతో పాడేరు మేజర్ పంచాయితీ కార్యాలయం అంతా సందడి నెలకొంది.

## అమ్మవారి ఆలయం వద్ద అన్నభోజన ప్రసాద కార్యక్రమం

పాడేరు, జనవరి 1,ప్రభాతవార్త



నూతన సంవత్సరం సందర్భంగా మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు.ఈ సందర్బంగా భక్తులు అమ్మవారినిదర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.న్యూఇయర్ సందర్బంగా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో దాతలు కె.మురళికృష్ణ,శ్రీదేవి దంపతులు విజయేంద్ర,హార్షితల ఆర్ధిక సహాయంతో అన్నదాన కార్యక్రమం ఆలయం ఆవరణలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వర్తక ,ఉద్యోగ,ఎలక్ట్రీషియన్ సంఘాల ప్రతినిధులు రొబ్బిశంకరరావు, ఇమ్మిడిశెట్టి అనీల్, డివిఎన్ అప్పలరాజు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,ఉప్పల వెంకటరత్నం, కారందేముడు,చెమిటి సన్యాసిరావు,శివరాత్రి సురుష్‌కుమార్,వెంగడ బలరామ్‌మజ్జి,పాండురంగ,సందడి దామోదరం,టి. సత్తిబాబు,పి.విక్టరి,జె.కృష్ణారావు,ఎ.మధు,అధ్యాత్మిక సభ్యులు కొట్టగుల్లి రామారావు, కార్తిక్,దాసరినాగు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలను జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీలు : జెడ్డంగి పిహెచ్‌సీ పరిసరాలపై అసహనం

రాజవొమ్మంగి, జనవరి 1, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, జెడ్డంగి పిహెచ్‌సిలను ఆదివారం రాత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యాధికారి జమాల్ బాషా ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి పిహెచ్‌సిలో బెడ్స్ అవసరమని డా.శ్రీదుర్గ తెలిపారు. రాత్రివేళల్లో పేషెంట్లకు మందులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా మందులను తెచ్చి పెట్టుకోవాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. బెర్త్‌వెయింటింగ్ హాలులో ఉన్న కాకూరి గాయిత్రి అనే గర్భిణీని చూసారు.జిల్లాలో గల 64 పిహెచ్‌సిల్లో 15 వేల కోవిడ్ పరీక్షలను కిట్లు ఉన్నాయని, ఇప్పటికే 15 వందల మందికి కోవిడ్ పరీక్షలు చేయగా నెగిటివ్ రిపోర్టులు వచ్చాయన్నారు.జిల్లాలో 3968 మంది ఆశవర్కర్లు ఉన్నారన్నారు. వారిలో అక్ష్యరాస్యత పెంపుకు ఓపెన్ పరీక్షలు వ్రాయాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం జెడ్డంగి పిహెచ్‌సిని తనిఖీ చేసారు. రోగుల బెడ్స్‌పై బెడ్‌షీట్లు లేకపోవడం, తుప్పు పట్టిన సామాన్లు, పిహెచ్‌సి ఆవరణలో పిచ్చిమొక్కలు ఉండటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసి పిహెచ్‌సిలో అసలు వైద్యాధికారి ఉంటున్నారని అని స్టాఫ్‌నర్స్‌ని అడగటం జరిగింది. తనిఖీల సమయంలో వైద్యాధికారి లేరు. నైట్ వాచ్‌మెన్ లేరని, కంటినిజెంట్ వర్కరు లేరని స్టాఫ్‌నర్స్ తెలిపారు. అటెండర్‌ను క్లీనర్‌గా వాడుకోవచ్చునని ఆయన అన్నారు. రంపచోడవరంలో సోమవారం అన్ని పిహెచ్‌సిల వైద్యాధికారులుతో సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతీ రోగికి వైద్యం అందాలన్నారు. ఇకనుండి ఆకస్మిక తనిఖీలు చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

అరకులోయ, జనవరి 1, ప్రభాతవార్త



అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణకు ఆదివారం ప్రముఖులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు, వైకాపా నాయకులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. 2023లో అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు నూతన సంవత్సరం శుబాకాంక్షలు తెలిపేందుకు ఉద్యోగులు, ప్రముఖులు, వైకాపా నాయకులు, అభిమానులు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, వ్యాపారస్థులు, మానవ హక్కుల నేర నిరోధక సంఘం నాయకులు, ప్రతినిధులు, యాత కార్పోరేషన్ డైరెక్టర్ తదితరులు అదిక సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు చేరుకుని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో ఉదయం నుండే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందడి సందడిగా మారిపోయింది. నూతన సంవత్సరం వేడుకంతా అక్కడే దర్శన మిచ్చింది. తమకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కూడా నూతన సంవత్సరం శుబాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర ప్రజలు, అల్లూరి జిల్లా ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తన ప్రత్యేక నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ లో జరగబోయే ఎన్నికల్లో అఖండ విజయం సాదించి, తిరిగి సిఎం అవుతారన్నారు. 175 సీట్లు కైవసం చేసుకుని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తారని చెప్పారు.



## కొత్త సంవత్సరంలో ఆనందంగా గడపాలి

### హెచ్‌ఆర్‌పిసిఎ -కె.కృష్ణకుమారి, పి.ధర్మ

అరకులోయ, జనవరి 1, ప్రభాతవార్త



కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబాలతో ఆనందంగా గడపాలని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు కె కృష్ణకుమారి, ఆ సంఘం ఏఎస్‌ఆర్ జిల్లా అధ్యక్షుడు పి ధర్మ, సంఘం ప్రతినిధులు మహేష్, రాజేష్, నాగేశ్వరావు ఆకాంక్షించారు. ఆదివారం నూతన సంవత్సరం వేడుకల్లో బాగంగా హెచ్‌ఆర్‌పిసిఎ బృందం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, ఏపి ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు, మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబుతో పాటు ఏఎస్‌ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ అభిషేక్, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి డి బాబు, అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పాడేరు మండలాల సిఐ, ఎస్ఐ లను ప్రత్యేకంగా కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి, ధర్మలు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అల్లూరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు నూతన సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు పొందాలన్నారు. ఈ కార్య క్రమంలో హెచ్‌ఆర్‌పిసిఎ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్మని కలలకు ఆహ్వానం.. చక్కని చెలిమికి శ్రీకారం

### అంబరాన్నంటిన న్యూఇయర్ సంబరాలు - ముగ్గుల, డ్యాన్స్ పోటీలు

కొయ్యూరు, జనవరి1, ప్రభాతవార్త



'కమ్మని కలలకు ఆహ్వానం..చక్కని చెలిమికి శ్రీకారం..హ్యాపీ న్యూఇయర్' అంటూ మండలంలో న్యూయియర్ సంబరాలు అంబరాన్నంటాయి. 2022వ సంవత్సరానికి వీడ్కోలుచెప్పడంతోపాటు, 2023వ సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు శనివారం రాత్రినుండే ప్రజలు, ముఖ్యంగా యువత ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించుకున్నారు. మండలంలోని పలుగ్రామాల్లో యువత నృత్యాలతో సందడిచేసారు. అన్నివర్గాలప్రజలు ఒకరిరొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇందులోభాగంగా ఆదివారం మండలకేంద్రంలో ఎంపిపి బడుగురమేష్ నేతృత్వంలో ముగ్గుల,డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలతో మండలకేంద్రం నూతనసంవత్సరసందడితో నిండిపోయింది. ముగ్గులపోటీల్లో కంచంభూలక్ష్మి, పి.వెంకటలక్ష్మి, జె.భారతి, కె.గౌరి, అలాగే డ్యాన్స్ పోటీల్లో ఎస్.ఆశాజ్యోతిటీం(కెజిబివి), జె.చిరుటీం (ఎపిఆర్‌ఎస్), దుమంతికిరణ్‌టీం(కొయ్యూరు) అలాగే సోలోడ్యాన్స్ లోకూడా ఇద్దరు విజేతలుగా నిలిచారు. వీరికి ఎంపిపి బడుగురమేష్, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, నేతలు ఇరువాడదేముడు, ఎస్.సూరిబాబు, గోకిరిచిన్నారావు, బల్లాప్రసాద్, ఆర్ఐ దుమంతిసత్యనారాయణ తదితరుల చేతులమీదుగా బహుమతులు అందించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ-మండలకేంద్రంలో న్యూఇయర్ వేడుకల నిర్వహణ సాంప్రదాయం దివంగత మాజీఎంపిపి బడుగురామరాజ్యం ద్వారా ప్రారంభమైందని, ఆయన భౌతికంగా లేకపోయినా అతను ప్రారంభించిన ఈ సాంప్రదాయం ఎంతోమంది యువతలో ఉత్సాహాన్ని నింపుతోందని అన్నారు. రానున్నరోజుల్లో ఈ వేడుకలను మండలపరిధిదాటి నిర్వహించనున్నట్టు ఎంపిపి బడుగురమేష్ తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రపాలెంసర్పంచ్ పీటాసింహాచలం, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, బడుగురామకృష్ణమాస్టారు, పెద్దసంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## 32 కిలోల గంజాయితో ఆరుగురు అరెస్టు

### పోలీసుచాకచక్యం.. బయటపడిన అక్రమ రవాణా

కొయ్యూరు, జనవరి 1, ప్రభాతవార్త



పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకుని ఆరుగురు నిందితులను అరెస్టుచేసిన సంఘటనిది. వివరాలిలా ఉన్నాయి. కొయ్యూరుసిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్, సిబ్బంది మండలంలోని చీడిపాలెంశివారులో ఆదివారం వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా చింతపల్లి నుండి కాకరపాడు మీదుగా ఏలేశ్వరం రెండుబైక్‌లపై వెళ్తోన్న ఆరుగురువ్యక్తులు తూర్పుగోదావరిజిల్లా,కుందూరుకు చెందిన సుంకరసూర్యప్రకాష్, రాజవమ్మంగికి చెందిన మాధవరపుసురేష్‌బాబు, చింతపల్లికి చెందిన గొర్లె శాంతికుమార్, పాంగిసురేష్, కొర్రా ఆనంద్, వంతలరామకృష్ణ మొదలుగువారు పోలీసులనుచూసి వెనక్కివెళ్లిపోయే ప్రయత్నంచేస్తుండగా ఇది గమనించిన పోలీసులు వారిని వెంబడించి తనిఖీచేయగా వారివద్దనున్న లగేజీబ్యాగుల్లో 32కిలోల గంజాయి పట్టుబడింది. దీనితో వారివద్దనుండి ఒకబైక్, స్కూటీ, ఆరుమొబైల్‌ఫోన్లు స్వాధీనంచేసుకుని వారిని అరెస్టుచేసినట్టు పోలీసులు ఒక ప్రకటనలో వివరించారు. కాగా చాకచక్యంగా వ్యవహరించి గంజాయినిందితులను పట్టుకున్న పోలీసుల తీరును పలువురు అభినందిస్తున్నారు.

## పేదలకళ్లల్లో ఆనందం..న్యూఇయర్ ఉత్సవం

### 40మంది నిరుపేదలకు అన్నదానం, రగ్గుల పంపిణీ

కొయ్యూరు, జనవరి1, ప్రభాతవార్త



నిరుపేదల కళ్లల్లో ఆనందం చూడటమే నిజమైన నూతనసంవత్సరంరోజు నిజమైన ఉత్సవమని భావించిన ఆ దాతలు నూతనసంవత్సర ప్రారంభమైన ఆదివారం 40మంది నిరుపేదలకు అన్నదానంచేసి, రగ్గులు పంపిణీ చేసారు. మండలానికిచెందిన అల్లూరి యువగిరిజన సేవాసంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు టి.మల్లేసు నేతృ త్వంలో దాతలు శిరీషామేడమ్, రిబ్కామేడమ్, తిరుపతివా ర్డెన్,హరిదేవ్ వార్డెన్, గోపాల్ పిఇటి, శ్రీనివాస్, గణేష్, సురేష్‌మాస్టారు, భాగ్యలతమేడం, నర్సింగ్‌మాస్టారు సహాయంతో నర్సీపట్నంలోకొత్తసంవత్సరం వేడుకల్లో భాగంగా ఈ మహోన్నత కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా దాతలకు అల్లూరియువ గిరిజనసేవాసంఘం అధ్యక్షులు మల్లేసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘంసభ్యులు తిరుపతివార్డెన్, లక్ష్మణ్‌మాస్టారు, గోపి, రామరాజుమాస్టారు, చిట్టియ్యమాస్టారు, నూకరాజు, లక్ష్మణ్, సన్నీ, పవన్, రాజు పాల్గొన్నారు.

## కెఎన్‌ఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

గాజువాక, జనవరి 1, ప్రభాతవార్త



నూతన సంవత్సరం 2023సందర్బంగా గాజువాక పాత కర్ణవానిపాలెం బిజెపి గాజువాక అసెంబ్లీ కో-ఆర్డినేటర్ నర్సింగరావు క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిద సంఘాల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా నరసింగరావు మాట్లాడుతూ నూతన సంవత్సరం 2023లో ప్రపంచ ంలో గల మానవాళి అంతా ఆరోగ్యంగా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు. నూతన సంవత్సర సందర్బంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎన్‌ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వారికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు శ్రీరాములు తదితరులకు బీజెపి నాయకులు సోంబాబు, కిలాని ముసలయ్య, జిలకర్ర రమణ, కోసూరు తాతారావు, నాగేశ్వరరావు, రోహిణి, జిలకర్ర భువనేశ్వరి, కట్టపద్మ, పేర్ల అప్పారావు, అబ్బాస్, రాహూల్, రామునాయుడు తదితరులకు, కాపు సంఘం నాయకులు అమ్మాజమ్మ, బాలచెరువు శివాలయం కమిటీ ప్రతినిధులు నానాజీ, బాక్సింగ్ సంఘం ప్రతినిధులు గంట నూకరాజు, ప్రేమ్, సన్నీ, వెంకటేశ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్



గాజువాక, జనవరి1, ప్రభాతవార్త

నగరంలోని బీజెపి కార్యాలయంలో నూతన సంవత్సరం 2023క్యాలండర్‌ను ఎంపీ జీవీఎల్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, గాజువాక బిజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జీవీఎల్ మాట్లాడుతూ సంవత్సరంలో అందరూ బాగుండాలి రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ముఖ్యమంగా విశాఖ నగరంలో ఐటి, పారిశ్రామిక రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే విధంగా తాను కృషి చేస్తానని చెప్పా్రరు. కార్యక్రమంలో ముసలయ్య, తాతారావు, నాగేశ్వరరావు, రోహిణి, భువనేశ్వరి, కట్టపద్మ, పేర్ల అప్పారావు, లోకేష్, అబ్బాస్, రాహూల్, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, అభిమానులు



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

జనవరి ఫస్ట్ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు యలమంచిలి రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ



అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పెద్దఎత్తున అచ్చుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద ఉన్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ నందు శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబురాజు), మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అడవివరం కోఆపరేటివ్ బ్యాంకు క్యాలండర్ ఆవిష్కరణ



సింహాచలం ప్రభాతవార్త

సింహాచలం కోఆపరేటివ్ బ్యాంకు క్యాలండర్‌ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. క్యాలండర్‌లో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లడుతూ ఏడాది ఏడాదికి రెండింతలు అభివృద్ధి చెందాలని కోఆపరేటివ్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ డైరెక్టర్‌లు బోర ప్రసాద్‌రెడ్డి, పాలూరి సూరిబాబు, కోరాడ ఈశ్వరరావు, ఆకుల నాగరాజు, లండ వెంకటరమణ, వేపగుంట బ్యాంక్ మేనేజర్ గంట్ల కిరణ్ తదితరలు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈనెల రెండవ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుంచి 1.00 గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్, కమిషనర్ ప్రజలకు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## విఎంఆర్డీఏ, సిటీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన పదో వార్డు వైసీపీ శ్రేణులు



ఆరిలోవ, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభసందర్భంగా ఆదివారం విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకటరావు, విశాఖ సిటీ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబును స్థానిక 10వ వార్డు ఇంచార్జు జగ్గుపల్లి అప్పలరాజు, పార్టీ సీనియర్ నాయకులు వైదా నారాయణరావు, కంట్రెడ్డి కన్నబాబు, ఒమ్మి శ్రీను తదితర నాయకులు కలిసి పుష్పగుచ్ఛలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఏడువాక



ఆరిలోవ, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరం పురష్కరించుకొని ఆదివారం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబును విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యేగా ఎన్నో సేవలు అందిస్తూ ప్రజలు మన్ననలు పొందతున్న రామకృష్ణబాబు సుఖ సంతోషాలతో నిండు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని దేవున్ని ప్రార్ధిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీవీ చలపతిరావు మరణం తీరని లోటు



గాజువాక, జనవరి 1, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర మెదటి అధ్యక్షులు, మాజీ శాసన మండలి బిజెపి పక్ష నాయకులు పీవీ చలపతిరావు మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారంమే కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నానని గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి చలపతిరావు అని బిజెపి బలోపేతం కోసం ఎంతో పాటుపడ్డారని వారి మరణం తీరని లోటు అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునిని ప్రార్ధిస్తున్నా మన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్‌కు ఇలాంటి పరిస్థితుల్లో మనోధైర్యం కలగాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



గోపాలపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయం ప్రధాన రహదారి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. భీమవరంకు చెందిన బొడ్డు సందీప్ ఓలా ఎలక్ట్రికల్ వెహికల్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నాడు. వృత్తి పనిలో భాగంగా వడ్లపూడి వద్ద నివాసముంటున్నాడు. కాగా ఆదివారం ఉదయం ఆల్టో కారులో వేగంగా వస్తున్న సందీప్ ఆగివున్న లారీని ఢీకొన్నాడు. ప్రమాదంలో సందీప్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా డ్రయివింగ్ సమయంలో సందీప్ పూటుగా మద్యం సేవించి వున్నట్టు ప్రాధమిక సమాచారం. ఎయిర్పోర్టు పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఏపీ

### - విశాఖలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఐటి హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచన

### - ఎంపీ జివిఎల్ నరసింహారావు ఏపి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాసిన లేఖ

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త


నూతన సంవత్సరం సందర్భంగా తీర్మానంగా ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించడానికి రాస్తున్నాను. ఈ రంగానికి అత్యంత ప్రాధన్యత ఇవ్వాలని నేను కోరడానికి కారణం మన రాష్ట్రం అభివృద్ధికి దాని అపారమైన సామర్థ్యం ఐటీ పరి శ్రమలో పనిచేస్తున్న 51 లక్షల మందిలో అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారున్నారు. ఒక అంచనా ప్రకారం మన రాష్ట్రంలో చదివిన వారి కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్న 5 నుంచి 7 లక్షల మంది ఐటీ రంగంలో పనిచేస్తున్నారు. ఇది మొత్తం ఐటీ మానవశక్తిలో 10శాతం కంటే ఎక్కువ అయితే, దేశంలోని ఐటి ఎగుమతులలో మన రాష్ట్రం వాటా 0.1 శాతం మాత్రమే ఇది దిగ్భ్రాంతికరం, బాధాకరం ఐటి మానవ వనరులు మన రాష్ట్రానికి ప్రధాన ఆస్తి, దానిని మన రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించాలి దురదృష్టవశాత్తు, కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రంగానికి తగిన శ్రద్ధ లేదు చాలామంది ఆంధ్రప్రదేశ్ నాయకులు ఇప్పుడు కూడా హైదరాబాద్‌తో ముడిపడి ఉన్నారు. ఐటీ రంగంలో ఏపిని అభివృద్ధి చేయడంలో పూర్తిగా ఆసక్తి చూపడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఐటి రంగానికి బలమైన ప్రోత్సాహాన్ని అందించడానికి విశాఖపట్నం దేశంలోనే ప్రధాన ఐటి గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి మీరు ఈ కింద చర్యలను ప్రారంభించాలని నేను సూచించాలనుకుంటున్నాను. కొత్త ఐటి కంపెనీల ద్వారా శాటిలైట్ సెంటర్ల ఏర్పాటుకు పాలసీని రూపిందించండి కొత్త ఉద్యోగాలను సృష్టించడానికి లేదా ఇప్పటికే ఉన్న ఉద్యోగాలను హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖపట్నంకు మార్చడానికి వారిని ప్రోత్సహించడం కూడా ఇందులో ఉండవచ్చు కొత్త శాటిలైట్ పాలసీలో ఐటి రంగ అభివృద్ధికి విశాఖలో అవసరమైన కార్యాలయ స్థలాలు, మౌలిక సదుపాయాలు, ఇతర లాజిస్టిక్స్ మద్దతును కూడా అందించాలి. ఏపీలో ప్రస్తుతం పనిచేస్తున్న ఐటీ కంపెనీలకు గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయండి ఇది రూ. 90 కోట్ల చిన్న మొత్తామే కాని సకాలంలో అటువంటి ప్రోత్సాహకాలను విడుదల చేయకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై తీవ్రమైన సందేహాలను సృష్టిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్‌కు రావాలని యోచిస్తున్న కంపెనీలకు విశ్వాసం కలిగించదు. అవసరమైన స్టార్టప్ వ్యవస్థను సృష్టించడం ద్వారా ఆవిష్కరణల కోసం విశాఖపట్నంను ప్రధాన స్టార్టప్ నగరంగా నిర్మించండి. ఈ ప్రయోజనం కోసం తక్షణమే సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియాకి పదివేల చ.అ ఆంధ్రా యూనివర్సిటీలో అత్యాధునిక ఇంక్యుబేషన్ సెంటర్‌ను తక్షణమే ఏర్పాటు చేసేందుకు అడుగుల బిల్డింగ్, శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు9 ఒక ఎకరం స్థలం, అదేవిధంగా రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌లో స్థాపించబడిన సెంటర్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌కి రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయల సహకారం అందించాలి. విశాఖపట్నం ఒక ప్రధాన స్టార్టప్, ఇన్నోవేషన్స్ సిటీగా ఆవిర్భవించాలంటే ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేషన్స్ ఫండ్ ఏర్పాటులో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం, మద్దతు ఇవ్వడం అవసరం గుజరాత్ వంటి రాష్ట్రాలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఐటీ రంగంలో మంచి ప్రగతిని సాధిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త అభివృద్ధి చెందుతున్న రంగాలలో నైపుణ్యాలను అందించడానికి వారి నైపుణ్యం శిక్షణ కేంద్రాలను స్థాపించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను ఆహ్వానించడం ద్వారా విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర కేంద్రాలలో ఎమర్జింగ్ టెక్ స్కిల్లింగ్, ఎకోసిస్టమ్ నిర్మించడంలో సహాయం చేయండి ఐటీ పరిశ్రమ భారీ రెండంకెల వృద్ధిని సాధిస్తోంది. రాబోయే నాలుగేళ్లలో పరిశ్రమకు అదనంగా 40 లక్షల నైపుణ్యం కలిగిన ఐటీ యువత అవసరం, ఆంధ్రప్రదేశ్ లోని యుతకు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాలను అందించడానికి, మన యువత ఈ మంచి జీతంతో కూడిన ఉద్యోగాలను పొందడానికి ఇది ఆంధ్రప్రదేశ్ కు ఒక సువర్ణావకాశం మరీ ముఖ్యంగా విశాఖపట్నం దేశంలోనే ప్రధాన ఐటీ గమ్యస్థానంగా ఎదగడంలో సహాయపడటానికి ఈ ఉద్యోగాలలో పెద్ద సంఖ్యలో విశాఖలో సృష్టించబడేలా మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడం వల్ల కేంద్ర ప్రభుతవ్వ చేపట్టిన అనేక కార్యక్రమాలు అమలు కావడం లేదని చెప్పడానికి బాధగా ఉంది. అనేక ఐటీ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ స్పందన అనుకూలంగా లేదు. రాజకీయాలను పక్కనపెట్టి పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులు ఆశ్వనీవైష్టవ్ రాజీవ్ చంద్రశేఖర్, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖలోని సెక్రటరీ, ఇతర సీనియర్ అధికారులతో చర్చలు జరిపి పార్లమెంట్‌లో విశాఖపట్నం భారీ సామర్థ్యాన్ని హైలెట్ చేయడానికి నేను వ్యక్తిగతంగా అనేక ప్రయత్నాలు చేశానని గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ భారత ప్రభుత్వం విశాఖపట్నన్ని, ప్రధాన ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో మన ప్రయత్నాలు చేయాలని, సరైన చొరవ తీసుకోవాలని ఐటీ శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ పిలుపు నిచ్చారు.

## విశాఖ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి గుత్తల గోపికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన బైపా అరుణ్‌కుమార్



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

విశాఖపట్నం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి జిల్లా జడ్జి గుత్తల గోపిని రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ నూతన సంవత్సరం సందర్భంగా మర్యాదపూర్వకంగా ఆయన బంగ్లాలో కలిసి వారిలో న్యాయవాదులు వాగుపల్లి చిన్నారావు టీవీ రమణ గుడిపల్లి సుబ్బారావు డాక్టర్ చిగురుపల్లి బోసు బాబు సంపత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాదరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.



బీజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముసలయ్య, తాతారావు, నాగేశ్వరరావు, రోహిణి, భువనేశ్వరి, పద్మ, అప్పారావు, అబ్బాస్, రాహూల్, రామునాయుడు ఉన్నారు. (గాజువాక, ప్రభాతవార్త)

## శ్రీ వైకుంఠ నారాయణోపాసన మారుతిగా యోగసిద్ధాంజనేయ స్వామి



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యానగర్లో గల శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం శ్రీ వైకుంఠ నారాయణోపాసన మారుతిగా శ్రీ యోగసిద్ధాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు.ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపంచరాత్ర ఆగమ సంప్రదాయంలో స్వామివారికి ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదములు అందజేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఆలయ కమిటి సభ్యులు పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.

## మనోరంజకంగా చలనచిత్ర గీతాలాపన



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని మెలోడి క్రియేటర్స్ శృతిలయ, రాసరాగ మాధురి సంగీత సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం విశాఖ పౌర గ్రంధాలయలో ఆహ్వానం పేరిట సీని సంగీత విభావరి నిర్వహించారు. శృతిలయ ప్రభాకర్ ఎన్ రాజేశ్వరి పాడిన వేషము మార్చెను, ఎమ్మెస్ మాధవ్ కృష్ణ హారిక పాడిన వేళా లేదా హేమంత్, సాత్వికపాడిన ఈనాడే ఏదో జరిగింది. కదలి నిహారిక పాడిన కోకిల్ కోకిల కో అన్నది. మెలోడీ సత్యనారాయణ శైలజా మెరాజ్ పాడిననీవు నాపక్కనుంటే హాయి ఎస్ఎస్ఎన్ రాజు, పద్మావతి పాడిన ఏమి సొంతమిది, రాము,పద్మావతి పాడిన ఈనాటి ఈ బంధం గంటి అభి పాడిన వానా వాన వెళువాయే వంటి ప్రజాధరణ పొందిన గీతాలు ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. రాధారాణి వ్యాఖ్యాతగా వ్యవహరించిన కార్యక్రమంలో కళా పోషకులు పి రవికుమార్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, కళారంగ ప్రతినిధులు చెన్నా తిరుమలరావు,సన్‌మూర్తి, మహ్మద్ ఖాన్ ఫణి భూషణ్, కందర్ప రాధ కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, నేతలు, కార్యకర్తలు



అనకాపల్లి, ప్రభాతవార్త

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని విశాఖ, అనకాపల్లి, జిల్లాలలోని వివిధ శాఖల అదికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కు శుభాకాంక్షలు తెలియ జేసేందుకు పెద్ద సంఖ్యలో వచ్చారు. స్థానిక మింది క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మంత్రికి శుభాకాంక్షలు తెలియ జేశార. అలాగే బ్రహ్మ కుమారీస్ ప్రతినిధులు మంత్రికి శుభాశీస్సులు అంద జేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, నిర్ధేశించిన లక్ష్యాలు విజయ వంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాం క్షించారు. ప్రభుత్వ పధఖాలు ప్రజలకు మరింత చేరువగా తీసుకువెళ్లేందుకు అధికారలు మరింత కృషి చేయాలని కోరారు. అలాగే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి కార్యకర్తలు, నాయకులు వెన్నుదన్నుగా నిలివాలని కోరారు. ఈకార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట జెడ్పిటీసీ దంతులూరి శ్రీధర్



రాజు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, కలగా లక్ష్మీ గున్నయ్య, నాయుడు, మలసాల కిషోర్, అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్, పీ డి గాంధీ వ్యవసాయ మండలిడైరెక్టర్ఆడారి సూరి అప్పారావు, శంకరం సర్పంచ్ రామకృష్ణ సోము నాయుడు, ఎంసీ డైరెక్టర్ శోభ పంచాడి పద్మ,ర వరలక్ష్మీ, పల్లా శ్రీను, రమణ అప్పారావు, బాదపు తాతరావు, పసుపులేటి రామకృష్ణ, వూడి చిన్నబాబు, అనకాపల్లి ఎండివో కార్యాలయం సిబ్బంది కరకశేషు, అనకాపల్లి డీఎస్పీ సునీల్ కుమార్ సీఐ దాడి మోహన్‌రావు, అనకాపల్లి రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై దివాకర్‌యాదవ్, ఏపీఐఐసీ అచ్యుతాపురం జెడ్ ఎం త్రినాథ్, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ సెంటర్ అనకాపల్లి జిఎం శ్రీధర్, ఎంపీఈపీడీసీఎల్ అధికారులు సిబ్బంది పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ నాయకులు





గాజువాక, జనవరి 1, ప్రభాతవార్త

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికి, తిప్పల దేవన్‌రెడ్డిలకు మిత్రులు వైసీపీ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి సెంట్రల్ కమిటీ మెంబర్ అయినా గుడివాడ రామమూర్తి, విశాఖ జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి దొడ్డపురెడ్డి అప్పలరాజులు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి, గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డిలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## కె కె రాజుకు శుభాకాంక్షల వెల్లువ



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు కార్పొరేటర్స్, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహిళలు, నియోజకవర్గం ప్రజలు, అధికారులు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.







కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ డిస్టిక్ అధికారులకు గీతం యూనివర్శిటీ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అడిషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆనంద్ (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## దేవన్‌రెడ్డికి హ్యాపీ న్యూ ఇయర్ తెలిపిన గాజువాక రోజా



విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

హ్యాపీ న్యూ ఇయర్ గాజువాక ఇంచార్జ్ దేవన్‌రెడ్డి రానున్న రోజుల్లో తండ్రికి తనయుడు లాగా ఇప్పటికే దూసుకొని వెళ్ళిపోతున్నారు. రాజకీయాల్లో ఆ భగవంతుడు ఆశ్వీరాదాలతో జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నాగిరెడ్డి పార్టీ పెద్దలు ఆశీర్వాదాలు గాజువాక ప్రజలందరి తరపున మిమ్మల్ని కాబోయే ఎమ్మెల్యేగా చూడాలని అందరూ కోరుకుంటున్నారు. మీరు ఎప్పుడూ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. అందరి తరపున హ్యాపీ న్యూఇయర్ గ్రీటింగ్స్ వైసీపీ మహిళా నాయకులు గాజువాక రోజా తెలిపారు.

## పెరిగిన పెన్షన్ పంపిణీ చేసిన ఉపసర్పంచ్



దేవీపట్నం, జనవరి 1 ప్రభాతవార్త
దేవీపట్నం మండలం చిన్న రమణయ్యపేట పంచాయితీ చిన్న రమణయ్య పేట గ్రామం ఉపసర్పంచ్ బుడ్డిగ శ్రీనివాస్ చేతుల మీదుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దఫదఫాలుగా మూడవ విడత విడుదల చేసిన పెన్షన్ రూ.2500 నుంచి రూ. 2750 లబ్ధిదారులకు ఉప సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. మాజీ జెడ్పీటీసీ మట్ట రాణీ రాంబాబు గండి పోచమ్మతల్లి దేవస్థానం డైరెక్టర్ మనెం సుబ్బారావు పంచాయితీ మాజీ మెంబర్ తాటిపాకల సరోజిని పాల్గొన్నారు. పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేశారు.

## లింగంపేట చర్చిలో అన్నదాన కార్యక్రమం



గొలుగొండ, జనవరి 1 ప్రభాతవార్త
నూతన సంవత్సర సందర్భంగా గొలుగొండ మండలం లింగంపేట పంచాయితీలో ఉన్న ఏసుక్రీస్తు ప్రధాన మందిరం చర్చిలో ఫాదర్ బి.అబ్రహం అధ్యక్షతన క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం లింగంపేట పంచాయితీ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ మరిశా వెంకట రమణ, అనకాపల్లి పార్లమెంట్ పరిధి టిఎన్ ఎస్ఎఫ్ కమిటీ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకుడు పైల వెంకటరమణ ఆర్థిక సహాయంతో దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని చర్చికి కానుకలు అందించారు.

## పెన్షన్ పెంపుపై ప్రజల హర్షం



గొలుగొండ, జనవరి 1 ప్రభాతవార్త
సిహెచ్ నాగపురం గ్రామంలో వైఎస్సార్ పించను పెంపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పించన్ పెంపుదల చేయడం జరిగిందని సర్పంచ్ రఘురామ్ అన్నారు. పించన్ పెంపు అన్ని కార్యక్రమాలు తమ గడప వస్తున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ వివరించారు. వైసీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పెంచిన నూతన పింఛన్ల పంపిణీ

జి.మాడుగుల, జనవరి 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెంచిన నూతన పింఛన్ సొమ్మును కన్వీనర్లు సర్పంచు రాం బాబు, ఎంపిటీసీ సభ్యురాలు ఎం.విజయ కుమారి అడప బాబురావు పింఛనుదారులకు పంపిణీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పింఛను సొమ్మును పెంచి చూపించారని అన్నారు. రానున్న సంవత్సరంలో రూ.3000లకు పెరుగుతుందన్నారు.పెంచిన పింఛన్ సొమ్మును గ్రామ వాలంటీర్లు వార్డు మెంబర్లు సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు టి.ఎల్. మూర్తి, దొర, గోపాలరాజు, పురుషోత్తం, కూర్మన్ రాజు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు

### ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించాలని కలెక్టర్ పిలుపు
### -కలెక్టర్ శుభాకాంక్షలు వెల్లువ.. కలెక్టర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



పాడేరు జనవరి 1,ప్రభాతవార్త
నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు నూతన సంవత్సర శుభా కాంక్షలు వెల్లువెత్తాయి. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యో గులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఓం శాంతి ప్రతినిధులు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యు లు, సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి. భాగ్యలక్ష్మి, ఎపిమెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నర్సింగ రావు, ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ దంపతులు, జెసి జె శివ శ్రీనివాసు, ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ వి అభిషేక్, డిఆర్ఓ బి.దయానిధి, ఉపాధ్యాయులు, కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రతిని ధుల సహకారంతో అధికారులు, సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, ప్రజలకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

## పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్‌కు శుభాకాంక్షల వెల్లువ

పాడేరు, జనవరి1, ప్రభాతవార్త



2023 నూతన సంవత్సరం సందర్భంగా పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్‌కు శుభాకాం క్షలు వెల్లువెత్తాయి. సబ్ కలెక్టర్ కార్యాలయంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి డా.నరసింగరావు, వివిధ శాఖల అధికారులు రెవెన్యూశాఖ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై సబ్ కలెక్టర్ అభిషేక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ మోదకొండమ్మ ఆలయానికి పంచలోహ గంటను బహూకరించిన సబ్ కలెక్టర్



పాడేరు, జనవరి 01,ప్రభాతవార్త
పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్ 17 కేజీల బరువైన పంచలోహాలతో ప్రత్యేకంగా తయారు చేయించిన రూ.25 వేల విలువైన గంటను స్థానిక శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి బహూకరించారు. ఆదివారం ఉదయం తన తండ్రి విజయ్‌కుమార్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న సబ్ కలెక్టర్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పూజలు చేశారు. ఈసందర్భంగా దేవాలయం అర్చకులు సుబ్రహ్మణ్యం సబ్ కలెక్టర్‌కు ఆశీర్వాదాలు అందించారు.

## జగనన్న మాట ఇచ్చారు.. పెన్షన్ పెంచారు

### పెంచిన రూ.2,750ను పెన్షన్ దారులకు అందజేసిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, జనవరి1,ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అవ్వ తాతలకు పెంచిన రూ.2,750లను పాడేరు ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్య లక్ష్మి ఆదివారం ఉదయాన్నే పెన్షన్ దారులకు అంద జేశారు. ఈ సంద ర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో ఏదైతే మాటిచ్చారో ఆ మాటకు కట్టు బడి రూ.2,750 పెన్షన్ సొమ్మును పెంచారని తెలిపారు. జగనన్న చేసేదే చెబుతారని చెబితే చేస్తారని ఈ సందర్భంగా అన్నారు. అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే ఉద్దేశంతో పెన్షన్ సొమ్ములు పెంచినట్లుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ మెడికల్ కౌన్సిల సభ్యులు డాక్టర్ నర్సింగరావు, సర్పంచ్ రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కన్నాపాత్రుడు, వెయ్యాకుల సత్యనారాయణ, నాయకులు వాలంటీర్స్ అసోసియే షన్ అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి శుభాకాంక్షలు వెల్లువ

పాడేరు, జనవరి1,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌కు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరికీ పేరు పేరున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ ఆకాక్షించారు.

## యుటిఎఫ్ సేవలు ప్రశంసనీయం

### డైరీ ఆవిష్కరణలో జిల్లా విద్యాశాఖాధికారి డా.పి.రమేష్

పాడేరు, జనవరి1,ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటి ఎఫ్) సేవలు ప్రశంసనీయమని అల్లూరి జిల్లా విద్యా శాఖ అధికారి డా.పి.రమేష్ పేర్కొన్నారు. పాడేరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఈవో ఛాంబర్లో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉపాధ్యాయ సమస్యలకే పరిమితం కాకుండా సామాజిక సమస్యల్లో కూడా పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. వరదలు, తుఫానులు, కరోనా లాంటి విపత్తు సమయాలలో కూడా యుటిఎఫ్ పోషించిన పాత్ర శ్లాఘనీయమన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం కూడా మోడల్ పేపర్లు రూపొందించి అతి తక్కువ ఖర్చుకే అంద జేయడం యుటిఎఫ్‌కే చెందిందన్నారు. విద్యారంగ పరిరక్షణ కోసం యుటిఎఫ్ చేపట్టిన కార్యక్ర మాలు అభినందనీయమని పేర్కొన్నారు. యుటిఎఫ్ రూపొందించిన డైరీ ఉపాధ్యాయులతో పాటు, ఉద్యోగ వర్గాలందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. సెలవు నిబంధనలు, సర్వీస్ విషయాలతో పాటు ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటిని డైరీ తో పాటు అనుబంధ పుస్త కంగా ఇవ్వటం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం యుటిఎఫ్ ఎప్పుడూ తన వంతు పాత్రను పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, జిల్లా సహ అధ్యక్ష, సి.హెచ్ నాగేశ్వరరావు కార్యదర్శులు, కె.రఘునాథ్, ఎం.ధర్మ రావు, పి.దేముడు ఐటిడిఎ కో కన్వీనర్స్ ఎం.బాబురావు ఎస్.కన్నయ్య ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆనందపురంలో పెరిగిన పింఛన్లు అందజేత

ఆనందపురం జనవరి 1, ప్రభాతవార్త



ఆనందపురం పంచాయితీ సర్పంచ్ చందక లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వ నూతనం గా పెరిగిన రూ.2750 పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పింఛన్ డబ్బులు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో చందక లక్ష్మి, చందక సూరిబాబు, షిణగం రామారావు, చందక అప్పలస్వామి, శంకర్, గ్రామ పంచాయితీ వర్డ్ మెంబర్లు, వాలంటీర్స్, గ్రామస్తులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

### పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, జనవరి1, ప్రభాతవార్త



భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గం మండల పార్టీ ప్రెసిడెంట్లు, జీవీఎంసీ వార్డ్ కార్పొరేటర్లు జీవీఎంసీ వార్డు ప్రెసిడెంట్లు మండల సర్పంచులు మాజీ సర్పంచ్లు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు అనుబంధ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు

ఆనందపురం జనవరి 1 ప్రభాతవార్త



మండలంలోని నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతపురం ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు స్వగ్రహాలకు చేరుకొని అభిమానులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం 10గం.కు కార్యకర్తలు అభిమానులు భీమిలి పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు వద్దకు చేరుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా పలువురు వ్యక్తిగత నూతన క్యాలెండర్లను శాసనసభ్యులు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఆనందపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను ఆర్థిక సహాయంతో జనవరి 2023 క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, సర్పంచ్ లెంక రాంబాబు, కోరాడ రామారావు, కోరాడ రాంబాబు పల్ల రమణ, గవర ఈశ్వర్ రావు, సోమ నాయుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.కోడూరులో కొత్త పెన్షన్ పంపిణీ



మాడుగుల జనవరి 1 ప్రభాతవార్త
మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆదివారం పంపిణీ చేశారు. పంచాయితీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని అందజేస్తూ పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోపరుచుకోవాలని చెప్పారు. జనవరి ఒకటి నుంచి ప్రస్తుతం ఇస్తున్న రూ.2500 పెన్షన్ రూ.2750కు పెంచుతూ అందిస్తున్నందున లబ్ధిదారులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త
యలమంచిలి మునిసిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి, మండలం పరిధిలోని ఏటికొప్పాక మేజర్ గ్రామపంచాయితీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్ పెంపు కార్యక్రమంలో యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షుడు దొర, సీనియర్ నాయకులు కుమార్, రమణ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేశారు. యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి రాము మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో భాగంగా ఏది అయితే మాటిచ్చారో దఫదఫాలుగా పెన్షన్ పెంచుతానని హామీ ఇచ్చారు. ఆ ప్రకారంగా రూ.2500 పెన్షన్‌ని రూ.2,750 పెంచడం జరిగిందని ఈ సందర్భంగా పెన్షన్‌దారులు ఆనందంతో జగన్మోహన్ రెడ్డి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షన్‌దారులు పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారని జడ్పిటిసి సంధ్యారామ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగిరెడ్డి అమ్మాజి అచ్చి నాయుడు ఎంపీటీసీ నాగిరెడ్డి దేవుడమ్మ కర్ణం రవి వైసీపీ సీనియర్ నాయకులు ప్రతాప్ బాబు యూటీఆర్ దేవరపల్లి రమణ జడ్పీహెచ్ స్కూల్ చైర్మన్ ఎంపీపీ స్కూల్ చైర్మన్ మొల్లేటి ప్రసాద్ గ్రామ కన్వీనర్లు వేగి సత్యనారాయణ బుజ్జి మైలారు వెంకటరమణ గొంతు మూర్తి నాగలక్ష్మి నాగబాబు ఎర్రంశెట్టి వెంకట్ రమణ వార్డ్ మెంబర్స్ వీసరపు శీను జామ్ వెంకటరమణ వైసీపీ నాయకులు కార్యకర్తలు వాలంటరీస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి మాతా ఆలయంలో ప్రారంభమైన పారాయణం

మాడుగుల జనవరి1 ప్రభాతవార్త



ధనుర్మాసం పురస్కరించుకొని నూతన సంవత్సరంలో నూతన కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో మాడుగుల మండలం జంపెనలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో ఆదివారం నుంచి లలితా పారాయణం లక్ష్మీ పారాయణం వాసవి మాత అష్టోత్తరం వంటి కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతిరోజు వాసవి మహిళలు ఈ కార్యక్రమాన్ని అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ పుట్ట మోహన్‌రావు తెలిపారు. కింతలి, గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 11 గ్రామాలకు చెందిన వాసవి మహిళలు పాల్గొంటారని తెలిపారు.

## పైల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



మాడుగుల జనవరి 1 ప్రభాతవార్త
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పైలాకు పుష్పగుచ్ఛాలు మిఠాయిలు అందజేసి అభిమాన పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ప్రసాదరావు ఉన్నతపదవులు అలంకరించాలని, ప్రజాసేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ప్రసాదరావు మాట్లాడుతూ ఆ దేవుని దయతో కొత్త సంవత్సరంలో అందరం ఆనందమయ జీవితం గడపాలన్నారు.

## ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు







ఎస్.రాయవరం, జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని కొరుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే గొల్ల బాబు రావును నాలుగు మండలాల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు, పార్టీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రతీ ఒక్కరికి మంచి జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అధికారులు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శుక్రవారం ండలంలోని పలు చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. యువత పలు చోట్ల కేకులు కట్ చేసి బాణాసంచా వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ ప్రసాదరావు ప్రత్యేక గస్తీ నిర్వహించారు.

## రమణీయం కమనీయంగా వెంకన్న పూజ



ఎస్.రాయవరం, జనవరి 1 ప్రభాతవార్త
ధనుర్మాసం వచ్చిందంటే ఏడుకొండల వెంకన్న భక్తులకు పండుగే. స్వామి వారి మాలధారణ చేసి పూజలు చేస్తూ ఆధ్యాత్మికంగా గడపడం విశేషం. శనివారం రాత్రి అడ్డురోడ్డులోని బత్తుల జగదీష్, అచ్చిరాజు సోదరుల ఇంట వెంకన్న పూజ రమణీయం, కమనీయంగా సాగింది. ముందుగా గణపతి, లక్ష్మీ దేవి పూజల అనంతరం కలియుగ వేంకటేశ్వర స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కొరుప్రోలు శ్రీ సీతారామ భజన మండలి సభ్యులచే హరినామ సంకీర్తన (భజన) కార్యక్రమం చేపట్టారు. ప్రముఖ హార్మోనిస్టు మల్లేశ్వరరావు సంగీత సారధ్యంలో భజనమండలి గురువులు యరమాటి సూరిబాబు, గుండ్రోజు రాము ఆలపించిన భక్తిగీతాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి విద్యసహకారం డోలక్ రామ్మూర్తి అందించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న మాలధారులైన భక్తులు, సంగీతం మాష్టారు శర్మ అడ్డురోడ్డు వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ధుని వార్షికోత్సవం



అడ్డతీగల,జనవరి1, ప్రభాతవార్త
అడ్డతీగల మండల కేంద్రం అనిగేరు రోడ్‌లో గల శ్రీ నాగ లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం ధుని సప్తమ వార్షికోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వేకువ జామున సాయిబాబాకు ధుని పూజ, అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు.

## ఇంటర్ కాలేజీ క్రీడల్లో అనూప్ కాలేజీ విద్యార్థి ప్రతిభ



అడ్డతీగల, జనవరి1, ప్రభాతవార్త
గత ఐదు రోజులుగా కాకినాడలో నిర్వహించిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఇంటర్ కాలేజీ ఆటల పోటీల్లో రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలంలో గల అనూప్ డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థి కలింకోట చైతన్య స్వరూప్ 110 మీటర్ల హార్డిల్స్‌లో, 400 మీటర్ల లోను రెండో స్థానంలో నిలిచి రెండు వెండి పథకాలు సాధించినట్లు అనూప్ కళాశాల ప్రిన్సిపల్ చీకట్ల ఆశీర్వాదం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ చీకట్ల ఆశీర్వాదం, కళాశాల ప్రిన్సిపల్ పివి తులసి, లెక్చరర్లు, విద్యార్థులు కలింకోట చైతన్య స్వరూప్‌ను అభినందించారు.

## యలమంచిలి ఎమ్మెల్యే, డిసిసిబి మాజీ చైర్మన్‌కు వైసీపీ శ్రేణుల శుభాకాంక్షలు



యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త
యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మకి యలమంచిలి ఎంపిపి బోధపుగోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త బెజవాడ నాగేశ్వరరావు యలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు దొర నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు యలమంచిలి మండల పరిధిలో నాయకులు మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్లు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్



యలమంచిలి, జనవరి 1 ప్రభాతవార్త
యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజుకీ మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గోమాత పూజ



నక్కపల్లి, జనవరి 1 ప్రభాతవార్త
మండలంలోని రాజయ్యపేట మత్స్యకార గ్రామంలో ఆదివారం ఉదయం ఘనంగా గో-మాత పూజా కార్యక్రమం జరిగింది. ఈ గ్రామంలోని రామాలయం వద్ద సర్పంచ్ పిక్కి అప్పలనర్స ఆధ్వర్యంలో నిర్వహించిన గో పూజలో అనేక మంది మహిళా భక్తులు పాల్గొన్నారు. గురుభవానీ దవరసింగి రాంబాబు మహిళలచే గోపూజ చేయించారు. మహిళా భక్తులు గోమాతను పసుపు, కుంకుమలతో పూజించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గో ప్రదక్షిణ చేశారు. గోమాత విశిష్టత, గోపూజ వల్ల కలిగే ప్రయోజనాల గురించి, హిందూ ధర్మ గొప్పతనం గురించి గురుభవానీ రాంబాబు తెలియజేశారు. గోమాతకు భక్తి శ్రద్ధలతో పూజ చేస్తే వాస్తు, గృహ, గ్రహదోషాలు నివారణమవుతాయని చెప్పారు. ఇందులో పిక్కి కామేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ సేవక్ రాపర్తి సత్యనారాయణ, శ్రీరాములు, చిట్టిబాబు, వాసుపల్లి నూకరాజు, గోసల రాజు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్లు విడుదల

## మీకు అండగా ఉంటా : వీసం



నక్కపల్లి, జనవరి1,ప్రభాతవార్త: మండలంలోని పిఆర్టియు, ఎపిటిఎఫ్‌లకు సంబంధించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్, సౌత్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ చేతులమీదుగా ఆ సంఘానికి చెందిన నాయకులు విడుదల చేయించారు. బిఆర్‌కె ఇంటి వద్ద సంఘ నాయకులు ప్రగడ శివాజీ, వెంకటరమణ, దాడి కొండలరావు, అప్పలరాజు, రంగబాబు తదితరులు ఆ క్యాలెండర్లను ఆయన చేతులమీదుగా విడుదల చేయించారు. ఎంపిపి ఏనుగుపల్లి రత్నం , జెడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ నేతల జయరత్నకుమారితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని వీసం రామకృష్ణ అన్నారు.



# నూతన సంవత్సర వేడుకలతో కళకళలాడిన ప్రజాప్రతినిధుల గృహాలు



నక్కపల్లి, జనవరి 1,ప్రభాతవార్త నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధుల గృహాలు కళకళలాడాయి. ప్రధానంగా రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ గృహానికి, మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలుతో పాటు వివిధ వర్గాలకు చెందిన నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో వివిధశాఖలకు చెందిన అధికారులతో మాట్లాడుతూ ఎస్.రాయవరం జెడ్పిటిసి కాకర దేవి నక్కపల్లి జెడ్పిఇసి గోసల కాసులమ్మ, ఎంపిపి ఏనుగుపల్లిరత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర ్పంచ్ నేతల జయరత్న కుమారి మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ఉపసర్పంచ్ వీసం రాజు, ముద్దాశ్రీను, అల్లాడ కొండబాబు, లొడగుగుల బంగార్రాజు, ఎల్లేటి నారాయణ, నవర నూకరాజు శర్మ, దేవవరపు వెంకట సత్తయ్య, కర్రిబాబు, జూనియర్ కాలేజీ ఛైర్మన్ మాడెం రాజు, వైకాపా నాయకులు వీసం శ్రీనుతో పాటు పలువురు ఉన్నారు.



# చెప్పింది చేయడం జగనన్నకే సాధ్యం - వీసం రామకృష్ణ



నక్కపల్లి, జనవరి 1,ప్రభాతవార్త పేద ప్రజలకు మాటిచ్చి నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది వైస్ జగన్మోహన్‌రెడ్డేనని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. నూతనంగా పెరిగిన వైఎస్సార్ ఫించన్ సొమ్మును ఆదివారం ఉదయం ఫించన్ దారులకు ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు కర్రి బాబీ ్జ, కొల్నాటి నానాజీ, వైకాపా నాయకులు ముద్దా శ్రీను, మీసాల సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ విడుదల






నక్కపల్లి, జనవరి1,ప్రభాతవార్త పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు చేతమీదుగా ఆదివారం తన క్యాంకపు కార్యాయలంలో విడుదల చేశారు. క్యాలెండర్‌తో పాటు సంఘ డెయిరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా, మండల నాయకులు నల్లల చలపతిరావు, డి.వి.సన్యాసిరావు, ప్రగడ శివాజీ, వెంకటరమణ, రంగబాబు, ఉన్నారు. ఇదిలా ఉండగా నక్కపల్లి మండల పరిషత్ వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపిపి ఏనుగుపల్లిన రత్నం, ఎంపిటిసి గోసల కసుమ్మ, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, పొడగట్ల వెంకటేశ్వర్రావులు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



మండలంలోని పెదతీనార్ల, జానకయ్యపేట చర్చిల్లో నూతన సంవత్సర సందర్భంగా పేదలకు వస్త్రసాలు పంపిణీ చేశారు. మాజీ జెడ్పిటిసి కురందాడు నూకరాజు, ఎంపిటిసి మేరుగ నాగేశ్వర్రావులు చేతులమీదుగాఅందజేసిన దృశ్యం. (నక్కపల్లి -ప్రభాతవార్త )

# నేడే అప్పన్న ఉత్తరద్వార దర్శనం

7వపేజీ తరువాయి

భక్తుల దర్శనార్థం ఉంచుతారు. ఆ తరువాత స్వామివారికి మాడవీధుల్లో వైభవంగా తిరువీధి నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు రాజభోగం జరుగుతుంది. ఈ రెండు గంటలు భక్తులకు దర్శనాలు లభించవు. నేడు 7 గంటల తరువాత స్వామివారి దర్శనాలు లభించవు అని, నిత్యకల్యాణం తదితర ఆర్జితసేవలు రద్దు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. అదేవిధంగా ఉత్సవ ప్రత్యేక అధికారి సురేష్‌బాబు మాట్లడుతూ స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని చెప్పారు. క్యూలైన్లలో గాలిలో సోడియం హైక్లోరైడ్ భక్తులకు ఇబ్బంది కలగకుండా పిచ్చకారి చేస్తామని ప్రతి భక్తుడుకి శానిటైజర్ తప్పకుండా అప్లయ్ జరుగుతుందని అన్నారు. ఉత్తరద్వార దర్శనంకు సుమారు 1.3 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. ప్రత్యకంగా చిన్నపిల్లలకు పాలు, నీరు. బిస్కెట్లు అందజేస్తామని అన్నారు. 500 రూపాయల టిక్కెట్లకు క్యూలైన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముస్తాబౌతున్న పెద శేషవాహనం ముక్కోటి దేవతలు శ్రీమన్నరాయణుడిని కనులారా దర్శించుకునే రోజు వైకుంఠ ఏకాదశి. ఈ ఏకాదశి వైష్ణవ భక్తులకు పవిత్రమైనది. తిరుమల సహా అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తరం వైపు ఉండే ద్వారాన్ని తెరుస్తారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుంటే సకల పాప నివారిణితో పాటు వైకుంఠ ప్రవేశం చేసినంత పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఏకాదశి నాడు వ్రతం ఆచరించడం వల్ల శ్రీమన్నారాయణుడిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం, బ్రహ్మ రంధ్రం రెండు తలుపులతో ఇమిడి ఉంటుందని, వీటిని తెరిస్తే యోగి పుంగవులకు భగవంతుడి దర్శనమవుతుందని, అది కేవలం ఈ మార్గశిర మాసంలోనే వస్తుందంటున్నారు. దీనినే ఉత్తర ద్వార దర్శనమని అంటారు. ధనుర్మాసంలో స్వామివారిని ఉత్తర ద్వారముఖంగా చూడాలని పెద్దలు చెబుతారు.

# నూతన సంవత్సరం సందర్భంగా పలు దేవాలయాల్లో విశేష పూజలు

7వపేజీ తరువాయి

పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా వాడవాడలా దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కాయల వెంకటరెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన

# వైసీపీ శ్రేణులు, అభిమానులు

7వపేజీ తరువాయి

కోరారు. ముఖ్యంగా రాజకీయంగా మరోమెట్టు ఎక్కి ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని రాబోయే ఎన్నికలలో వెంకటరెడ్డి ఎక్కడ పోటీ చేసిన గట్టి మెజారిటీతో గెలుస్తారు అని శుభాకాంక్షలు పలువురు నాయకుల ప్రశంసల అందుకోవడం జరిగింది. అనంతరం కాయల వెంటరెడ్డి మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వీర సైనికుడును నా జీవితం ప్రజాసేవకై అంకితం రాబోయే ఎన్నికలలో 175 సీట్లు స్థానాలకు 175 స్థానాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి అందరూ బాగుండాలి అందులో నేను ఉండాలి అనే వ్యక్తిత్వం నాది, నాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్క నాయకులు కానీ కార్యకర్తలు కానీ అభిమానులు కానీ అందరూ కూడా ఈ నూతన సంవత్సరం నుంచి మీ అందరూ కలలు నేరవేరాలని ఆ భగవంతున్నీ కోరుకుంటున్నాను అని తెలియజేయడం జరిగింది. కాయల వెంకటరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# పీవీ చలపతిరావు కన్నుమూత

విశాఖపట్నం, జనవరి 1, ప్రభాతవార్త

బిజెపీ సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పీవీ చలపతిరావు ఆదివారం కన్నుమూశారు. ఆయన అనకాపల్లి ఎంపీగా కూడా గతంలో ఎన్నికైయ్యారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, తీవ్ర అస్వస్థతకు గురైన నేపధ్యంలో ఆయనను ఆరిలోవ పినాకిల్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆయనకు వైద్య సేవలు అందించినా ఫలితం లేక ఆయన చివరిశ్వాస విడిచారు. పివి చలపతిరావు కుమారుడు పివి మాధవ్ ప్రస్తుతం ఉత్తారాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యునిగా కొనసాగుతున్నారు. ఈ నేపధ్యంలో చలపతిరావు భౌతిక కాయన్ని ఇసుకతోట పితాపురం కాలనీకి తరలించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ప్రభుత్వ పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన కె కె రాజు

7వపేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పద్మావతి, కె పి రత్నాకర్, చిరంజీవి, అచ్చుతారపు, ప్రసాద్ నరసింగ్, శ్రీను, లక్ష్మీ రెడ్డి నాగరాజు, సచివలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

7వపేజీ తరువాయి




కార్యాలయంలో ఆదివారం తనను కలిసిన అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజలు సహకారం అందిస్తున్నారని, ఇదే సహకారాన్ని కొనసాగించాలని కోరారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ సంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ప్రతీఒక్కరూ అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డిఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో వి.మణిరామ్, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, సమాచార శాఖ ఉన్నారు. అనంతరం కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.

## సంజీవని నిధి-డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు కలెక్టర్, ఉద్యోగులు భారీ విరాళాలు




నిరుపేదలు, నిరాశ్రయుల కొరకై ఈ కింది తెల్పిన అవసరాల నిమిత్తమై సంజీవని నిధి-డిస్ట్రిక్ట్‌రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేశారు. అసాధారణమైన, ప్రత్యేక సందర్భాల్లో వైద్య ఖర్చులు. శారీరకంగా ఛాలెంజ్డ్, మెంటల్లీ ఛాలెంజ్డ్, అనాథలు, హెచ్ఐవి, లెప్రసీ పేషెంట్లు, కోవిడ్ ప్రభావిత కుటుంబాలు మొదలైన వారికి మద్దతు. అనాథలకు, ప్రత్యేకంగా గుర్తించబడిన కేసులకు ప్రాథమిక విద్య అవసరం. పేద మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక విద్య, మద్దతు. పోషకాహార లోపం ఉన్నవారు, అనాథలు మొదలైన వారికి ప్రత్యేక పోషకాహార మద్దతు. ఈ సందర్భంగా తెల్పిన అవసరాల గూర్చి, నిరుపేదలు, నిరాశ్రయులు స్పందన విభాగం, కలెక్టర్ వారి కార్యాలయం, విశాఖపట్నం నందు సంప్రదించినచో వారి దరఖాస్తును స్వీకరించబడును. దరఖాస్తును పూర్తిగా పరిశీలించి, అర్హులైన వారికి సంజీవని-డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం చేయబడును. అదేవిధంగా, ఈ సహాయ నిధికి విరాళాలు ఇవ్వదల్చినవారు డిడి, చెక్కు రూపేణ సంజీవని డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వగలరన్నారు. నగదు రూపేణ స్వీకరించబడదు. డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున తన ఒక నెల జీతం రూ. 1,10,000 చెక్కు రూపంలో విరాళం అందించారు. కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఉద్యోగులు రూ. 12,500 డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు ఇచ్చారు. రెవెన్యూ, విఎంఆర్డీఏ తదితర 29 శాఖలకు చెందిన ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి చెక్కుల రూపంలో రూ. 9,82,998 డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందించారు. మొత్తంగా ఆదివారం రూ. 10,92,998 డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌కు అందాయి.

# ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి అండర్ -19 హాకీ పోటీలు

## - ప్రపంచ స్థాయిలో నక్కపల్లి హాకీ కనిపించాలి ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి, జనవరి 1,ప్రభాతవార్త మూడు రోజుల పాటు నక్కపల్లి బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో 3 రోజుల పాటు ఎస్‌జిఎఫ్ అండర్ -19 బాలురు, బాలికల హాకీ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానా న్ని కడప దక్కించుకోగా, ద్వితీయ స్థానాని న్ని నోల్లూరు, తృతీయ స్థానం విశాఖపట్నం దక్కించుకుంది. బాలికల




విభాగంలో ఈస్ట్‌గోదావరి ప్రధమస్థానంలో నిలవగా, ద్వితీయ స్థానం కడప, తృతీయ స్థానం ప్రకాసం దక్కించుకునా న్నయి. విజేతలకు పాయకరావుపేట శాసన సభ్యులు ఎస్సీ ్న, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబురావు చేతులమీదుగా రాష్ట్రస్థాయి కప్‌లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నక్కపల్లి బలిరెడ్డిసత్యవతి హాకీ క్లబ్ ప్రపంచస్థాయిలో ఆడాలని, అది నేను చూడాలని అన్నారు. హాకీక్లబ్ అభివృది ్ధకి సహకరిస్తానన్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమం జెడ్పిటిసీ, ఎంపిపి ఏగుపల్లిరత్నం, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, మండల పార్టీ అద్యక్షులు పొడగట్లపాపారావు, ఛైర్మన్‌కర్రి పద్మ, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సీనియర్ వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, ఉపసర్పంచ్ వీసం రాజు, అండర్ -19 కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర పరిశీలకులు శ్యామల, హాకీ క్లబ్ అధ్యక్షులు బి. సూరిబాబు, కొల్నాటి తాతాజీ, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, కె.దుర్గా ప్రసాద్, కె. నానాజీ, రామచంద్రరావు, ప్రసాద్, రమణ తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు





నక్కపల్లి, జనవరి 1,ప్రభాతవార్త నూతన సంవత్సరం సందర్భంగా పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావుకు ఆ పార్టీ నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు ఆద్వర్యంలో శుభాకాంక్షలు తెలపగా, ధర్మవరానికి చెందిన అచ్చుత్‌కుమార్ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కలసి శుభాకాంక్షలు చెప్పగా, నక్కపల్లి పరిషత్ అధికారి దెందుకూరి సీతారామరాజుకు టీడీపీ నాయకులు కుంచే మధు, అయినంపూడి అప ్పలరాజు, పల్లా రాంబాబులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఫార్మా ఉద్యోగాల సమస్యలపై అఖిలపక్షంతో వైసిపికి సంబంధం లేదు

## మండల పార్టీ అధ్యక్షులు రామారావు

పరవాడ, జనవరి 1, ప్రభాతవార్త

ఫార్మా ఉద్యోగాల సమస్యలపై అఖిలపక్షంతో వైసిపికి సంభందం లేదని మండల వైసిపి అద్యక్షులు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల తమ మాజీ మండల పార్టీ అద్యక్షులు బొద్దపు చిన్నారావు ఫార్మాసిటిలో నిర్వాసితులకు ఉద్యోగాల కల్పన కోసం పోరాటం చేయడానికి ఈనెల 3వ తేదీన పరవాడలో అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసిందని అయితే ఈ విషయంలో తమ పార్టీకి ఎటువంటి సంభందం లేదని అంటు తమ పార్టీ నాయకులు ఇ విషయం గమనించాలని తాము కోరుతున్నామని అన్నారు. ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు కూడా ఈ విషయం గమనించాలని అన్నారు. ఫార్మా ఉద్యోగాలు కల్పన కోసం తమ ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వాసితులకే మొదటి ప్రాధాన్యత నిస్తున్నామని అన్నారు.

# ఎంత నిర్లక్ష్యం.. రోడ్డుపై మట్టితో సాగని ప్రయాణం

కొయ్యూరు, ప్రభాతవార్త

నిర్లక్ష్యమో? లేక ఎవరేమి చేస్తారులేనన్న నైజమో? తెలియదుగాని ఆ కాంట్రాక్టర్ నిర్వాకానికి ప్రయాణీకులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీలోని ఎన్నోగ్రామాలకు చింతవానిపాలెంనుండే ప్రయాణం సాగించాల్సి ఉంది. ఇటీవల చింతవానిపాలెం నుండి బాలరేవులవరకుగల కేబుల్‌నిర్మాణం కొరకు కాంట్రాక్టర్ జెసిబిలతో రోడ్డుప్రక్కగా గోతులుతవ్వి ఆ మట్టిని రోడ్డుపైనే వదిలేసి పనిమధ్యలో ఆపేసారు. దీనితో ముందే ఇరుకైన ఘాట్‌రోడ్డు కావడంతో వాహనాలు ఈ రోడ్డుగుండా ప్రయాణం సాగించడం నరకమైపోయింది. ఎప్పుడేమి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఇప్పటికైనా రోడ్డుపై గుట్టలుగా ఉంచిన ఈ మట్టిని తొలగించకపోతే ఈ రోడ్డులో పెనుప్రమాదాలు జరగవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.



### నూతన సంవత్సర వేడుకల్లో విషాదం

## కబడ్డీ ఆడుతూ యువకుడు మృతి



**విజయనగరం (ప్రభాత వార్త) :**
విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. నూతన సంవత్సరం అనగానే ఎన్నో కొత్త ఆశలతో ఉంటారు. గత ఏడాది సాధించలేనిది, సాధ్యం కానివి ఎలాగైనా నూతన సంవత్సరంలో సాధించాలని కలలు కంటారు. అయితే విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. కబడ్డీ పోటీలలో పాల్గొన్న ఓ యువకుడు మృతి చెందడం కలకలం రేపింది. అప్పటివరకూ ఎంతో ఉత్సాహంగా కబడ్డీ ఆడిన యువకుడు ఇక తమ మధ్య లేడంటూ తోటి ఆటగాళ్లు, కుమారుడి మరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**అసలేం జరిగిందంటే...:**

నూతన సంవత్సరం వచ్చిందంటే చాలు కొన్నిచోట్ల పరుగు పందెలు, ఎడ్ల పందెలు, కబడ్డీ, సింగింగ్ కాంపిటీషన్ ఇలా తోచిన విధంగా ఈవెంట్స్ నిర్వహిస్తుంటారు. విజయనగరం జిల్లాలో నూతన సంవత్సర వేడుకల్లో అపశ్రుతి నెలకొంది. పూసపాటిరేగ మండలం వెంపడం గ్రామంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించాలనుకున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశారు. చుట్టుపక్కల గ్రామాల జట్లు సైతం కబడ్డీ పోటీలో పాల్గొన్నాయి. కొవ్వాడ, ఎరుకొండ, యోరుకొండ, అగ్రహారం గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కొవ్వాడ ఎరుకొండ జట్లు కబడ్డీ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. కూతకు వచ్చిన వెంపడాం క్రీడాకారుడ్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు యోరుకొండ ఆటగాడు రమణ. ఆ వెంటనే వెనక ఉన్న ఇతర క్రీడాకారులంతా రమణపై పడ్డారు. దీంతో రమణ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ప్రాణం పోయింది. కబడ్డీ ఆటలో తోటి ఆటగాళ్లు మీద పడటంతో ఊపిరాడక చనిపోయాడా? లేదంటే ఆటలో ఇంకేదైనా జరిగిందా అన్న అనుమానాల మధ్య రమణ డెడ్‌బాడీని కేజీహెచ్‌కు తరలించారు. బాధిత కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఆటకు వెళ్లొస్తానన్న రమణ శవమై కనిపించడంతో తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడు చనిపోవడంతో రమణ కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**రామభద్రపురం, జనవరి 1 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి రాష్ట్ర పాలక వర్గం కార్యదర్శి, వైస్ ప్రెసిడెంట్, పంచాయతీ అధికారిని సుప్రియ సిబ్బంది పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎ.పి రాష్ట్ర కార్యదర్శి చింతల రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆనందంగా, ఆర్థికంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని భగతంతుని ప్రార్థిస్తున్నామన్నారు. బతుకులో ఎన్ని అవరోధాలు ఎదురైనా, ఎవ్వరు నేను ఈ రోజు కార్యదర్శి పదవి అలంకరించుటకు ముఖ్య కారకులు బొబ్బిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బేబినాయన అండదండలు కారణమని అన్నారు. గ్రామ ప్రజలు నన్ను అతి విశ్వాసంతో నమ్మి సహకరిస్తున్నారని అందరికీ నా కృతజ్ఞతలు అని అన్నారు.

## డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు వెల్లువ



**సాలూరు టౌన్, జనవరి 1 ప్రభాతవార్త :**
సాలూరు నియోజకవర్గ ప్రజలతో పాటు, వివిధశాఖల అధికారులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర నివాసం వద్దకు వెళ్లి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి వెల్లివెత్తారు. ఆదివారం ఉదయం నుంచే ఉప ముఖ్యమంత్రి ఇంటి వద్దకు చేరుకుని రాజన్నదొరకు బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆ దేవుని దయతో కొత్త ఏడాదిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజ లందరూ సుఖ,సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎ.ఎం.సి. దండి.అనంతకుమారి, సెక్రటరీ భారతి, జిల్లా వైకాపా నాయకుడు దండి శ్రీనివాసరావు, ఎ.ఎం.సి.సిబ్బందితో పాటు పట్టణ వైకాపా నాయకులు, కార్యకర్తలు, పాచిపెంట, మక్కువ,మెంటాడ మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**బొబ్బిలి, జనవరి 1 ప్రభాతవార్త :**
కొత్త సంవత్సరవేడకులుఘనంగా నిర్వహించారు. బొబ్బిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.వి. సుజయ్‌కృష్ణరంగారావు, ఆయన సోదరులు తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన)కు తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు ఉత్సహంతో అధినాయకులకు శుభాకాంక్షలుల తెలియజేశారు. ఉద్యోగులు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావుకు పట్టణపార్టీ కార్యకర్తలు కౌన్సిలర్లు మున్సిపల్ కమీనర్ ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. బుడా ఛైర్మన్ ఇంటిపార్వతి,పట్టణపార్టీ అధ్యక్షులు ఇంటి గోపాలరావుకు కార్యకర్తలు ,అభిమానులు ఉద్యోగులు కొత్త సంవత్సరవేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి, తూముల భాస్కరావుకు కార్యకర్తలు, ఉద్యోగులు, అభిమానులు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలియజేసారు.మున్సిపల్ కమీషనర్‌కు ఆశాఖ సిబ్బంది. సచివాలయ ఉద్యోగులు శుభాకాంక్షులు తెలియజేసారు. తాహాశీల్దార్ కార్యలయంలో తహాశీల్ధార్, సిఎస్‌డిటికి ఆర్ఐలకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ అల్లుబాస్కరావుకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

### కుల మతాలకు అతీతంగా

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**శృంగవరపుకోట, జనవరి 1 ప్రభాతవార్త :**
నూతన సంవత్సర వేడుకలు ఎస్.కోట మండలంలో ఘనంగా జరిగాయి. స్నేహం, సోదరభావం, బంధుత్వం, కులమతల కతీతంగా నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇక రాజకీయ నాయకులు విషయానికొస్తే పలు పార్టీలలో ఈవేడుకలు ఘనంగానే జరుపుకున్నారు. కొత్తవలసలోని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు క్యాంపు కార్యాలయంలో ఎస్.కోట నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు కలిసి ఎమ్మెల్యే కడుబండికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే లకవరపుకోటలో టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.బొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు నియోజకవర్గ వైసీపీ నేతలు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మరో నియోజకవర్గ టీడీపీ నేత, ఎన్ఆర్ఐ గొంపక్రిష్ణకు నియోజకవర్గ టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలు, అబిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.సిపిఎం, సిపిఐ పార్టీ కార్యాలయాల్లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే పలు ప్రబుత్వ కార్యాలయాల్లో, పోలీసు స్టేషన్, ఎక్సైజ్ స్టేషన్, ఫైర్ స్టేషన్, కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.

## ఒకటో తేదీన పెన్షన్ ఇచ్చిన ఘనత జగన్ సర్కార్‌దే : బొత్స



**గరివిడి, జనవరి 1 ప్రభాతవార్త :**
అర్హులందరికీ పెన్షన్లు అందించి వారి జీవితాల్లో వెలుగు నింపడమే జగన్ సర్కార్ ధ్యేయమని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. వైఎస్సార్ పెన్షన్ పైకం పెంచిన నేపథ్యంలో నిర్వహిస్తున్న పెన్షన్ పంపిణీ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన సభలో మంత్రి బొత్స అవ్వా, తాతలు, వితంతువులు, ఇతర కులాల పింఛన్‌దారులను ఉద్దేశించి ఉపన్యసించారు. ప్రతీ నెల ఒకటోతేదీన పింఛన్లు అందించే ఘనమైన చరిత్ర కలిగిన పార్టీ వైఎస్సార్ పార్టీ అన్నారు. పెన్షన్లు రద్దు చేస్తున్నట్లు ఒకవర్గం ఆక్షేపించడంలో అర్థం లేదన్నారు. కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మ్యానోఫెస్టోలో ఇచ్చిన హామీని నిలుబెట్టుకుంటూ పెన్షన్లను మూడు వేల పంచుకుంటూ పోతామని జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చెప్పే విధంగా పెన్షన్ 2500 నుంచి 2,750కి పెంచామన్నారు. జీవిత చరమాంకంలో ఉండే వృద్ధులకు, అభాగ్యులైన అక్కచెల్లిమ్మలకు అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగన్ ప్రభుత్వం ఇస్తున్న కానుకను పొందే వారంతా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. ప్రతీపేద, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ పొందేందుకు వ్యయ ప్రయాసలకు వికలాంగ, వృద్ధులు గురయ్యారన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థల పట్టాలను, కొత్త పెన్షన్ లబ్దిదారులకు ఆయన పెన్షన్ ధృవపత్రాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ రాజకుమారి, ఎంపిపి జడ్పీటీసీలు వాకాడ శ్రీనివాసరావు, ఇప్పిలి వెంకటనర్సమ్మ, వలిరెడ్డి శిరీష, మీసాల విజయలక్ష్మి, వైకాపా నాయకులు తాడ్డి వేణు గోపాలనాయుడు, పులిరాజు, రమణమూర్తిరాజు, మీసాల విశ్వేశ్వరరావు, కొణిశి కృష్ణంనాయుడు, లెంక శ్రీరాములునాయుడు, రాళ్ళపూడి గణపతిరావు, ముల్లు రాంబాబు నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలను ప్రజలకు మంత్రి బొత్స, జడ్పీటీసీ చైర్మన్ మజ్జితో పాటు నాయకులు, అధికారులు తెలిపారు.

## మనకుటుంబంలో జగనన్న ఒకపెద్దన్న : ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, జనవరి 1 ప్రభాతవార్త :**
మనకుటుంబంలో ముఖ్యమంత్రి జగనన్న ఒకపెద్దన్నగా మనల్ని ఆదుకుంటున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం ప్రభుత్వం అందజేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పథకంలో బాగంగా 2500వేల రూపాయల నుంచి 2750 వేల వరకు పెన్షన్ పెంచిన సందర్భంగా ఈమేరకు పెన్షన్ వారోత్సవాలును పురస్కరించుకుని ఎమ్మెల్సీ రఘురాజు,సతీమణి వైస్‌ఎంపిపి సుధారాజులు కలిసి మండలంలోని బొడ్డవర గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన పథకాలన్నీ ప్రజల సంక్షేమం ,అభివృద్ధి కోసమేనని ఆయన తెలిపారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ నెరవేర్చేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవపురపు మీన,వైసీపీ నేతలు బుద్ధరాజు మురళి మోహన్ రాజు,దేవపురపు దేముడు, గ్రామ కార్యదర్శి బంగారు నాయుడు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మురపాకలో యువకుల శ్రమదానంతో పారిశుధ్య పనులు

**గంట్యాడ, జనవరి 1 ప్రభాతవార్త :**
మండలంలోని మురపాక గ్రామంలో యువకులు శ్రమదానం చేసిపారిశుధ్య పనులు చేపట్టారు.నూతన సంవత్సర మరియు సంక్రాంతి సందర్భంగా లోపల అంతా కలసి స్వచ్ఛందంగా చందాలు వేసుకుని ప్రతి ఇంటికిచెత్త బుట్టలు పంపిణీ చేశారు. అపరిశుద్ధ్యం వల్ల కలిగే నష్టాలనుప్రజలకు వివరించారు. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకోవడం పొడి చెత్త పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు పాల్గొన్నారు.

## మోటారు సైకిల్ వాహనదారులకు అవగాహన



**కురుపాం, జనవరి 1 ప్రభాతవార్త :**
మోటారు సైకిల్ వాహనదారులకు పలు విషయాలపై కురుపాం సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు ఆదివారం అవగాహన కల్పించారు. మోటారు సైకిల్ తనిఖీ చేసి సందర్భంలో వాహ నం డ్రవ్ చేసి సమయంలో బండికి సంబంధించి అన్ని ఆధారాలు ఉండాలని, డ్రైవ్ చేసి వ్యక్తికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని వివరించారు. వాహనాలు తనిఖీలో పలువురుకి అపరాధరుసుము వేశారు. ఎస్ఐ ప్రసాద్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మాట తప్పని ముఖ్యమంత్రి జగన్



**గజపతినగరం, జనవరి 1 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే ఆ మాట తప్పరని అందుచేతనే ఆయన జనసేత అయ్యారని స్థానిక ఎమ్మెల్య బొత్స అప్పల నర్సయ్య అన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని పురిటిపెంట గ్రామంలో పెంచిన పింఛన్లు మొత్తాన్ని అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్‌దారులు ఇంటికి వెళ్లి పెంచిన మొత్తాన్ని వృద్దులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి యేటా పింఛన్ మొత్తాన్ని పెంచుకుంటూ వెళుతున్నారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. చంద్రబాబు నాయుడు లాగే మభ్యపెట్టి ప్రజలను మోసగించడం జగన్మోహన్‌రెడ్డికి చేతకాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, వైకాపా నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథ, కర్రి నానాజీ, కర్రి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రతిష్ట మరింత పెంచాలి

### - అధికారులు సిబ్బందికి ఎస్పీ ఉద్భోదన



**విజయనగరం క్రైం జనవరి 31 ప్రభాతవార్త :**
నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలని పోలీసు శాఖ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి, లక్ష్యాల సాధన దిశగా పని చేయాలని ఎస్పీ ఎం.దీపిక సూచించారు. ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ ప్రాంగణంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం. సోల్మన్, విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు, దిశ డిఎస్పీ ఎం. వెంకటేశ్వర్లు, డిటిసి డిఎస్పీ వీర కుమార్, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, పలువురు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది జిల్లా ఎస్పీ గార్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎం. దీపిక మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని సమర్థవంతంగా విధులు నిర్వర్తించి మంచి సేవలందిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను పెంచే విధంగా పని చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా, క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. పోలీసుఅధికారులు, ప్రజలు, ఇతర కుటుంబ సభ్యులు ఈ నూతన సంవత్సరంలో క్షేమంగా, సంతోషంగా ఉంటూ నిర్దేశించుకొన్న లక్ష్యాలను చేరుకొని, విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలంతా శాంతియుత వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని కోరారు నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి, అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 02 జనవరి 2023

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### మంత్రి బొత్స, కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెప్పిన అధికారులు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ స్వగృహంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మంత్రి బొత్స సత్యనారాయణకు, ఆయన సతీమణి, మాజీ ఎంపి ఝాన్సీలక్ష్మికి వారి స్వగృహంలో పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బొత్స దంపతులకు శుభాకాంక్షలు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి, కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఆర్‌డిఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఛాంబర్ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్‌కు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఇతర రెవెన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాయ సంచాలకులు డి.రమేష్ కేక్ కట్‌చేసి, అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణకు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌కు, ఎడి రమేష్ ఆధ్వర్యంలో, డివిజనల్ పిఆర్‌ఓ ఎస్.జానకమ్మ, ఇతర సిబ్బంది వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రజలు సంతోషంగా ఉండాలంటే...

## జనసేన అధికారంలోకి రావాలి

### - జనసేన నాయకులు గురాన అయ్యలు



**విజయనగరం (ప్రభాత వార్త) :**
జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు ఆధ్వర్యంలో హొటల్ జి.ఎస్.ఆర్.లో ఉన్న పార్టీ కార్యాలయంలో జనసైనుకుల మధ్య ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ముందుగా కేక్‌ను కట్‌చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జనసేన నాయకులు, జనసైనుకులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నూతన సంవత్సరంలో రాజకీయాల్లో ప్రజలందరూ మార్పును కోరుకోవాలని, ముఖ్యంగా దేశానికి వెన్నుముక అయిన యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక డిగ్రీ పట్టాలు చేతపట్టుకొని వలసలు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే ఖచ్చితంగా జనసేన పార్టీ అధికారంలోకి రావాలన్నారు. జనవరి 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరగబోయే యువశక్తి సభకు భారీగా యువతీ, యువకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి, పాంద్రంకి అప్పారావు, ఉల్లి సంతోష్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు డోల రాజేంద్రప్రసాద్, పార్టీ నాయకులు ఆదాడ మోహనరావు, పార్టీ కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), యువ నాయకులు పిడుగు సతీష్, ఏంటి రాజేష్, రవీంద్ర, పవన్, బాబు, వాసు, కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సర వేళ.. ఎస్పీ స్వీయ పర్యవేక్షణ

### - వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో కేక్‌కటింగ్



**విజయనగరం క్రైం, జనవరి 1 ప్రభాతవార్త :**
కొత్త సంవత్సర వేడుకలు ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ ముందస్తు చర్యలు తీసుకున్నారు. జిల్లాతో పాటు జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బందొబస్తు, భద్రత ఏర్పాట్లును ఎస్పీ ఎం.దీపిక శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా పర్యవేక్షించారు.విజయనగరం పట్టణంలో అధికారులతో కలిసి బందబస్తు పర్యవేక్షించడంతో పాటు జిల్లాలో అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు పలు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఇదే సమయంలో 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేక్ కట్ చేసి, పోలీసు అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, నూతన సంవత్సరంలోఅందరికీ మంచి జరగాలని ఆకాంక్షించి, శాంతిభద్రతల పరిరక్షణకు మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గడపకు జనధన్ ఖాతాలు

### - జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆకాంక్ష



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త :**
జిల్లాలోని ప్రతి గడపకు జనధన్ ఖాతాలు ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని, పదేళ్ళుదాటిన విద్యార్థినీ విద్యార్థులకు బ్యాంకుల్లో ఖాతాలను తెరవాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్‌కు ఆదివారం లీడ్ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రభుత్వరంగ బ్యాంకింగ్ సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు జీరో అకౌంట్ జనధన్ ఖాతాలను తెరవాలన్నారు. అదేవిధంగా బ్యాంకింగ్ సేవలను మరింత విస్తృతం చేయాలని ఆమె కోరారు. లీడ్ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థులకు ఇంతవరకు 7,100 జనధన్ ఖాతాలను, డిసెంబర్ నెలలో ఎపివై కింద 1557 ఖాతాలు ప్రారంభించామన్నారు. అదేవిధంగా పి.ఎం.ఇ.జి.పి కింద 303 మందికి రుణాలు, పిఎంఎఫ్ఇ కింద 42 మందికి, 120 మంది చేనేత కార్మికులకు ముద్ర రుణాల మంజూరు చేశామని కలెక్టర్‌కు శ్రీనివాసరావు వివరించారు.

# వేడుకగా నూతన సంవత్సర వేడుకలు



గజపతినగరం, జనవరి 1 ప్రభాతవార్త : నూతన సంవత్సర వేడుకలు ఆదివారం గజపతినగరంలో వేడుకగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య తన పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే అప్పల నరసయ్యకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు అటు అధికారులు ఇటు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పోటీపడ్డారు. అంతకుముందు ఆయన స్థానిక ఆంజనేయ స్వామి కోవెల్లో ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కెఏ నాయుడు పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోగా ,రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తన అనుచరులతో వేరే శిబిరంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు .మాజీ మంత్రి పడాల అరుణ తన స్వగృహం వద్ద వేడుకలు జరుపుకున్నారు. 90 ఏళ్ల రాజకీయ కురువృద్ధులు మాజీ ఎమ్మెల్యే తాడి సన్యాసి నాయుడు కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఆయన అభిమానులు పోటీ పడ్డారు .అలాగే ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ,జడ్పిటిసి గార తౌడు ఎంపీడీవో కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు జరుపు కోగా మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్ తన కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. దీంతో తమ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు నాయకులు, కార్యకర్తలు అధికారులతో గజపతినగరంలో ఆదివారం పండగ వాతావరణం నెలకొంది.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీటీసీ



గరివిడి, జనవరి 1 ప్రభాతవార్త : యుటిఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను గరివిడి మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు ఆదివారం ఆవిష్కరించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, యూనియన్ స్థానిక నాయకులు అల్లం కనకేశ్వరరావు, గొర్లె పద్మావతి, రఘునాథ రాజు, రవికుమార్, సూరిశ్రీను తదితరులు పాల్గొన్న క్యాలెండర్ ఆవిష్కరణలో ఉపాధ్యాయులు జడ్పీటీసీ వాకాడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల ఐక్యత ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా వాకాడ పేర్కొంటూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి వృత్తికి న్యాయం చేయాలన్నారు. ఉత్తమ పౌరులను తీర్చిదిద్దేందుకు ప్రతీ టీచర్ కంకణ బద్దులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడును కలిసిన మండల నాయకులు



గంట్యాడ, జనవరి 1 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే గజపతినగరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె.ఎ. నాయుడును మండల దేశంపార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలందరికీఈ ఏడాది నూతన సంవత్సరంలోఅన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు.

# బొత్స అప్పలనర్సయ్యను కలిసిన మండల వైసిపి నాయకులు

గంట్యాడ, జనవరి 1 ప్రభాతవార్త : గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య గంట్యాడ మండలానికి చెందిన పలువురు వైసిపి నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ హైమావతి, జడ్పీటీసీ వర్రి నరసింహామూర్తి, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు జైహింద్‌కుమార్‌తో పాటు పలువురు వైసిపీ నేతలు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐటిడిఎలో న్యూఇయర్ వేడుకలు



సీతంపేట, జనవరి 1 ప్రభాతవార్త : సీతంపేట ఐటిడిఎ కార్యాలయ పీవో బంగ్లాలో న్యూఇయర్ వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఆదివారం పీవో బంగ్లాలో ఐటిడిఎ పీవో బి నవ్య న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ వేడుకల్లో ఏపీవో రోసిరెడ్డి,ఏవో సూర్యకుమారి,స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్ దయానంద్,డిపీవో సతీష్, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి దర్శనానికి రామతీర్థంలో ఏర్పాట్లు పూర్తి

## – నేడు కొండ మెట్ల వద్ద మెట్లోత్సవం, గోపూజ.. గిరి ప్రదక్షిణ





నెల్లిమర్ల, జనవరి 1 ప్రభాతవార్త : ధనుర్మాస పవిత్ర దినం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి)ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామివారి దేవస్థానంలో ప్రత్యేక ఉత్తర ద్వార దర్శనాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఈ నెల 2వ తేదీ సోమవారం ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వారం తెరవనున్నారు. అదే ద్వారం వద్ద సీతారామలక్ష్మణుల ప్రతిమలను ఉంచి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు మాత్రమే ఈ ప్రతిమలను ఆ ద్వారం వద్ద ఉంచుతారు. అనంతరం ఆ ప్రతిమలను పల్లకిలో ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగింపు చేస్తారు. 7 తర్వాత వచ్చిన భక్తులు ఉత్తర ద్వారం గుండా ప్రవేశించి గర్భగుడి వరకు వెళ్లి సీతారామలక్ష్మణుల ధృవమూర్తులను దర్శించుకోవాల్సి ఉంటుంది. ఉదయం 8.30 గంల సమయంలో కోదండరామాలయం ఉన్న బోడికొండ (నీలాచలం) మెట్ల వద్ద పూజా కార్యక్రమం, అలాగే అదే స్థలం గోపూజ కార్యక్రమం జరుగనున్నది. ఆ తర్వాత వేలాది మందితో గిరి ప్రదక్షిణ కార్యక్రమం జరుగునున్నది. ఈ గిరి ప్రదక్షిణలో ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన సాధు పుంగవులు,తో పాటు దేవస్థానం సిబ్బంది, వేలాది మందిభక్తులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాల ఏర్పాట్లును దేవస్థానం ఇఒ డివివి ప్రసాదరావు పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులతో పాటు గొడవర్తి నరసింహాచార్యులు, ఖండవిల్లి కిరణ్, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఇఒ ప్రసాదరావు వెల్లడించారు.

# కురుపాంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కురుపాం, జనవరి 1 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నమేరంగిలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్ రాజు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజులు కేకులు కట్ చేశారు. చిన్న మేరంగి కోట ప్రాంగణంలో కేకులు కట్ చేశారు. వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు ఒక ప్రక్క, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పరోవైపు వారి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్, తెలుగుదేశం కార్యకర్తలు చెరో వైపు రావడంతో చిన్నమేరంగి కోట జనాలతో కలకలలాడింది. తెలుగుదేశం మరో గ్రూప్‌కు చెందిన దత్త లక్ష్మణరావుకు కూడా ఆశావహులు గ్రూప్ కార్యకర్తలు వెంకటాపురం వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

# వైకాపా కన్వీనర్ సమక్షంలో పెన్షన్ల పంపిణీ



సాలూరు టౌన్, జనవరి 1 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నెలనెలా వృద్ధులకు ఇచ్చే పింఛన్ కొత్త ఏడదిలో పెంచుతామని ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం ఉదయం పట్టణంలో వార్డు వాలంటీర్‌తో పాటుగా వైకాపా కన్వీనర్ సమక్షంలో వృద్ధులకు పెంచిన పెన్షన్ డబ్బులు అందించారు. ఇప్పటివరకు వృద్ధప్య పింఛన్ 2,500 ఉండగా ఈ సంవత్సరం ఒకటవ తేదీ నుండి 250 రూపాయలు పెంచుతూ 2,750 రూపాయలు అయ్యింది. పెన్షన్లు ఇచ్చే సందర్భంగా పార్టీ కన్వీనర్ సీఎం జగన్‌ని దీవించాలని కోరగా పింఛన్ అందుకున్న వృద్ధులు సీఎం జగ న్మోహన్ రెడ్డికి దీవిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. వైకాపా కన్వీనర్ తులసి వార్డు వాలంటీర్ కేశవ పాల్గొన్నారు.

**గౌరవ వేతనం తక్కువ పని వత్తిడి ఎక్కువ :**

పట్టణంలో కొన్ని వార్డుల్లోవాలంటీర్ పోస్టులు ఖాళీ అశగా ఈ మధ్యన అధికారులు వాటి ఇంటర్వ్యూ రెండు సార్లు నిర్వహించారు. కానీ ఇంతవరకు బర్తీ చేయక పో వడంతో ఇద్దరు ముగ్గురు వాలంటరీలు విధులు నిర్వ హించ వలసిన పని గత రెండేళ్లుగా ఒక్క వాలంటీరుపై పడిందని అని పలువురు వార్డ్ వాలంటీర్లు వాపోతున్నారు.

# మాటతప్పని, మడం తిప్పని నాయకుడు సీఎం జగన్

## – నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటతప్పని, మడం తిప్పని నాయకునిగా ప్రసిద్ధి చెందారని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలో కొత్తగా మంజూరైన 1065 పింఛన్ పత్రాలను ఆదివారం నగరపాలక సంస్థ సమావేశ భవనంలో పింఛన్‌దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను అధ్యయనం చేసి పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చారని, ఆ హామీలను నెరవేర్చే దిశగా 2,750 రూపాయలకు పింఛన్లు మొత్తానికి పెంచడం శుభపరిణామమన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ గతంలో చాలీచాలని పింఛన్లు అందేవని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టిన తరువాత దశలవారీగా పింఛన్లు పెంచారని చెప్పారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ఒకటో తేదీనే పింఛన్లు అందించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, కార్పొరేటర్లు గుజ్జుల నారాయణరావు, కంటుభుక్త తవిటిరాజు, కనకల నాగవల్లి, టీపీఆర్ఒ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం



గుర్ల, జనవరి 1 ప్రభాతవార్త : పేదల సంక్షేమం కోసం వైఎస్ఆర్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపిపి పొట్నూరు ప్రమీల పేర్కొన్నారు. ఆదివారం కొత్త సంవత్సరం వేడుకలు జరిగిన తరువాత ఎంపిపి ప్రమీల పాలవలస గ్రామంలో పించన్లు పంపిణీలో ఆమే పాల్గొని పెంచిన 2750 పించన్లును ఆమే అందజేశారు. అలాగే భూపాలపురం గ్రామంలో జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు గ్రామంలో పించన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కెల్ల గ్రామంలో జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రధాని కార్యదర్శి కెవి సూర్య నారాయణ రాజు కెల్ల గ్రామంలో పించన్లు పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

# నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించాలి

## – జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరం కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : నగర అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ఆదివారం మంత్రి బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్ఛాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఇప్పటికే నగరాన్ని సుందరీకరణ చేశారని, మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ తదితరవాటిపై తగిన శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి బొత్స ఝాన్సీలక్ష్మి, వైఎస్సార్‌సిపి నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నెల్లిమర్ల, జనవరి 1 ప్రభాతవార్త : నెల్లిమర్ల మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అధికారులకు ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. యువకులు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైసిపి కి చెందిన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అందుబాటులో లేకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు ద్వితీయ శ్రేణి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టిడిపి కి సంబంధించి పారీజిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్‌ల ఇంటికి వెళ్లి పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలాని చెందిన పలువురు నాయకులు మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, రాష్ట్ర క్రోతు బంగారాజుల ఇళ్లకు వెళ్లి కూడా శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయితీలో చైర్‌పర్సన్ బంగారు సరోజనికి, నగర పంచాయతీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావుకు, వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావుకు, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్‌లకు వైసిపి కార్యకర్తలు, నాయకులు, ఆపార్టీకి చెందిన కౌన్సిలర్లు, వార్డు సచివాలయాల సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రణాళిక శాఖ ఉద్యోగుల సహాయం



విజయనగరం (ప్రభాత వార్త) : జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందజేసే నిమిత్తం తమ వంతు సాయం చేసేందుకు జిల్లా ప్రణాళిక విభాగం అధికారులు, ఉద్యోగులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన పౌష్టికాహారం అందించే నిమిత్తం ప్రణాళిక శాఖలోని ఉప గణాంక అధికారులు, సహాయ గణాంక అధికారులు, కార్యాలయంలో పనిచేసే అధికారులంతా కలసి రూ.25 వేలు క్షయ వ్యాధిగ్రస్తుల సహాయం కోసం సమకూర్చారు. ఈ మొత్తాన్ని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.బాలాజీ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ మొత్తాన్ని అందజేసిన ముఖ్య ప్రణాళిక అధికారి, వారి కార్యాలయ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రణాళిక శాఖ ఉద్యోగులు ఇతర శాఖల సిబ్బందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.

# పథకాలకు అర్హతే ప్రామాణికం



చీపురుపల్లి (ప్రభాత వార్త) : అర్హతే ప్రామాణికంగా పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను అందిస్తున్నా మని విద్యా శాఖా మంత్రి బొత్స సత్య నారాయణ పేర్కొన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ పింఛను కానుక కార్యక్రమానికి మంత్రి బొత్సతో పాటు జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ సూర్యకుమారి హాజరయ్యారు. కొత్త పింఛనుదారులకు పింఛను మంజూరు పత్రాలు, హౌసింగ్ పట్టాలను మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో 9 వేల పింఛన్లు కొత్తగా మంజూరయ్యాయని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి కూడా తప్పనిసరిగా పింఛను వచ్చేలా పనిచేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటికి వచ్చి పింఛను ఇచ్చే రోజులు ఉన్నాయా? అని ప్రజలను మంత్రి అడిగారు. గత ప్రభుత్వంలో పింఛన్ కావాలన్నా, ఒక రేషన్ కార్డు రావాలన్నా లంచం ఇస్తే గాని పని జరిగేది కాదన్నారు. అలాంటిది వైసిపి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటివి ఏవైనా లంచాలకు, అవినీతికి తావు లేకుండా అందజేస్తున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ అర్హత లేకుండా పింఛను అందుకుంటున్నట్లు ఎవరికైనా తెలిస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని, తప్పనిసరిగా వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. కరోనా మహమ్మారి మళ్లీ వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇంకా ఎవరైనా వ్యాక్సిన్ వేసుకోకుంటే, వెంటనే వేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగితే తప్పనిసరిగా ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో 8,999 మంది నూతన పింఛనుదారులతోపాటు మొత్తం 2,83,098 మందికి ఈ నెల నుంచి పింఛన్ల పంపిణీ చేపడుతున్నట్టు డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ్ చక్రవర్తి వెల్లడించారు. కార్యక్రమంలో బొత్స సందీప్, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించాలి

## – జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ





విజయనగరం కార్పొరేషన్, జనవరి 1 ప్రభాతవార్త : నగరంలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలను అందించాలని జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఎఐటియుసి అనుబంధం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.రంగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్ ఆదివారం మంత్రి బొత్స సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్.సత్యనారాయణ, నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.చిరంజీవి, బి.శంకర్, ఎన్.శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు వెల్లువ



గరుగుబిల్లి, జనవరి 1 ప్రభాతవార్త : మాజీఉపముఖ్యమంత్రి, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణికి ఆదివారం మండలప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడులుఎమ్మెల్యే పుష్పశ్రీ వాణికిశుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సర్పంచులు బొంతడ మహేశ్వరరావు, (మహేష్) కలిశెట్టి ఇందుమతి, మండల భాగ్యలక్ష్మి, తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు, బొచ్చ శ్రీరాములునాయుడు (చంద్ర) ఆవాల కన్నయ్య, మండల శంకరావు, చింతల మల్లినాయుడు, తెర్లి ఎల్లంనాయుడు, అక్కేన వెంకటనాయుడు, అక్కేన రామకృష్ణ బోను కుమారి తదితరులు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర ప్రజలకు శాపంగా వైసీపీ ప్రభుత్వం



## – టిడిపి నాయకుల ఆరోపణ

నెల్లిమర్ల, జనవరి 1 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు వైసిపి ప్రభుత్వం శాపంగా మారిందని టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని 2వ వార్డు కొండపేటలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాలనా తీరుపై ఆరా తీశారు. పలువురితో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లెంక అప్పలనాయుడు, లీలావతి, పతివాడ తమ్మినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన అధ్వాన్నంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని , ప్రజలను అప్పుల ఊబిలోనికి ప్రభుత్వం నెట్టుతున్నదని అన్నారు. సంక్షేమ పథకాలు నిబంధనల పేరుతో కోత పెట్టడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినాయుడు, అప్పలనాయుడు, లీలావతితో పాటు జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, సీనియర్ నాయకుడు బయిరెడ్డి నాగేశ్వరరావు, ఆకిరి ప్రసాదరావు, నడిపేన నారాయణరావు, ఎం.శంకరరావు, నల్లం శ్రీనివాసరావు, ఇజ్జురోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పోస్టర్, కేలండర్ ఆవిష్కరణ



పార్వతీపురం (ప్రభాత వార్త : స్థానిక చర్చి వీధి జనసేన కార్యాలయంలో ఆదివారం మన యువత, మన భవిత పేరుతో యువశక్తి పోస్టర్‌ను, ఆ పార్టీ క్యాలెండర్‌ను జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలూరు బాబు, పార్వతీపురం నియోజకవర్గ నాయకులు అక్కివరపు మోహనరావు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం హయాంలో కేలండర్లు ఎన్ని మారుతున్నా యువతకు మాత్రం ఉపాధి కల్పించకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. పాలన మారాలంటే పవన్ రావాలన్నారు. పార్టీ సిద్ధాంతాలతో కూడిన కేలండర్ని నియోజకవర్గంలో యువతకు, ప్రజలకు అందరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 12న చలో రణస్థలం కార్యక్రమానికి యువతను పెద్ద ఎత్తున కదిలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మణి, నాయకులు చెట్లు గణేష్, గుంట్రెడ్డి గౌరీ, పైల రాజు, జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నుంచి ఎన్టీఆర్ 30 రెగ్యులర్ షూటింగ్

ఆర్ఆర్ఆర్ వంటి పాన్ఇండియా మూవీతో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అందుకున్న హీరో ఎన్టీఆర్.. ఆయన కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 30వ చిత్రమిది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని యూనిట్ సభ్యులు తెలిపారు.. న్యూఇయర్ సందర్భంగా ఎన్టీఆర్ 30 నుంచి ఇటు ఫ్యాన్స్‌కి, అటు ఆడియెన్స్‌కు కిక్ ఇచ్చేలా దర్శక,నిర్మాతలు ఓ ప్రకటన చేశారు.. 2024 ఏప్రిల్ 5న ఎన్టీఆర్ 30వ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు. పోస్టర్‌ను గమనిస్తూ అందులో కత్తులు,



పట్టుకున్న తారక్ చేతులు మాత్రం కన్పిస్తున్నాయి. పాన్ఇండియా మూవీగా ఈచిత్రాన్ని తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుద చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. సినీ ఇండస్ట్రీలో టాప్ టెక్నీషియన్స్‌గా పేరున్న సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, ఎడిటర్ శ్రీకర ప్రసాద్ పనిచేస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'అమిగోస్'.. నందమూరి హీరో లుక్

'బింబిసార'తో బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన బాక్సాఫీసు వద్ద సత్తా చాటిన నందమూరి హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ .. ఆయన మరో డిఫరెంట్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.. కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన చిత్రాలు, విలక్షణమైన పాత్రలతో మెప్పించటానికి కళ్యాణ్‌రామ్ ఆసక్తి చూపిస్తుం టారు.. తనదైన పంథాలో నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం అమిగోస్.. డెబ్యూ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డితో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈచిత్రం టైటిల్ వినగానే అందరినీ ఆకట్టుకుంది.. అమిగోస్ అంటే ఫ్రెండ్‌ను పిలిచే స్పానిష్ పదం.. రాజేందర్‌రెడ్డి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన పోస్టర్‌కు మంచి



స్పందన వచ్చింది. న్యూఇయర్ సందర్భంగా అమిగోస్ నుంచి నందమూరి కళ్యాణ్‌రామ్ లుక్ మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఇందులో ఆయన మీసాలు తిప్పుకుని స్టైలిష్‌గా కన్పిస్తున్నారు.. తన పాత్ర పేరు సిద్ధార్థ్ అని పోస్టర్‌లో తెలుస్తోంది.. దానిపై మనిషిని పోలిన మనిషి అని అర్థం వచ్చేలా డోపల్ గ్యాంగర్ అని రాశారు.. దాని వెనుక అసలు విషయం తెలియాలంటే మాత్రం సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందే అని మేకర్స్ అంటున్నారు. కళ్యాణ్ సరసన అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్ర నిర్మాణం ఫైనల్ దశకు చేరుకుంది.. దీంతోపాటు పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలతోనూ టీం బిజీగా ఉంది.. ఈసినిమాను ఈఏడాది ఫిబ్రవరి 10న విడుదల చేస్తున్నారు. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు.

# రణబీర్ కపూర్ 'యానిమల్' ఫస్ట్‌లుక్

తన తొలిచిత్రం 'అర్జున్‌రెడ్డి'తో సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా,, అర్జున్‌రెడ్డి రీమేక్ కబీర్‌సింగ్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ ను అందించారు.. తెలుగు, హిందీలో తనదైన ముద్ర వేసిన సందీప్, బాలీవుడ్ స్టార్ రణబీర్‌కపూర్‌తో ప్రతిష్టాత్మక పాన్ఇండియా ప్రాజెక్టుగా రూపొందిస్తున్న 'యానిమల్'తో సౌత్, నార్త్ ప్రేక్షకులను మునుపెన్నడూ లేని అనూభూతిని అందించనున్నారు.. భూషణ్‌కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా తో కలిసి టి.సిరీస్, భద్రకాళి పిక్చర్స్ పతా కాలపై ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. అందరికీ న్యూ ఇయర్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ చిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ ఫస్ట్‌లుక్‌లో రణబీర్ కపూర్, మాస్‌స్టర్ అవతార్‌లో కన్పించారు.. యానిమల్ సందీప్‌రెడ్డి వంగా మార్క్ యాక్షన్, ఎమో షన్‌తో కూడిన ఇంటెన్స్ డ్రామాగా రూపొం దుతోంది.. రణబీర్ ను తొలిసారిగా యాక్షన్‌తో కూడిన పాత్రలో సందీప్ ప్రజెంట్ చేస్తున్నారు.. పొడవాటి జుత్తు, రగ్డ్ గడ్డంతో, రణబీర్ పదునైన గొడ్డలిని పట్టుకుని సిగరెట్ తాగుతూ కన్పించారు.. అతని శరీరమంతా రక్తం ఉంది.. ఆసక్తి రేకెత్తించే ఫస్ట్ లుక్ పోస్టర్ టెర్రిఫిక్‌గా ఉంది.. కేవలం ఇది ఫస్ట్‌లుక్ పోస్టర్.. అయతే ఈ పోస్టరే మాసివ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. రణబీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈచిత్రంలో కొంత



మంది ప్రముఖ నటులు ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. రణబీర్ సరసన నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. అనీల్‌కపూర్ కీలకపాత్రలో కన్పించ నున్నారు.అగ్రశ్రేణి నిపుణులు పనిచేస్తున్నఈచిత్రం ఆగస్టు 11న ఇండిపెండెన్స్ డే వీకెండ్‌లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## న్యూఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు













# 'వీరసింహారెడ్డి' మాస్ మొగుడు .. 3న విడుదల

గాడ్ ఆఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. సంక్రాంతి కానుకగా ఈచిత్రం ఈనెల 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనెల 6న ఒంగోలులో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించనున్నారు.. ఈ ఈవెంట్‌లో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు.. అంత




కంటే ముందు ఈచిత్రంలోని నాల్గవ పాట చివరి పాట మాస్ మొగుడు, లిరికల్ వీడియో జనవరి 3న విడుదల చేయనున్నారు. బాలకృష్ణ, శ్రుతిహాసన్ ల రాకింగ్ కెమిస్ట్రీని చూపించే పోస్టర్ ద్వారా సాంగ్ డేట్‌ను విడుదల చేశారు.. బాలకృష్ణ ట్రెడిషనల్ వేర్‌లో రాయల్‌గా కన్పించారు. శ్రుతిహాసన్ ట్రెండీ డ్రెస్‌లో గ్లామర్‌గా కన్పిస్తోంది.. మాస్ మొగుడు థన్ మార్క్ మాస్ నంబర్‌గా ఉండనుంది.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. చందు రావిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

# నాగచైతన్య 'కస్టడీ' పవర్‌ఫుల్ గ్లింప్స్

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు, క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్‌పైకి వెళ్లింది.. కస్టడీ అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద్‌స్వామి విలన్ పాత్రలో నటిస్తున్నారు.. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో కన్పించనుంది.. సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇటీవలే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా మే 12న విడుదల కానుంది.. గ్రాండ్‌గా న్యూఇయర్ 2023కి స్వాగతం పలుకు తూ, ఆదివారం మేకర్స్ ఒక స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి సంబంధించిన మొదటి గ్లింప్స్‌లో ప్రేక్షకులను, నాగ చైతన్య అభిమానులను ఎక్స్‌యిట్ చేసే అన్ని అంశాలు ఉన్నాయి.. గ్రిప్పింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఏరియల్ షాట్‌లతో టీజర్ ప్రారంభమవుతుంది.. ట్రైన్ దూసుకురావటం , రివర్స్ కార్లు పేలటం, నాగ చైతన్య విలన్స్‌కు పవర్‌ఫుల్ పంచ్‌లు, కిక్‌లు ఇస్తూ యాక్షన్‌లోకి దిగటం ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. నాగచైతన్య మాసియస్ అవతార్‌లో కన్పించారు. యాక్షన్ ఎలిమెంట్స్‌తో పాటు గ్లింప్స్



చివర్లో నాగచైతన్య ఫెరోషియ్ లుక్ క్యూరియాసిటీని పెంచింది.. ఇళయరాజా, యువన్‌శంకర్‌రాజా అద్భుతమైన నేపథ్య సంగీతం అందించారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.

# రచయిత, దర్శకుడిగా పరిచయం

'మాయబజార్ జగన్మోహన్' ..సినిమా రంగంలో ఆ చిత్రానికి రంగులద్దిన వ్యక్తిగా పరిచయం.. ఇలా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో వందల నలుగు, తెలుపు చిత్రాలను రంగులసినిమాలుగా మార్చారు. ఇంతకాలం తెర వెనుక సాంకేతిక సేవలందించిన ఆయన ఇపుడు రచయితగా, దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు.. టెంపుల్ మీడియా సంస్థ ద్వారా ఆయన మరోసారి పరిచయంకాబోతున్నారు. కాగా ఇటీవల డిసెంబర్ 29న ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం ముహూర్తం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన సంగతి విదితమే. యతీష్ అండ్ నందిని నిర్మించే ఈచిత్రానికి సంబంధించిన షెడ్యూల్, ఇతర విశేషాలను త్వరలో తెలియజేయనున్నామని మేకర్స్ ప్రకటించారు.



# 'ఘోస్ట్' న్యూఇయర్ మోషన్ పోస్టర్

ప్రస్తుత బిగ్‌స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఏజ్‌లో ప్రేక్షకులు ఉత్కంఠ రేపే రోమాంచితమైన సినిమాలనే థియేటర్‌లో చూడటానికి ఇష్టపడుతున్నారు.. సరిగ్గా ఇలాంటి చిత్రంతోనే కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ వస్తున్నారు.. హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో ఘోస్ట్‌చిత్రం రూపొందుతోంది.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఘోస్ట్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ప్రముఖ రాజకీయ నేత , నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. న్యూఇయర్ సందర్భంగా టీం అద్భు తంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్ తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు.. ఘోస్ట్ మోషన్ పోస్టర్‌ను ఎంతో కేర్ తీసుకుని డిజైన్ చేశారు. చిత్రానికి సం బంధించిన కీలక అంశాలు అన్నీ కల గలిపి థీమ్‌కి తగ్గట్టు ఆసక్తి రేపేలా పోస్టర్ ఉంది.. కార్ స్పీడో మీటర్‌తో



మొదలై, ఎగిరే బుల్లెట్లు, గన్ ఫైర్ అవగానే కార్ దూసుకు రావటం, ఎగిరే బుల్లెట్లు, మెషీన్ గన్.,, వీటికి తోడు అర్జున్ జన్య అందిం చిన పవర్‌ఫుల్ బ్యా గ్రౌండ్ స్కోర్ చివరగా శివన్న వింటేజ్ లుక్ మోషన్ పోస్టర్‌ను మరో స్థాయికి తీసు కెళ్లాయి.. ఈ లుక్ ఘోస్ట్ చిత్రంలో కీలకమైన ఫ్లాష్‌బ్యాక్‌లో రానుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఘోస్ట్ సెకండ్ షెడ్యూల్ ఇటీవల మైసూర్‌లో పూర్తిచేసుకుంది.. ఈ షెడ్యూల్‌లో శివరాజ్‌కుమార్, జయరామ్, ప్రశాంత్ నారాయణ్‌ల మీద భారీగా నిర్మించిన ప్రిజన్ ఇంటీరియర్ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరించారు.. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులో వేసిన భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది.. ఈ షెడ్యూల్‌లో ఇంట్రడక్షన్ , క్లైమాక్స్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు.. ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. అర్జున్ జన్య సంగీతం అందిస్తున్నారు.. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సందేశ్ నాగరాజ్ ఘోస్ట్ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## న్యూఇయర్ వేడుకల్లో సెలబ్రిటీలు












## ఎన్ఇఆర్ ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) ఇంట నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్ఇఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకొని పుష్పగుచ్ఛాలు అందించి ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈఏడాది అందరికీ మంచి జరగాలని ఎన్ఇఆర్ ఈ సందర్భంగా అకాంక్షించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ఎన్ఇఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గురునాయుడునూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జీరు గురునాయుడు ఆపార్టీ ఎచ్చెర్ల నియోజకవర్గఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావును తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు జీరు సూరప్పన్న తదితరులు ఉన్నారు.

## కలిశెట్టికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



రణస్థలం, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఎచ్చెర్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పొందూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెదేపా ఎచ్చెర్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు ఇంటికి చేరుకొని ఆదివారం పుష్ప గుచ్ఛాలతో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎన్‌పురం సర్పంచ్ కలిశెట్టి రామా రావుతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు

హిరమండలం, జనవరి 1 ప్రభాతవార్త

మండలంలోని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు 2023 స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. యువత కేక్ కట్ చేసి సందడి చేశారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని తెల్లవారు జాము నుంచే ఆలయాల్లో భక్తుల తాకిడి కనిపించింది. రాజకీయ నాయకులు, అధికారులకు వారి అనుచరులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదిలా ఉండగా అర్ధరాత్రి దాటాక భారీ వర్షం పడడంతో ఎంతో కష్టపడి వేసిన ముగ్గులన్నీ చెరిగిపోవడంతో మహిళలు నిరాశ చెందారు.

## లోక కళ్యాణార్థం శతచండీ యాగం



గార, జనవరి 1 ప్రభాతవార్త

గార మండలంలో గల పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకూర్మం సమీపంలో శ్రీవిద్యోపాసకులు ఆరవెల్లి భాస్కర్ శర్మ ఆధ్వర్యంలో 18 మంది రుత్వికులుతో కలిసి ఇప్పిలి శ్రీనివాసశర్మ లోక కళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని మహామృత్యుంజయ సహిత నవచండీయాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్యోపాసకులు భాస్కరశర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ లోక కళ్యాణార్థం విశ్వశాంతి చేకూరాలని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకూర్మ క్షేత్ర సమీపంలో ఈ కార్యక్రమం ఆదివారం నుంచి మంగళవారం వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, ౦ండప ఆవాహన, అలాగే శ్రీ సూర్య నమస్కారములు, చండీ పారాయణ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకంతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పిలి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ విశ్వశాంతి చేకూరాలని లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అలాగే సోమవారం శ్రీచక్రార్చన, శ్రీసుబ్రహ్మణ్య ఆవరణ అర్చన, చండీ హోమం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాపూర్ణాహుతితో మంగళవారం ఈ కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు. ఈ మూడు రోజులు జరగనున్న కార్యక్రమానికి భక్తులుదర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఇప్పిలి శ్రీనివాస్ శర్మ, భాస్కరశర్మలు కోరారు. ఈ కార్యక్రమంలో 18 మంది రుత్వికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులు, నేతల వద్ద జనాలు తాకిడి



ఆమదాలవలస, జనవరి 1 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో పలువురు నేతల వద్ద జనాలు తాకిడితో పట్టణంలప్రజలు కోలహంతో శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేనిసీతారాంకు, కుమారుడు చిరంజీవినాగ్‌కు నియోజకవర్గ పలువురు నేతలతో పాటు జిల్లానాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రభుత్వవిప్ కూన రవికుమార్‌కు జిల్లా టీడీపీ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కూనరవికుమార్‌కు శుభాకాంక్షలు తెల్పడానికి జనం తండోపతండాలుగా వస్తుండడంతో జనాన్ని అదుపు చేయడలేకపోయారు. వన్‌వే ట్రాపు వరకు ప్రజలు ఉండడంతో టాఫిక్‌కు అంతరాయం కలిగింది. అలాగే మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతికి పలువురు కాంగ్రెస్ నాయకులతో పాటు పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆమె కుమారుడు బొడ్డేపల్లి రమేష్‌కు పలువురు నూతన శుభాకాంక్షలు తెలిపారు. మరో వైకాపా నేత సువ్వారి గాంధీ తన పార్టీ కార్యాలయంలో పలువురు వైకాపా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరో వైకాపా నేత కోట గోవిందరావు తన వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ నాయకుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఎంపిపి తమ్మినేని శారదకు పలువురు మండల నాయకులు, అధికారులు తొగరాం వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటిసి బెండి గోవిందరావు తన గ్రామం వంజంగిలో పలువురు పార్టీ నాయకులు, అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మున్సిపల్‌చైర్‌పర్సన్ తమ్మినేని గీతకు తన నివాసంలో పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావుకు తన పార్టీకార్యాలయంలో పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. వైకాపా ఫ్లోర్‌లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్‌కు మెట్టక్కివలసలో తన పార్టీ కార్యాలయంలో పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంఈఓ, డీఈఓ



మందస, జనవరి 1 ప్రభాతవార

మందస మండలం విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు మరియు డీఈఓ పగడాలమ్మ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు అధికారులు విద్య పనితీరు పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో




మందస, జనవరి 1 ప్రభాతవార్త

మందస మండల రెవెన్యూ అధికారి పాపారావు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీకేష్‌బి లాఠకర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా రెవెన్యూ డెవలప్‌మెంట్ అధికారి సీతారాం మరియు ఇతర అధికారులకు కూడా ఎమ్మార్వో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కొత్త సంవత్సరం వేడుకలు



కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త

ఆంగ్ల సంవత్సర వేడుకలు కంచిలి మండలంలో ఘనంగా జరుపబడింది. ముఖ్యంగా యువకులు 31వ తేదీ అర్ధరాత్రి వరకు భాజాభజంత్రీలతో నృత్యాలు చేస్తూ అర్ధరాత్రి12 గంటలకు కేక్ కట్ చేసి ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచే రాజకీయ నాయకుల ఇంటి వద్ద శుభాకాంక్షలు తెల్పడానికి మండల ప్రజలు బారులు తీరారు. ముఖ్యంగా వైకాపా నాయకుడు ఇప్పిలి కృష్ణారావు ఇంటి వద్ద ఆయనను జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీలకు అతీతంగా నాయకులు బారులు తీరారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా ఇంటి వద్ద తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి ఇంటి వద్ద కూడా శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు క్యూ కట్టారు.ఆయా నాయకుల ఇంటి వద్ద శుభాకాంక్షలు తెలిపిన వారికి మిఠాయిలతో పాటు టిఫిన్ ఏర్పాటు చేశారు.

## బెల్ట్ షాపుల జోరు... పట్టించుకునేవారు లేరు

సంతబొమ్మాళి, జనవరి 1 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో ఊరూరా బెల్ట్ షాపుల జోరందుకుంది. ఏ గ్రామంలో చూసినా మద్యం అమ్మకాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. వైన్‌షాపుల్లో పని చేస్తున్న సూపర్‌వైజర్‌లు కనుసన్నల్లో మండలంలో ఈ బెల్ట్ రాకెట్ మూడు గ్లాసులు, ఆరు సీసాలుగా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలం మొత్తం మీద 5 మద్యం దుఖాణాలను ప్రభుత్వం నడుపుతుంటే 40కి పైగా బెల్ట్‌షాపులు నడుస్తున్నాయి. తెల్లవారి షాపులు తెరిచే సమయానికి బెల్ట్ అమ్మేవారు కాపుకాచిమద్యం కొనుగోలు చేసి బయట క్వార్టర్ సీసాపై ఎంఆర్‌పి రేటు కంటే రూ.20 నుంచి రూ.50లు అదనంగా వేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. అయితే వైన్ షాపు వద్దఒక వ్యక్తికి మూడు సీసాలకు మించి ఇవ్వరాదని ప్రభుత్వం నిబంధనలు ఉన్నప్పటికి పదుల సంఖ్యలో బెల్ట్ నడిపే వారికి దొరుకుతున్నాయి. అక్కడ కూడా సూపర్‌వైజర్‌లుఎంఆర్‌పి రేటుపై రూ.10లు అదనంగా వసూలుకు పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇంత పెద్ద ఎత్తున ఈ బెల్ట్ షాపులుఅమ్మకాలు జరుగుతుంటే ఇటు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో శాఖ పోలీసులు గాని,అటు స్థానిక పోలీసులు గాని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రావినిపిస్తున్నాయి. భావనపాడు, మర్రిపాడు, శెలగపేట, సీతానగరం, నౌపడ, జగన్నాధపురం, దండు గోపాలపురం, సంతబొమ్మాళి, బోరుభద్ర, మేఘవరం,లక్కివలస, మూలపేట, సున్నాపల్లి, యామలపేట, ఆకాశ లక్కవరం తీర ప్రాంత గామాల్లో పదుల సంఖ్యలో నడుస్తున్నాయంటే సంతబొమ్మాళి, నౌపడ పోలీసులు, కోటబొమ్మాళి ఎస్ఇబి పోలీసులు పనితీరుకు అద్దం పడుతుంది. జగనన్న ప్రభుత్వం దశల వారీగా మద్యం నిర్మూలన చేసే దిశగా అడుగులు వేస్తుంటే గ్రామీణ స్థాయిలో ఈ బెల్ట్ షాపులు ముఖ్యమంత్రి ఆశయం గండి కొడుతున్నాయనే చెప్పాలి. గ్రామాల్లో ఎవరెవరు ఈ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో వారికి ఎవరు సహకరిస్తున్నారో పూర్తిగాలంటీర్ నుంచి అధికారుల వరకు తెలుసు. అయితే ఈ బెల్ట్‌లపై ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు,అధికారపార్టీ నాయకులు ఇలాగే మౌనం వహిస్తే జగనన్న కలలు కన్న ఆశయాలు బూడిదలో పోసిన పన్నీరే అవుతాయని గ్రహించాలి. కూలినాలి చేసి సంపాదించినడబ్బులు మద్యానికి తలుస్తుండడంతో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. ఇకప్పుడు ఎవరైనా సమాచారం ఇస్తే వారు బెల్ట్ షాపుల దుఖాణంలో హడావుడి చేసిమామూలు తంతు నడిపించిన పోలీసులు, ఇప్పుడు సంవత్సరం నుంచి మౌనంగా ఉంటున్నారని తెలుస్తోంది. కొన్ని సందర్భాల్లో బెల్ట్ షాపులలో ఎంత ఎక్కువ అమ్మితే అంత ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని సంబంధిత అధికారులు కళ్ల మూసుకుంటున్నారని పోలీసులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపులుపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

## శోభనాపురంలో గుళిరాగి నారుమడుల క్షేత్ర సందర్శన



కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త

కొత్తూరు మండలం శోభనాపురం గ్రామంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆదివారం గుళిరాగినారుమడులు క్షేత్ర సందర్శన చేశారు. ఈ మేరకు ఆయన గుళిరాగి నారుమడుల విషయమై కొంత మంది రైతులతో మాట్లాడగా ఈ ప్రధాన పంటలో నేరుగా విత్తనాలను వేసుకున్నట్లు వివరించారు. అలాగే ఈ పంటకు ఘన జీవామృతం వేసినట్లు రైతులు తెలిపారు. దీనితో పాటు మొదటిసారి ద్రవ జీవామృతం పిచికారి చేసినట్లు రైతులు తెలిపారన్నారు. గుళిరాగిలో అంతర్ పంటలుగా ముల్లంగి, క్యారెట్, చిలగడ దుంప, వంగ, క్యాబేజీపువ్వు, దుంప, మిరప, టమాటా, ఉల్లి, తోటకూర, గోంగూర, పొడుగు చిక్కుడు వేసుకున్నట్లు రైతులు తెలిపారు. అంతర్ పంటలు వేసుకోవడం వలన ప్రధాన పంటలు కన్నా అంతర్ పంటల ద్వారా ఆదాయం రైతు పొందవచ్చని మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎస్ సూర్యనారాయణ, ఐసిఆర్ పి.చిన్నమ్మి, గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్వో సత్యం



జలుమూరు, జనవరి 1 ప్రభాతవార్త

స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మార్వో బి.సత్యం కేక్‌ను కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు తక్షణ సమస్యలను పరిష్కరించేలా సేవలను అందించాలని తెలిపారు. మంచి నడవడితో పని చేయాలని, పని చేసిన నాడే మంచి పేరు అధికారులు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, సిఎస్‌డిటి గణేష్, ఆర్.ఐ సతీష్, విఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిపురం తేజేశ్వరరావు ఆత్మీయ కలయికకు పోటెత్తిన జనసంద్రం



కొత్తూరు, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పాతపట్నం మండలం సరాలి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త విషయ పరిజ్ఞాని రానున్న ఎన్నికల్లో బరిలో నిలబడే అభ్యర్థి సిరిపురం తేజేశ్వరరావు తన నివాస కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ కలయిక విందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి జనం పోటెత్తడంతో జన సంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నేతలు సిరిపురం అభిమానులు, శ్రేయోభిలాషులు విచ్చేసి పుష్పగుచ్ఛాలు అందిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన అభిమానులకు, శేయోభిలాషులకు ఆయన తన భవిష్యత్తు కార్యాచరణను వివరించడం విశేషం. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో తన వంతు కృషి చేయడానికి అవసరమైనఆదరాభిమానాలు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నియోజకవర్గఅభివృద్ధికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తన వద్ద ఉన్నాయన్న సంగతిని ప్రతి ఒక్కరికీ గుర్తు చేశారు. స్థానికుడే రావాలి స్థానికుడే కావాలి వారసత్వ రాజకీయాలు పోవాలంటూ పాతపట్నం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తన జెండా అజెండా అని తెలిపారు. వేలాది మంది అభిమానుల కరతాళ ధ్వనుల మధ్య ఆయన నూతన సంవత్సర కేక్‌కట్ చేయడం విశేషం. సిరిపురం నూతన సంవత్సర వేడుకలకు హాజరైన జనసంద్రం పాతపట్నంలో పెద్ద చర్చనీయాంశంగా మారిందనడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. నూతన సంవత్సర వేడుకలకు హాజరైన వారికి పెద్దఎత్తున భోజన ఏర్పాట్లు చేశారు. సిరిపురం ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ఆర్కెస్ట్రా ప్రధాన ఆకర్షణగా నిలుస్తూ అందరినీ ఆకర్షించింది. ఆత్మీయ కలయికకు విచ్చేసినటువంటి ప్రజానీకానికి, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు సిరిపురం కుటుంబ సమేతంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## పెంచిన పింఛన్ల పంపిణీ



ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పింఛనుదారులకు 2750 రూపాయలకు పింఛను పెంచడంతో ఆ మొత్తాన్ని పింఛనుదారులకు జనవరి 1న నూతన సంవత్సరం వేళ సూర్యోదయానికి ముందే పంపిణీ చేశారు. 11వ వార్డులో పది మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన వార్డు కౌన్సిలర్, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, వాలంటీర్‌తో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. 14వ వార్డులో కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, సచివాలయం అడ్మిన్ హుస్సేన్ వాలంటీర్లతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. 6 వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ పరపటి కోటేశ్వరరావురెడ్డి, రెయ్యి ప్రసాద్‌రెడ్డిలు కొత్తగా మంజూరైన పింఛన్లును వాలంటీర్ల సాయంతో పంపిణీ చేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త

స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి ఆధ్వర్యంలో 1 నుంచి 11 తరగతుల విద్యార్థులు కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్ బెహరా, ఎఓ ప్రేమ్‌ఖాన్ పాల్గొన్నారు. రవీంద్రభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జికె.నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులతో కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో వేడుకలు నిర్వహించారు.

## మ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలి



ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో 17శాతం కంటే ఎక్కువ తేమశాతం ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా బిజెపి కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు జి.సాయికామేష్ కోరారు. ఈ మేరకు తహశీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. 21 రోజుల వరకు ధాన్యం కొనుగోలు చేసినా బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. రైతులు ధాన్యం మిల్లు వరకు సొంత వాహనాలపై తీసుకు వెళ్తున్నారని సంబంధిత ఖర్చులు, వెయింటింగ్ చార్జీలు చెల్లించాలని కోరారు. ఎరువు, డిఎపిపై రాయితీ అందించాలని, పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి రైతులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సాలిన ఢిల్లీ, రవి, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌కం న్యూఇయర్ 2023




ఇచ్ఛాపురం, జనవరి 1 ప్రభాతవార్త

నూతన సంవత్సరం 2023నకు స్వాగతం పలుకుతూ ఓ యువకుడు వినూత్నరీతిలో ఆకట్టుకున్నాడు. దాసన్నపేట బబుల టిఫిన్ సెంటర్‌లో కార్మికునిగా పని చేస్తున్న కండ్రవీధికి చెందిన ప్రకాష్‌బెహరా అనే యువకుడు తన తలపై హ్యాపీ న్యూఇయర్ 2023 అనే విధంగా కటింగ్ చేసుకున్నాడు. గత ఐదేళ్లుగా ఈ విధంగానే వివిధఆకృతుల్లో కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ప్రకాష్ బెహరా అందరినీ ఆకట్టుకుంటున్నాడు.

## ఎమ్మెల్యే ఇంటి వద్ద తెదేపా నాయకులు కొత్త సంవత్సరం వేడుకలు




కంచిలి, జనవరి 1 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇంటి వద్ద కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు బుడ్డెపు కామేష్‌రెడ్డి అనుచరులతో శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యేతో కంచిలి మండల నాయకులు ఫోటో తీసుకునేందుకు ఎగబడ్డారు.

## ఏపీఎంగా బాబూరావు బాధ్యతలు



బూర్జ, జనవరి 1 ప్రభాతవార్త

బూర్జ మండలం వెలుగు ఏపిఎంగా పి.బాబూరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎపిఎంగా పని చేసిన కె.రాము కోటబొమ్మాళి బదిలీ కావడంతో డిఆర్‌డిఎలో ఎపిఎంగా పని చేసిన బాబూరావు ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలిసి పని చేస్తూ డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలన్నారు.

2-1Pg10:Layout 1 1/2/23 11:47 PM Page 1



# వరుస సిరీస్‌లతో టీమిండియా బిజీబిజీ..



**న్యూఢిల్లీ:** కొత్తసంవత్సరంలోకి నూతనోత్సాహంతో అడుగుపెట్టిన టీమిండియాకు కొత్త ఏడాదిలో వన్డే ప్రపంచకప్‌తోపాటు టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఆసియాకప్ పోటీలు ఎదురుచూస్తున్నాయి. ఈ మెగాటోర్నీల్లో టీమిండియా సత్తాచాటేందుకు సమాయత్తం అవుతోంది. టి20 ప్రపంచకప్, ఆసియాకప్ పోటీల్లో ఎదురైన ఓటములను మరిచిపోతూ కొత్త జోష్‌తో టీమిండియా తయారవుతోంది.

ఈ ఏడాది మొత్తం టోర్నీల సిరీస్‌తో టీమిండియా అత్యంత బిజీ టీమ్‌గా మారుతోంది. 2023లో టీమిండియా విరామంలేని షెడ్యూలుతో గడపనున్నది. జనవరి3నుంచి ముంబయిలో తొలిటి20, ఐదున రెండు, ఏడున మూడో టి20 ముంబయి, పూణె, రాజ్‌కోట్, పదోతేదీ గువాహతిలో తొలి వన్డే, రెండో వన్డే 12న కోల్‌కత్తా, 15న మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి.

ఇక న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు టి20లు ఈనెల 18నుంచే ప్రారంభం అవుతాయి. 18న తొలివన్డే హైదరాబాద్, రెండో వన్డే రాయ్‌పూర్‌లో 21వ తేదీ, 24న మూడో వన్డే ఇండోర్‌లలో జరుగుతాయి. అలాగే 27వ తేదీ తొలి టి20 రాంచీలోను, 29వ తేదీ లక్నోలో రెండో టి20, అహ్మదాబాద్‌లో మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ జరుగుతాయి. ఇక భారత గడ్డపై ఆస్ట్రేలియాతో కూడా టీమిండియా పోటీపడుతోంది. ఫిబ్రవరి తొమ్మిదినుంచి 14వరకూ నాగ్‌పూర్‌లో తొలిటెస్టు, 17నుంచి 21వ తేదీ వరకూ ఢిల్లీలో రెండో టెస్టు, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాలలో మూడో టెస్టు, అహ్మదాబాద్‌లో 9నుంచి 13వరకూ నాలుగోటెస్టు జరుగుతుంది. ఇక వన్డేలపరంగా ఆసీస్‌తో మార్చి 17న ముంబయిలో తొలివన్డే, 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేలు జరుగుతాయి. ఇక ఐపిఎల్‌కారణంగా ఏప్రిల్, మేనెలల్లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు కొంత విరామం లభించింది. జూన్‌లో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగుతుంది. తేదీలు నిర్ధారించాలి. ర్యాంకింగ్స్‌లో ఆసీస్ అగ్రస్థానంలో ఉంటే భారత్ రెండోస్థానంలో ఉంది. ఈజట్లమధ్యనే ఫైనల్ ఉంటుంది. జులై ఆగస్టుమధ్య టీమిండియా వెస్టిండీస్‌పర్యటనకు వెళుతుంది. కరీబియన్‌జట్టుతో రెండుటెస్టులు, మూడు వన్డేలు, టి20లు ఆడుతుంది. సెప్టెంబరులో స్వదేశంలో ఆస్ట్రేలియాతో భారత్‌మూడు వన్డేలు, తొమ్మిదో నెలలోనే ఆసియాకప్ జరుగనున్నాయి. అక్టోబరునవంబరునెలల్లో కీలకమైన వన్డే ప్రపంచకప్ ఉండనే ఉంది. ప్రపంచకప్ ముగిసాక నవంబరులో భారత్ ఆసీస్‌జట్లమధ్య ఐదు టి20లు జరుగుతాయి. 2023 డిసెంబరు 2024 జనవరిమధ్య టీమిండియా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళుతుంది. ఆతిథ్యజట్టుతో రెండు టెస్టులు, మూడేసి వన్డేలు,టి20లు ఆడేందుకు బిసిసిఐ ప్రణాళికలు ఖరారుచేసింది.



# కొత్త యేడాదిలో తొలిసిరీస్

## శ్రీలంకతో టెస్ట్, వన్డేలకు టీమిండియా రెడీ

**ముంబయి:** బంగ్లాదేశ్‌పై టెస్టుసిరీస్ విజయంతో 2022ను ముగించిన టీమిండియా కొత్త ఏడాదిలో ఫ్యాన్స్‌కు మెగా సిరీస్‌తో అలరించనుంది. తొలుత శ్రీలంకతో టి20, వన్డేసిరీస్‌లలో తలపడుతోంది. మూడో తేదీనుంచి శ్రీలంకతో మూడు టి20లు మూడు వన్డేలసిరీస్‌కు తలపడుతోంది. ఇప్పటికే ఇరుజట్లకు సంబంధించిన టీమ్‌ను రెండుదేశాలక్రికెట్‌బోర్డులుప్రకటించాయి. టీమిండియా కెప్టెన్‌గా హార్ధిక్‌పాండ్య ఉంటాడు. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు అందుబాటులో ఉండరు. అయితే వన్డేసిరీస్‌లో ఆడతారు. రెండుసిరీస్‌ల్లోను రిషబ్‌పంత్ దూరం అవుతాడు. ఆతడి స్థానంలో సంజూశాంసన్‌కు అవకాశం ఇచ్చింది. తుదిజట్టులోమాత్రం ఇషాన్‌కిషన్‌తో సంజూ పోటీపడక తప్పదు. ఇప్పటికే బంగ్లాదేశ్‌పై డబుల్‌సెంచరీ సాధించి ఇషాన్ మంచి జోష్‌మీద ఉన్నాడు. 3న ముంబయిలోను, ఐదున పూణె, ఏడున రాజ్‌కోట్‌లోను టి20 మ్యాచ్‌లుజరుగుతాయి. భారత జట్టులో పాండ్యతోపాటు సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, రుతురాజ్ గైక్వాడ్, శుభమన్‌గిల్, దీపక్ హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్; అర్ష్‌దీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివంమావి, ముకేష్‌కుమార్‌లుంటారు. ఇక శ్రీలంక జట్టులో పాతుమ్ నిస్సంక, ఆవిష్క ఫెర్నాండో, దసున్‌శనక, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగ, చమిక కరుణరత్నె, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, భానుక రాజపక్స, అషెన్ బండార, మహీశ్ తీక్షణ, దిల్షాన్ మదుషంక, కాసున్ రజిత, దునిల్ వెల్లలాగే, ప్రమోద్‌మదుషాన్, లాహిరుకుమార, నువాన్‌తుషారాలుంటారు. ఇక మొదటి వన్డే గువాహతి, రెండో వన్డే కోల్‌కత్తా, మూడో వన్డే తిరువనంతపురంలలో జరుగుతాయి. వన్డేలతో రోహిత్‌శర్మ కెప్టెన్సీకి కోహ్లీ తిరిగి ఎంట్రీ ఇస్తారు. శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లు కూడా జట్టులోకి వచ్చిచేరతారు.

# గాయాలపాలైన క్రికెటర్లకు

# మరిన్ని షరతులు

## యోయోటెస్ట్‌తోపాటు డెక్సాటెస్ట్‌కూడా తప్పనిసరి: బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత జట్టుప్రదర్శనపై ముంబయిలో నిర్వహించిన బిసిసిఐ సమీక్షలో అనేక అంశాలు చర్చించారు. బోర్డు ఎక్కువగ ఆగాయాలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలను మాత్రమే పైకి వెల్లడించినా వన్డే ప్రపంచకప్‌కోసం 20 మంది ఆటగాళ్లను బోర్డు జాబితా రూపొందించడం కూడా కీలక అంశంగా మారింది. ఆటగాళ్ల పనిభారం పరంగా ఐపిఎల్ టీమ్‌లతో కలిసి పనిచేయాలని ఎన్‌సిఎకు బిసిసిఐ సూచించింది. గాయాల తర్వాత ఆటగాళ్లు తిరిగి భారత జట్టులోకి అడుగుపెట్టేందుకు యోయోటెస్టుతోపాటు డెక్సా టెస్ట్‌ను కూడా బోర్డు ఇకపై తప్పనిసరిచేసింది. డెక్సా అనేది ఎముకల సాంద్రతకు స్కానింగ్. ఈ టెస్టు సమయంలో డ్యుయల్ ఎనర్జీ ఎక్స్‌రే అని పిలిచే ఒకరకమైన ఎక్స్‌రే అబ్జార్ప్షియోమెట్రీని శరీరం గుండా పంపిస్తారు. భారత జట్టులోకి ఎంపిక కావడానికి యువ క్రికెటర్లు తగినన్ని దేశవాళీ మ్యాచ్‌లు కూడా ఆడాలని బిసిసిఐ సూచించింది. బిసిసిఐ అధ్యక్షుడు రోజర్‌బిన్నీ, కార్యదర్శి జైషా, కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ హెడ్ వివిఎస్ లక్ష్మణ్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ చేతన్‌శర్మలు ఈసమావేశంలో పాల్గొన్నారు. 2023 రోడ్‌మ్యాప్‌తోపాటు ఆటగాళ్ల అందుబాటు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్, ఫిట్‌నెస్ తదితర అంశాలను ఈసమావేశంలో చర్చించారు. భారత కీలకఆటగాళ్లు జస్‌ప్రీత్‌బుమ్రా, రవీంద్ర జడేజా గాయాల బారినపడటం ఆ ప్రభావం ఆసియా కప్ టి20 ప్రపంచకప్‌లలో భారత్ విజయాలపై పడటంతో బిసిసిఐ ఈ నిర్ణయాలు తీసుకుంది.

# చంపేస్తామని హెచ్చరించారు..

# అందుకే బుల్లెట్‌ప్రూఫ్‌కారు

## పాక్‌బోర్డు మాజీ ఛైర్మన్ రమీజ్ రజా



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు మాజీ ఛైర్మన్ తనను చంపుతానని బెదిరించారని అందుకే బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు ప్రకటించాడు. రమీజ్ అధికారంలో ఉండగా 1.67 కోట్ల పాకిస్తాన్ కరెన్సీని ఖర్చుచేసి బుల్లెట్‌ప్రూఫ్ కారు కొన్నట్లు వార్తలువచ్చాయి.రజా విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేసాడన్న విమర్శలకు పిసిబి మాజీ ఛైర్మన్ స్పందించాడు. ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ గడ్డపై సొంతజట్టు ఓటమి పాలవడంతో తనకు బెదిరింపులు వచ్చాయని, కొందరు తనను చంపేస్తామని హెచ్చరికలుచేసారని రమీజ్‌రజా చెప్పాడు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలు చెప్పకూడదని, ఈ హెచ్చరికలతో డిఐజిని కూడా కలిసానని, వాళ్ల సలహాతోనే బుల్లెట్‌ప్రూఫ్‌కారు కొన్నట్లు చెప్పాడు. ప్రస్తుతం ఆకారు తనవద్దలేదని, పిసిబి వద్దనే ఉందన్నాడు.

ఆ కారు పిసిబిదేనని తర్వాత వచ్చే చీఫ్ కూడా వాడుకోవచ్చన్నాడు. సిరీస్ ఓటమితో రమీజ్‌రజాను పాక్ ప్రభుత్వం తప్పించి ఆతని స్థానంలో నజమ్ సేథీ నేతృత్వంలోని14మంది కమిటీకి బాధ్యతలు ఇచ్చింది. మాజీ సారథి షాహిద్ ఆఫ్రిదీని చీఫ్‌సెలక్టర్‌గా నియమించింది. రమీజ్‌రజా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాకిస్థాన్ జూనియర్‌లీగ్‌ను కూడా పాక్‌సర్కారు, ప్రస్తుత బోర్డులు రద్దుచేసాయి.

# రిషబ్‌పంత్‌కు సిఎం ధామి పరామర్శ



**డెహ్రాడూన్:** రూర్కీ వద్ద రోడ్డుప్రమాదంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న టీమిండియా స్టార్ క్రికెటర్, వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌ను ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి పరామర్శించారు. ఆదివారం డెహ్రాడూన్‌లోని మాక్స్ ఆసుపత్రికివెళ్లిన పుష్కరసింగ్ పంత్ ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్లను వాకబుచేసారు. ఆయన పరిస్థితి ఆయనకు అందుతున్న చికిత్స వివరాలపై పుష్కరసింగ్ సంబంధిత వైద్యులనుంచి నివేదికకోరారు. ప్రమాదంనుంచి కాపాడిన హరియాణా బస్సు డ్రైవర్‌సుశీల్ మాన్‌ను జనవరి 267వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం పంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది. పూర్తిస్థాయిలోకోలుకోడానికి సుమారు ఆరునుంచి 8 నెలల వ్యవది పడుతుందని అంచనా. అతితక్కువ కాలంలోనే ఉత్తమ క్రికెటర్‌గా ఎదిగిన పంత్‌ను పుష్కర్‌సింగ్ ప్రభుత్వం గత ఏడాది తమ రాష్ట్ర అంబాసిడర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

# కొత్త యేడాదిలో పసిడి ధరలకు రెక్కలు !

**న్యూఢిల్లీ, జనవరి 1:** బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గుడ్‌న్యూస్. ఎందుకంటే 2023లో బంగారం ధర 10 గ్రాములకు రూ.60వేలకి చేరుతుందని అంచనా వేస్తున్నారు. భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్ల పెంపు వంటి కారణాలతో అంతర్జాతీయంగా ఈ సంవత్సరం



బంగారం ధర తగ్గడం, పెరగడం చూశాం. కానీ వచ్చే యేడాది మాత్రం బంగారం ధరలో పెరుగుదల ఉంటుందని అంచనా. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న తిరుగుబాటు, తక్కువ ద్రవ్యోల్బణం దృష్ట్యా, పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను నిరోధించడానికి బంగారంలో పెట్టుబడి పెడతారు. దీని కారణంగా బంగారం ధరలు కొత్త రికార్డులను సృష్టించగలవని అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు, మార్చిలో ఔన్స్‌కు గరిష్ఠంగా 2,070కి చేరి, నవంబరు 2022లో ఔన్స్ 1,616 కనిష్ట స్థాయికి పడిపోయాయి. 2023లో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్స్‌కు 2500 డాలర్లకు చేరుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 1,803 డాలర్లుగా ఉంది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో బంగారం ధర 10 గ్రాములకు రూ.54,790గా ఉంది. ఎంసిఎక్స్‌లో బంగారం ధర సంవత్సరం ప్రారంభంలో 10 గ్రాములకు రూ.47,850 కాగా, మార్చిలో 10 గ్రాములకు రూ.55,680 గరిష్టస్థాయికి చేరుకుంది. సెప్టెంబర్‌లో 10 గ్రాముల కనిష్ట ధర రూ.48,950కి దిగివచ్చింది. భవిష్యత్తులో, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మాంద్యం ఆందోళనలు, ద్రవ్యోల్బణ పోకడలు, క్రిప్టో ఆస్తులకు తక్కువ డిమాండ్ వంటి అంశాలు బంగారం ధరలను పెంచుతాయని భావిస్తున్నారు. ప్రపంచ అనిశ్చితి కాలంలో, బంగారం ఎల్లప్పుడూ సురక్షితమైన పెట్టుబడిగా పరిగణిస్తుంటారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం కారణంగా స్వల్ప కాలిక బంగారం ధరలు పెరిగాయని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్, ఇతర సెంట్రల్ బ్యాంకులు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి సంవత్సరంలో వడ్డీరేట్లను పెంచాయని, ఇది బంగారంపై సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో సానుకూల ధోరణితో వచ్చే సంవత్సరం బంగారం 1,670-2,000 డాలర్ల శ్రేణిలో ట్రేడవుతుందని అంచనా వేస్తున్నారు. ఎంసిఎక్స్‌లో బంగారం రూ.48,500-60,000 పరిధిలో ట్రేడవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేటును మరింత కఠినతరం చేయడం వల్ల వచ్చే యేడాది మొదటి త్రైమాసికంలో బంగారం ధరలపై తీవ్ర ప్రభావం పడవచ్చని భావిస్తున్నారు. 2022 ద్వితీయార్థంలో బంగారం, బంగారు ఆభరణాలకు డిమాండ్ బాగా పుంజుకుందని ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ డొమెస్టిక్ కౌన్సిల్ ఛైర్మన్ ఆశిష్ పేథే తెలిపారు. బంగారం ధర పెరుగుదల రిటైల్‌దుకాణాలపై ప్రభావం చూపింది.

## నకిలీ హాల్‌మార్క్‌పై చర్యలు తీసుకోవాలి: జ్యుయెల్లరీ వ్యాపారులు

**న్యూఢిల్లీ, జనవరి 1:** దేశీయ ఆభరణాల మార్కెట్లో నకిలీ హాల్‌మార్క్ బంగారం విస్తరిస్తోందని నగల వ్యాపారులు, జ్యుయెల్లరీ వర్గాలు తెలిపారు. దీని వల్ల ప్రజలు మోసపోయే ప్రమాదం ఉందని, మార్కెట్లో నకిలీ హాల్‌మార్క్ బంగారు ఆభరణాలను అరి కట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హాల్ మార్క్ ఉన్న పసిడిని మాత్రమే విక్రయించాలనే నిబంధనను తప్పనిసరి చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు కొనసాగుతున్నాయని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఛైర్మన్ అహమ్మద్ అన్నారు. వినియోగదారులను మోసం చేసేందుకు నకిలీ హాల్‌మార్క్ ఉన్న ఆభరణాలను కొందరు గ్రాముకు 200-300 రూపాయలు తగ్గింపుతో విక్రయిస్తున్నారని, ఇది వినియోగదారులకే కాకుండా చట్టబద్ధంగా వ్యాపారం చేసే వారికి భారీ నష్టాన్ని కలిగిస్తుందని ఆయన వివరించారు. ఇటీవల బంగారంపై సుంకం పెంచడంతో పెద్దఎత్తున స్మగ్లింగ్ ద్వారా బంగారం మార్కెట్లోకి వస్తోంది. ఆ తర్వాత వాటిని అనధికార పద్ధతిలో ఆభరణాలుగా మారుస్తూ, నకిలీ హాల్‌మార్క్ ద్వారా తక్కువకే విక్రయిస్తున్నారని, దీని వల్ల ప్రభుత్వం కోట్లాది రూపాయల్లో పన్నులను కోల్పోతుందని అహమ్మది తెలిపారు. కాగా ఆభరణాల వ్యాపారులు విక్రయించే బంగారానికి హాల్‌మార్క్ తప్పనిసరి చేస్తూ 2021, జూన్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే.




## వాణిజ్యం

# అధిక పెన్షన్ మార్గదర్శకాలు జారీచేసిన ఈపిఎఫ్‌ఒ..

**న్యూఢిల్లీ, జనవరి 1:** 2014 నాటి ఉద్యోగుల పెన్షన్ పథకంపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన దాదాపు రెండు నెలల తర్వాత, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఎస్‌సి నవంబర్ ఆర్డర్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. డిసెంబరు 29న జోనల్, ప్రాంతీయ కార్యాలయాలకు పంపిన సర్క్యులర్‌లో, ఇపిఎఫ్‌ఒ పెన్షనర్లను గుర్తించడానికి పారామీటర్స్ విడుదల చేసింది. సెప్టెంబరు 1, 2014న ఈపిఎఫ్‌లో సభ్యులుగా ఉన్న ఉద్యోగులు, నెలకు రూ.15వేలుకి పరిమితం చేయబడిన పెన్షన్ జీతంలో 8.33 శాతానికి బదులుగా వారి అసలు జీతాల్లో 8.33శాతం వరకు పెన్షన్‌కు జమ చేసేందుకు అవకాశం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా, ఇపిఎఫ్‌ఒ ఇప్పుడు మునుపటి వేతన పరిమితి రూ.5వేలు లేదా రూ.6,500 కంటే ఎక్కువ సంపాదించే వారికి, అలాగే పెన్షనర్లకు కొత్త విండోను తెరిచింది. అర్హత ఉన్న వ్యక్తులు ఇప్పుడు తమ దరఖాస్తును సమర్పించడానికి వారి పత్రాలతో ప్రాంతీయ ఇపిఎఫ్‌ఒ కార్యాలయాన్ని సందర్శించాలని కోరింది. న్యూఢిల్లీకి చెందిన భారత్ పెన్షనర్స్ సమాజ్‌కు అనుబంధంగా ఉన్న ఉద్యోగుల పెన్షన్ కో-ఆర్డినేషన్ కమిటీ జాతీయ న్యాయ సలహాదారు దాదా తుకారాం జోడ్ ఈ విషయంపై మాట్లాడారు. నవంబరు 2022 నాటి సుప్రీంకోర్టు తీర్పులో ఎక్కడా పేర్కొనలేదని వాదించారు. సేవలో ఉన్నప్పుడు ఎంపికను ఉపయోగించాలి. సెప్టెంబరు 1, 2014 తర్వాత సర్వీస్ నుంచి పదవీ విరమణ చేసిన వారు, స్కీమ్‌కు సవరణలు అమలు చేసిన తేదీ సర్వీస్‌లో ఉన్నవారికి సంబంధించి ఇపిఎఫ్‌ఒ మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన కోరారు.




# ఐపిఓకు 'మామాఎర్త్' !

**ముంబై, జనవరి 1:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి బ్రాండ్లను విక్రయిస్తున్న మామాఎర్త్ మాతృసంస్థ హానాసా కన్స్యూమర్ త్వరలో పబ్లిక్ ఆఫర్‌కు రానుంది. దీని కోసం తాజాగా కంపెనీ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పత్రాలను మార్కెట్ నియంత్రణ సంస్థసెబీకి సమర్పించింది. ప్రమోటర్లకు చెందిన 4.7కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద జారీ చేయనున్నారు. ఐపిఒ ద్వారా వచ్చే నిధులను కంపెనీ బ్రాండ్ విస్తరణ, అనుబంధ సంస్థల్లో పెట్టుబడులు, కార్యకలాపాల నిర్వహణకు వినియోగించనున్నట్లు కంపెనీ సెబీకి ఇచ్చిన పత్రాల్లో పేర్కొంది. ఐపిఒకు ముందే కంపెనీ ప్రీ-ఐపిఒ ద్వారా రూ.80 కోట్ల వరకు సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియ ఖరారైతే అనంతరం కొత్తగా ఐపిఒ మొత్తాన్ని కంపెనీ తగ్గించనుంది. కాగా 2016లో గురుగావ్ కేంద్రంగా వరుణ్ అలఘ్, గజల్ అలఘ్ దంపతులు హానాసా కన్స్యూమర్ స్థాపించారు. మొదట మామాఎర్త్ బ్రాండ్‌ను తెచ్చిన కంపెనీ ఆ తర్వాత ఆక్వా, డెర్మా కొ, బీబ్లంట్, ఆక్వాలాజికా, డా.సెత్స్ వంటి కంపెనీలను ఏర్పాటు చేశారు. కంపెనీలో కునాల్ బన్సల్, రోహిత్ బన్సల్, మారికో కంపెనీకి చెందిన రిషబ్ హర్ష్, బాలీవుడ్ నటి శిల్పాశెట్టి పెట్టుబడులు పెట్టారు.




# కుదిపేస్తున్న క్రిప్టో స్కామ్..

**న్యూఢిల్లీ, జనవరి 1:** డబ్బుల కోసం వద్దన్న పనులు చేసేవారు ఉన్నంత వరకూ మోసగాళ్లు రెచ్చిపోతుంటారనేది నిజం. క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే నష్టాలు లేదా మోసాలకు ప్రభుత్వం బాధ్యత వహించదని భారత ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, చాలా మందిలో మార్పు రావడం లేదు. ప్రజలను క్రిప్టోలకు దూరం చేసేందుకు అధిక పన్నులు, ఛార్జీలను కూడా అమలు చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీకి చెందిన ఓ ముఠా దాదాపుగా రూ.500 కోట్ల క్రిప్టో మోసానికి పాల్పడి పారిపోయిన వార్త ఇప్పుడు దేశంలో సంచలనంగా మారింది. అబద్ధాలతో సామాన్యులను తప్పుదోవ పట్టిస్తూ, నమ్మకంగా మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. కొత్తగా మార్కెట్లోకి రాబోతున్న క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడుతున్నా మంటూ మాయగాళ్లు ప్రజలను నమ్మించారు. ఇలా చాలా మంది నుంచి క్రిప్టో పెట్టుబడులంటూ దాదాపుగా రనూ.500 కోట్లు సేకరించినట్లు తెలుస్తోంది. పెట్టుబడిపెట్టిన వారికి 200 శాతం రాబడిని అందిస్తామంటూ మాయగాళ్లు వాగ్దానం చేశారు. దీనిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇక్కడ నిందితులు దేశాన్ని విడిచిపారిపోయినట్లు తెలుస్తోంది. బడా మోసానికి పాల్పడిన నేరగాళ్లు ఇన్వెస్టర్లను వెకేషన్ కోసం గోవాకు తీసుకెళ్లి ఫైవ్‌స్టార్ హోటళ్లలో సమావేశాలు, పార్టీలు కూడా నిర్వహించినట్లు వెల్లడైంది. అలా గోవాలో పెద్ద కార్యక్రమాలను కూడా నిర్వహించారని తెలుస్తోంది. అక్కడి సమావేశంలో పెట్టుబడిదారులకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఎలా పని చేస్తుందో వివరిస్తూ, భారీగా రాబడిని అందిస్తామని ప్రజలను నమ్మించారు. తమ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే వారి కుటుంబాన్ని సెలవు దినాల్లో దుబాయ్ టూర్‌కి తీసుకెళతామని నిందితులు ప్రామిస్ చేశారు. అలా స్కామర్‌లు దుబాయ్‌లో విలాసవంతమైన ఆఫీస్‌ను కూడా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. అసలు ఇది ఎంత వరకు నిజం అనేదానిని చెక్ చేయడాన్ని కొంత మంది ఇన్వెస్టర్లు ప్రయత్నించగా వారికి దుబాయ్ తీసుకెళ్లి నిర్మాణంలో ఉన్న కొన్ని భవనాలను మోసగాళ్లు చూపారని తెలిపింది. వాటిని తమ కార్యాలయం కోసమే కడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ భారీ రూ.500 కోట్ల మోసంలో ఓ వ్యక్తి రూ.1.47 కోట్లు పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాము తీసుకొస్తున్న కొత్త క్రిప్టో విలువ ప్రస్తుతం 2.5 డాలర్లుగా ఉందని, ప్రపంచ దేశాల్లో ప్రవేశపెట్టగానే రాకెట్ వేగంతో దూసుకెళ్తుం దని మోసగాళ్లు నమ్మించారని బాధితుడు పోలీసులకు చెప్పాడు. పెట్టుబడి తేదీని బట్టి నెల 5, 15, 25 తేదీల్లో పెట్టుబడిదారుల బ్యాంకు ఖాతాలో లాభాలు జమ అవుతాయని ఈ మోసగాళ్లు బాధితులకు తెలిపినట్లు వెల్లడైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.